శ్రీ లక్ష్మీహయగ్రీవో విజయతేతరామ్.

పీఠిక



పాఠకమహాశయులారా!

వ్రాయవలసిన యుపోద్ఘాతము చాలవఱకుఁ బ్రథమభాగమునందునే వ్రాసితిని. మిగిలిన భాగము నిందు వ్రాయుచున్నాఁడను. ఈపుస్తకముపేరు 'బాలబోధిని తృతీయభాగము' అని నా యాశయము. ఐనను మూఁడుపుస్తకములలోని పాఠముల సంఖ్య యవిచ్ఛిన్నముగా నుండుటచే ఒకటే పుస్తకమని భావించి మూఁడుపుస్తకములమీఁదను బాలబోధిని యనియే పేరును ముద్రింపించితిని. మొత్తము మూఁడుపుస్తకములలోను నూటపదునాఱుపాఠములను వ్రాసితిని. కావ్యనాటక పురాణాదులలో సామాన్యముగా వాడఁబడు సామాన్యవిశేష అజంత హలంతశబ్దములను ధాతువులను విశదముగా నిందు నిరూపించితిని.

ప్రతిభాషలోను 'భాషీయములు' అని కొన్ని యుండును. అనఁగా భావవిశేషములను దెలుపునట్టియు భాషాంతరీకరణమునకు వలనుపడనట్టియు, విచిత్రప్రయోగములు. వీనినే హూణభాషలో 'ఇడియమ్స్' అందురు. అట్టి భాషీయములను దెలియవలెనన్న, ఆ భాష వ్యవహారదశలో నున్నపుడుగాని తెలియఁజాలము. కాన సంస్కృతభాష యేకాలమున వ్యవహారదశలో నుండెనో, అప్పటిభాషీయముల స్వరూప మెట్టిదో, ఇప్పుడు నిర్ణయించుట కవకాశ మేమాత్రమును లేదు. కాని కొన్నిభాషీయములు శ్రమపడి వెదకినచో నాటకపురాణాదులందు దొరకును గాని కొన్నిటికి సరిగా భావము తెలియుటలేదు. ఐనను యథాశక్తిగ నాయొనర్చినపరిశీలనమువలన మన మిపుడు తెలుఁగులో వాడెడుభాషీయములే ఇంచుమించుగా సంస్కృతమునఁగూడఁ దొల్లి ప్రయోగింపఁబడుచుండెడివని నాకుఁ బొడకట్టినది. ఈదా

శ్రీ లక్ష్మీహయగ్రీవో విజయతే తరామ్.

పీఠిక



పాఠకమహాశయులారా !

వ్రాయవలసిన యుపోద్ఘాతము చాలవఱకుఁ బ్రథమభాగమునందునే వ్రాసితిని. మిగిలిన భాగము నిందు వ్రాయుచున్నాఁడను. ఈపుస్తకముపేరు 'బాలబోధినీ తృతీయభాగము' అని నా యాశయము. ఐనను మూఁడుపుస్తకములలోని పాఠముల సంఖ్య యవిచ్ఛిన్నముగా నుండుటచే ఒకటే పుస్తకమని భావించి మూఁడుపుస్తకములమీఁదను బాలబోధినీ యనియే పేరును ముద్రింపించితిని. మొత్తము మూఁడుపుస్తకములలోను నూటపదునాఱుపాఠములను వ్రాసితిని. కావ్యనాటక పురాణాదులలో సామాన్యముగా వాడఁబడు సామాన్యవిశేష, అజంత హలంతశబ్దములను ధాతువులను విశదముగా నిందు నిరూపించితిని.

ప్రతిభాషలోను 'భాషీయములు' అని కొన్ని యుండును, అనఁగా భావవిశేషములను దెలుపునట్టియు భాషాంతరీకరణమునకు వలనుపడనట్టియు, విచిత్రప్రయోగములు. వీనినే హూణభాషలో 'ఇడియమ్స్' అందురు. అట్టి భాషీయములను దెలియవలెనన్న, ఆ భాష వ్యవహారదశలో నున్నపుడుగాని తెలియఁజాలము. మన సంస్కృతభాష యేకాలమున వ్యవహారదశలో నుండెనో, అప్పటిభాషీయముల స్వరూప మెట్టిదో, ఇపుడు నిర్ణయించుట కవకాశ మేమాత్రమును లేదు. కాని కొన్నిభాషీయములు శ్రమపడి వెదకినచో నాటకపురాణాదులందు దొరకును గాని కొన్నిటికి సరిగా భావము తెలియుటలేదు. ఐనను యథాశక్తిగ నాయొనర్చినపరిశీలనమువలన మన మిపుడు తెలుఁగులో వాడెడుభాషీయములే ఇంచుమించుగా సంస్కృతమునఁగూడఁ దొల్లి ప్రయోగింపఁబడుచుండెడివని నాకుఁ బొడకట్టినది. ఉదా

హరణమున నొకటి రెండు విషయములఁ జూపుచున్నాఁడను. 'ఆ దినాలు గడచిపోయినవి=తే హి నో దివసా గతాః-భవభూతి. నిద్రపోయి = నిద్రాం గత్వా-కాళిదాసు. ఎక్కడికి పోతాఁడబ్బా=కుత్ర గతో భవిష్యతి=శూద్రకుఁడు. ఈ నాల్గునెలలు కళ్ళు మూసికొని గడపుము = శేషాన్మాసాన్ గమయ చతురో లోచనే మీలయిత్వా-కాళిదాసు. వాణ్ణి పలకరించి చూతాము = తం శబ్దాయిత్వా పశ్యామః-భాసుఁడు. కాలంచేసింది = స్వో॥ ఏవం స్వర్గం పుత్రశోకేన రాజర్షి కాలం కృతవానితి-నాటకీ. మనిషి మనిషి = మనుష్యే మనుష్యే-శూద్రకుఁడు. అదుగో అదుగో ఆ పుట్టమీఁదుగుండా పైకి వస్తున్నది చూడు=వల్మీకాగ్రాత్ ప్రభవతి ధనుఃఖండమాఖండలస్య-కాళిదాసు. ఈరీతిగా బహుప్రయోగములు గనవచ్చుటంజేసి తెలుఁగుభాషీయములకు సరియగు సంస్కృతభాషాంతరీకరణ మొనర్చి యీపుస్తకములలో వాడితిని. ఉదాహరణముగా నొకటిరెండు చూపుచున్నాఁడను. ఏమయితేనేమి = కిం కృతం; చమురుకాళ్ళది=తైలపాదా; చిన్నకొద్ది=క్రమం క్రమం, తు తేకుప్రత్యేకప్రవణే ప్రవణే. ఇటులనే తెనుఁగులో సామెతలని చెప్పఁబడు పదసందర్భములను కూడ సంస్కృతములోనికి మార్చి వ్రాసితిని. ఉదాహరణములు:- పుట్టేవాడికి అన్నా, పెరిగేవాడికి తమ్ముడూ=జాయమానస్య అగ్రజః, వర్ధమానస్యానుజః; విరిగినవేలిమీద ఉచ్చగూడా పొయ్యవు=ఛిన్నాంగుళ్యాం నాపి మూత్రయసి. ఈరీతిగా వ్రాసితిని. కొంచెమెచ్చుతగ్గుగాఁ దెలుఁగున సామెతలవలె నాఁడు సంస్కృతమున న్యాయములని కలవు. అవి సుమారు సహస్రాధికరణములుగల పూర్వమీమాంసాశాస్త్రమునందు సహస్రన్యాయములు లున్నవని చెప్పవచ్చును. ఆ న్యాయములను గొందఱు బుద్ధిమంతులు విచారించి అచ్చు వేయించుచున్నారు. పైన వ్రాసినప్రకారము ఆంధ్రగీర్వాణములందుఁ బరస్పర సన్నికృష్టము లగుభాషీయములు కొన్ని గానవచ్చుటచేతనే మన పూర్వులు సంస్కృతముతోనే వ్యవహరించుచు రానురాను సంస్కృతభాష, అప్పటప్పటి

యపసంస్కారుల నొప్పఁబడి యిప్పటి మన యాంధ్రభాషగాఁ బరిణమించిన దని యిదియె నా విశ్వాసము. ఈ హేతువుచేతనే మన యాంధ్రభాషాపదములన్నిటిని తత్సమ, తద్భవములని రెండువిధముల విభజించుటే యుక్తమనియు, ఒకవేళఁ దత్సమ, తద్భవము లనుటకు దారి దొరకని మఱి కొన్ని పదము లున్నను వానికి దేశ్యములని పేరిడి సంస్కృతమునుండి పూర్తిగ వేఱుచేయుటకంటె బహుగ్రంథపరిశీలనఁ జేయఁగల విద్వత్సాహాయ్యమున సంస్కృతపదసామ్యప్యార్థసారూప్యాదులవలన వానినిగూడఁ దద్భవము లనుటయే యుక్తమనియు, అట్లు పరిశీలనచేయుకొలఁది దేశ్యము లనఁబడుపదములలోఁ జాలవఱకు వైకృతములు కావచ్చుననియు నాయూహ. అటులని యిపుడు దేశ్యము లనఁబడుపదము లన్నిటికిని సంస్కృతమునఁ బ్రకృతులు దొరకునని గట్టిగాఁ జెప్పఁజాలను గాని బహుపదములకు దొరకఁగలవని చెప్పఁగలను. అందుచేతనే కాఁబోలు సంస్కృతమునకుఁ బ్రకృతియనియు, ఆంధ్రమునకు వికృతియనియు లాక్షణికులు పేర్కొనిరని నాయుద్దేశము. ఏకొలఁది దేశ్యపదములకో సంస్కృతమునఁ బ్రకృతులు దొరకనంతమాత్రమునఁ బ్రకృతులను వెదకుటకుఁ బ్రాల్మాలి కనఁబడిన పదమెల్ల దేశ్య మనుట భావ్యముకాదుగదా! పై నా యూహలకు దృష్టాంతములఁ జూపెద. ఆంధ్రమున 'తేమ' అను పదమునకు 'తడి' యని యర్థము వాడుకగా నున్నది. 'తిమ్మన' అను పదమునకు విశాఖపట్నము జిల్లాలోఁ జాలతోఁజేసిన యొకవిధమగు పిండివంట అర్థముగా వాడఁబడుచున్నది. ఈరెండుపదములకును ఆంధ్రపదపారిజాతములో 'తడి' 'పిండివంట'అనునర్థమే వ్రాయఁబడినదిగాని, ప్రకృతియగు సంస్కృత పదము వ్రాయఁబడలేదు. దీనింబట్టిచూడఁగా ఆగ్రంథకర్త ఈపదములను దేశ్యములఁగాఁ దలంచెనని తోఁచకమానదు. కాని తేమ, తిమ్మనపదములకు సారూప్యముగల పదములు 'తేమః, తేమనం' అనునవి సంస్కృతమునఁ గనఁబడుచున్నవి. అయ్యవి, 'తిమ ఆర్ద్రీభావే' అను ధాతుపాఠములోని

'తేమతి' లేక 'తిమ్యతి' అనెడు ధాతువువలనఁ బుట్టిన నామవాచకములు. మేడ అనునర్థమున మాడుగు, మాడువు అనుపదములను వ్రాసి వానికి ఆంధ్రపదపారిజాతమునఁ బ్రకృతి వ్రాయలేదు. ఇకారాంత స్త్రీలింగమగు 'మాడిః' అను సంస్కృతపదము శబ్దార్థకల్పతరువునఁ గన్పట్టుచున్నది. దానిం బ్రకృతి యనఁదగును- వంకము అను పదమునకుఁ బారిజాతమునఁ బ్రకృతి వ్రాయఁబడలేదు. వైకృతదీపికలో విజఖ్యాం అను పదము ప్రకృతిగాఁ గన్పట్టుచున్నది. వంపు అనునర్థమిచ్చు 'వంక' అను నాంధ్రపదమునకు 'వక్రి' అను పదము పారిజాతమునఁ బ్రకృతిగా వ్రాయఁబడినది. అంతకంటె 'వకి కౌటిల్యే' అను సంస్కృతధాతువునుండి పుట్టిన 'వంకిః' అను పదము ప్రకృతియన్నచో బాగని తోఁచెడిని. వక్రి అను సంస్కృతపదము వంకర అను నాంధ్రపదమునకుఁ బ్రకృతి యనుట యుక్తము. గుడి యను నాంధ్రపదమునకుఁ బారిజాతమునఁ బ్రకృతి గానరాదు. వైకృతదీపికయందు 'కుటీ' అనుపదము ప్రకృతిగాఁ గన్పట్టుచున్నది. కాని కుటీ అను ప్రకృతిపదమునకును, గుడి యను వికృతిపదమునకును అర్థైక్యము లేదని గ్రంథకర్తయాశయము. ఆదికాలములో దేవప్రతిష్ఠలు పరమపవిత్రములగు పర్ణశాలలందు అనఁగాఁ గుటులయందుఁ గావించుచుండెడివారని యూహించినచోఁ బై రెండు పదములకును అర్థైక్యము సాధింపవచ్చును. ఇంతవఱకు దేశ్యాంధ్రపదములుగా నెన్నఁబడుకొన్ని నామవాచకములకును విశేషణవాచకములకును దద్భవత్వసంపాదనమున నుదాహరణముల నిచ్చియుంటిని. ఇటులే దేశ్యము లనఁబడు కొన్ని క్రియావాచకములకును దద్భవత్వసంపాదనకు మార్గముండునేమో యని నాతలంపు. ఉదాహరణము:- 'కుంటు' అను ధాతువును ఆంధ్రనిఘంటుకర్త లందఱును దేశ్యముగనే వాడిరి. కాని సంస్కృతవ్యాకరణమున 'కుటి వైకల్యే' అని వైకల్యార్థమున 'కుంట్' ధాతువు గన్పట్టుచున్నది. వైకల్యశబ్దమునకు లోపము అను నర్థము మనవాడుకయం దగపడుచున్నది. ఉదా:- వానికి

అంగవైకల్యము; అనఁగా అవయవలోపము, వాఁడు వికలాంగుఁడు; అనఁగా వాని కేదోయొక యవయవము చెడినదనియో రోగగ్రస్తమైనదనియో లోపించినదనియో అర్థము. కుంటుచున్నాఁడు అని మనము వాడినప్పుడు వానికిఁ గాలియందేదియో లోపమున్నదని తెలియకపోదు గాన 'కుంటు' అను నాంధ్రధాతువునకు వర్ణార్థసారూప్య ముండుటచే 'కుంట్' అను సంస్కృతధాతువు ప్రకృతి యనఁదగునేమో యని నాయూహ. కుంట్ అనునది అకర్మకధాతువే. ఇటులే వెళ్ళుచున్నాఁడు=వేల్లతి. వ్రేలాడుచున్నాఁడు=వేలతి 'వేల్ల చలనే,, వేల్ర చలనే' అని ధాతుపాఠమునఁ ఈ రెండుధాతువులును చలనార్థకములుగాఁ జెప్పఁబడినవి. రథ శ్చలతీత్యాది ప్రయోగములందు, లేదు సాగుచున్నదనిగాని వెళ్ళుచున్నదనిగాని చెప్పట యనుభవసిద్ధమే. భండార్కరుగారును చల్ = to go అని వ్రాసిరి. హిందూస్థానీ భాషలో 'చలో' అనుదానికి 'పదరా, నడవరా' అను నర్థము వాడుకలో నున్నది. మఱియుం నీ సంస్కృతమున గమనార్థక ధాతుసంఖ్య యెక్కువగా నున్నది. కాని ఆయా గమనభేదము లెట్టివో మన మిప్పుడూహింపఁజాల కున్నారము. నైయాయికులును పంచకర్మల నొప్పి

శ్లో॥ భ్రమణం రేచనం స్పందః ఊర్ధ్వజ్వలన మేవచ । తిర్యగ్గమన మప్యత్ర గమనాదేవ లభ్యతే॥ అని భ్రమణాదుల నన్నిటిని గమనమునందునే చేర్చిరి. అనఁగాఁ జలనాత్మక క్రియలన్నియుం గమనాంతర్భూతములని తాత్పర్యము. వైయాకరణులుకూడ 'ధాతూనా మనేకార్థత్వం' అనఁగా నొక్కొక ధాతువు బహ్వర్థబోధకమని చెప్పిరి. 'ఉపసర్గవశాత్' అని యుండుట వలన అనఁగా ఒక్కొక యుపసర్గ చేరినప్పుడె ధాతువు ఒక్కొక విలక్షణార్థమును బోధించునుగాని ఆ బహ్వర్థబోధకత్వ ముపసర్గచే యనియుం ఉపసర్గ సంబంధములేని ధాతువు స్పష్టమగు నర్థమును మాత్రమే బోధించును గాని యనేకార్థములను బోధింపదనియుఁ గొంద ఱందురేమో కాని ధాతువునకే

బహ్వర్థబోధకత్వమనియు నుపసర్గకు ద్యోతకత్వమేగాని బోధకత్వము లేద నియు ననఁగా, ధాతువులోనే బహ్వర్థము లిమిడి యున్నవనియు ఏ యర్థము కావలసివచ్చినప్పు డాయుపసర్గను రైలువారి పచ్చజెండా యెత్తినరీతిగా ధాతువున కంటించవలెననియు వైయాకరణులలో నొకసిద్ధాంత మున్నది. అందుచే ధాతువునకు బహ్వర్థ బోధకత్వము నిరాక్షేపము. ధాతువులకు బహ్వర్థకత్వము అంధ్రమునఁగూడ వాడుకలోఁ గన్పట్టుచున్నది. ఉదా॥ వేయుధాతువును గురించి చూడుదము. జప వేయుము. డబ్బు పెట్టెలో వేయుము. వెంట పారవేయుము. గుడ్డ ఆరవేయుము. కొంచెము అన్నము వేయుము. కూరకు పోపువేయుము. గొడ్డు నెమరువేయును. క్రమముగా "జటయా నిక్షేప, క్షిప, వాపయ, పరివేషయ, ఉపస్కారు, రోమంథాయతే" చేసియు ధాతువొకటే బహ్వర్థబోధకమయినది. మఱియు నొకటే పదప్రయోగము గాని వాక్యప్రయోగము గాని, ఉచ్చారణలోని ధ్వనిభేదమువలన నర్థభేద మొసంగును. ఉ॥ నీ వెక్కడికిఁ బోయెదవు? ఇది ప్రశ్నమును దెలుపుఁ జేయును. నేనుండఁగా నీ వెక్కడికిఁబోయెదవు- ఇది, (నీ వెక్కడికినిఁబోవు) అని వ్యతిరేక నిశ్చయార్థబోధకము. ఇందులో నేనుండఁగా అనునది లేకున్నను, ఉచ్చారణధ్వనిభేదమువలన వ్యతిరేకనిశ్చయార్థము స్ఫురించితీరును. దేశభేదమువలనను ఉచ్చారణభేద ధ్వనిభేదములను భాషామతల్లి గైకొని వక్తృభావములను జక్కఁగ వెలిపుచ్చుచునేయున్నది; కావున వీలయినంతవఱకు సాహిత్యాదులు చెడకుండ భాషీయాదులను ప్రస్తుతకాలమందును సంస్కృతంబున సిద్ధపఱచుకొనవచ్చునేమో యని నాయాశయము. ప్రయోగము లేనిది గ్రామ్యముకాదని కొంద ఱాక్షేపింతురేమో యని భయపడవలదు. "అప్రయుక్తా ఇతివచనం కేవలసాహసమాత్రమేవ" అని మహాభాష్యకర్త సెలవిచ్చియున్నారు. మన కగపడనంతమాత్రమునఁ బ్రయోగము లేదనరాదని భావము. అట్టిని ప్రతియప్రయోగమునకును ఆధారము కల్పింపవచ్చు

వినఁగాదము శాస్త్రతః దుష్టముగాక, ప్రయోక్తయొక్క భావమును స్ఫురితముఁ గాలియఁజేయఁగల ప్రతిప్రయోగమును అప్రయుక్తదోషముచేతఁ బొల్పడదని తాత్పర్యము. ఈ యాధారములచేతనే నేను బాలుర కనుకూలములు ఉపయుక్తములు సంస్కృతమున భాషీయములను వ్రాసితిని. ఇంకను వ్రాయుచుంటిని. మఱియుఁ బ్రప్రథమమున నీబాలబోధినులలో సాధ్యమయినంతవఱకు నిర్దుష్టాంధ్రమునే వాడితిని గాని కొంతవఱకు చేసినపిమ్మట నొక చిక్కు తటస్థించినది. ఏమనఁగా నిర్దుష్టాంధ్రమును సంస్కృతములోనికి మార్చఁగల బాలుఁడు అదే యర్థమునిచ్చు గ్రామ్యమును మార్చఁజాలకపోవును. ఉదా॥ వాఁడు రాఁగలఁడు. అనుదానిని, సః ఆగమిష్యతి, అని మార్చినవాఁడే, వాఁడు వస్తాడు. అనుదానిని మార్చలేకపోయెను. ఇంతేగాక, భావస్ఫూర్తియందు మున గ్రామ్యభాషకున్నబలము గ్రాంథికభాషకు వ్యవహారదశలోఁ గనఁబడకుట దుర్ఘటముగఁ గూడఁ దోఁచినది. నిర్దుష్టసంస్కృతభాషను గఱపుటయే నాపుస్తకములయొక్క ముఖ్యప్రయోజనముగాన దానిని నెఱవేర్చుకొనుటయే నాప్రధానకర్తవ్యము. ఈ హేతువులంబట్టి కొంతవఱకు చేసినపిమ్మట బాలబోధినిలో గ్రామ్యాంధ్రమును బ్రారంభించి వాడితిని. ముందుపాఠములో నర్థముకాని పదములు వెనుకపాఠములో నర్థమగునట్లును, వెనుకపాఠములో నర్థముకాని పదములు ముందుపాఠములో నర్థమగునట్లును వ్రాసియుంటిని. ఇయ్యాని పునః పునః భూయోభ్యాసపరిశీలనచే బాలునికి నసాధారణధారణాలాభ మని యేర్పడునది. ఈ బాలబోధిని మూఁడుభాగములందును మనము మాట్లాడుకొను లోకాభిరామాయణములోని ప్రభేదములను జాలవఱకు వ్రాసితిని. ఈ పాఠములందుఁ బూర్వాపరసంబంధ మంతగా నుండదు. వ్యాకరణశిక్ష సంస్కృతపదలాభ మీపద్ధతిమీఁదఁగాని కలుగఁజాలదని యిట్టుల వ్రాసితిని.

మఱియును, నీపుస్తకములలోని పాఠములన్నియుఁ జాలవఱకు సంభాషణరూపములుగా నుండి యేవాక్య మెవరికో చెప్పఁ దెలియుట కష్టముగ

నుండును. కాని, కామా సెమికోలను లున్నంతవఱకు నొక్కని వాక్యములే వ్రాసితిని. బిందుచుక్క అనఁగా (ఫుల్ స్టాప్) పిమ్మట మఱియొకని వాక్యముగా వ్రాసితిని. మనకు సరియగు సంస్కృతపదము దొరకునవఱకు ఆ పదమునకే సంస్కృతవిభక్తులు పెట్టి వాడుటయే యుక్తమని నేనభిప్రాయపడితిని. ఉదా॥ రసీదు అనుదానిని, 'రశీదుః' అని ఉకారాంతశబ్దము చేసి వాడవచ్చు నన్నమాట ఇందుకు నా కాధారము లీలావతియం దగపడినది. భాస్కరాచార్యులు సేరునకు సేరః అనియు, మణుగునకు మణః అనియుఁ బేర్కొని, ఈ పేర్లు ఆలంగీరు పాదుషాచే దనరాజ్యమునందు వాడఁబడినట్లు ఈక్రింది శ్లోకమున వ్రాసెను. శ్లో॥ మణాభిధానం ఖయుగ్మైశ్చ సేరైః ధాన్యాదితౌల్యేషు తురుష్కసంజ్ఞా। మణోష్టభిః స్యాలమగీరశాహకృతాత్రి సంజ్ఞా నిజరాజ్యపూర్షు॥ అని యున్నది.

కావున నో పాఠకమహాశయులారా! సంస్కృతపదములు దొరకని తెలుఁగుపదము లెన్నియో యుంటచే భాషాభిమానముగల తమరందఱులు గట్టి కృషిచేసి దొరకినంతవఱకు మనవ్యవహారమునకుఁ గావలసిన నిర్దుష్టసంస్కృత పదముల నప్పుడప్పుడు నాకొసంగుచు నాచేయు మాతృభాషాభివృద్ధి విషయక ప్రయత్నమునకుఁ దోడ్పడుచు నాయొక్క భ్రమప్రమాదాదులవలనఁగాని ముద్రణ ప్రమాదాదులవలనఁగాని గలిగిన లోపములను జూచి పరిహసింపక నాకుఁ గటాక్షించినచోఁ బునర్ముద్రణమున సంస్కరించుకొందును.

ఇట్లు విన్నవించు విద్వద్విధేయుఁడు,


కాశీ కృష్ణాచార్యులు,

అవధాని శిరోమణి.



శ్రీలక్ష్మీహయగ్రీవో విజయతే తరామ్.

బాలబోధిని



ఏకోనాశీతితమః పాఠః = డెబ్బదితొమ్మిదవ పాఠము.

తౌ=వారిద్దరు, వారిద్దరిని ఏతౌ=వీరిద్దరు, వీరిద్దరిని కౌ=ఏయిద్దరు, ఏయిద్దరిని?

యువాం=మీారిద్దరు, మీాయిద్దరిని ఆవాం=మేమిద్దరము, మాయిద్దరిని రామౌ=ఇద్దరు రాములు-లను

తాభ్యాం=వారిద్దరిచేత, వారిద్దరితో-వారిద్దరికొఱకు- వారిద్దరి వలన, వారిద్దరినుండి; ఇటులనే ఏతాభ్యాం- కాభ్యాం-యువాభ్యాం-ఆవాభ్యాం-రామాభ్యాం అనువానికిని తృతీయా- చతుర్థీ - పంచమీా ద్వివచనములకు అర్థము చెప్పికొనవలయును. తయోః=వారిద్దరియొక్క-వారిద్దరియందు; ఇటులనే ఏతయోః- కయోః - యువయోః - ఆవయోః - రామయోః అనువానికిని షష్ఠీ సప్తమీా ద్వివచనములకు అర్థము చెప్పికొనవలయును. యత్ శబ్దమును - సర్వశబ్దమును - కింశబ్దమువలెనే సప్తవిభక్తులందును చెప్పికొనవలయును. ఉదాహరణముగా కింశబ్దము యొక్క యేడు విభక్తులను ఈక్రింద వ్రాసితిని.

మకారాంతః పుంలింగః కిమ్ శబ్దః = ఎవఁడు?

	ఏ	ద్వి	బ
ప్ర-	కః=ఎవఁడు	కౌ=ఏయిద్దరు	కే=ఎవరు
ద్వి-	కం=ఎవనిని	కౌ=ఏయిద్దరిని	కాన్=ఎవరిని
తృ-	కేన=ఎవనిచేత	కాభ్యాం=ఏయిద్దరిచేత	కైః=ఎవరిచేత
చ-	కస్మై=ఎవనికొఱకు	కాభ్యాం=ఏయిద్దరి...	కేభ్యః=ఎవరి...

పం.కస్మాత్=ఎవనివలన కాభ్యాం=ఏయిద్దరి... కేభ్యః=ఎవరి...
ష.కస్య=ఎవనియొక్క కయోః=ఏయిద్దరి... కేషాం=ఎవరి...
స.కస్మిన్=ఎవనియందు కయోః=ఏయిద్దరి... కేషు=ఎవరి...

౧ తౌ కౌ? ౨ ఏతౌ రామలక్ష్మణౌ ౩ కస్య పుత్రౌ? ౪ దశరథపుత్రౌ ౫ యువాం కస్యానుజౌ? ౬ ఆవాం రామలక్ష్మణయోః అనుజౌ; ఆవయోః నామధేయే శృణు భరతశత్రుఘ్నౌ ఇతి ౭ రామః పితృవాక్యపరిపాలనం కర్తుం అరణ్యమగచ్ఛత్. ౮ సః ఏకః ఏవ ఆగచ్ఛద్వా వనం? ౯ నహినహి భార్యానుజాభ్యాం సహ అగచ్ఛత్. ౧౦ దశరథః కిమర్థం రామలక్ష్మణౌ అరణ్యం (ప్రాహిణోత్=పంపెను?) తస్య రామలక్ష్మణయోః అనురాగః నాస్తివా? ౧౧ అస్తి+ఏవ=అస్త్యేవ తథాపి తృతీయభార్యాయాః బలాత్కారేణ తథా అకరోత్. తర్హి కైకేయీ అతీవ పాపిష్ఠా ఇతి ఊహామి.

రాముఁ డరణ్యమునందు రాక్షసులను జంపి ఋషులను గాపాడెను. మీరిద్దరును (అన్నదమ్ములు = సోదరౌ) గదా! అవును మేమిద్దరము అన్నదమ్ములమే. మీయిద్దరిలో (నెవఁడు పెద్దవాఁడు=కః జ్యాయాన్?) మాయిద్దరిలో వీఁడు పెద్దవాఁడు (నేను చిన్నవాఁడను=అహం కనీయాన్.) అయితే భరతశత్రుఘ్నులకుఁగూడఁ బెండ్లి అయినదా? (రామలక్ష్మణులకు అయినపుడే=యదా రామలక్ష్మణయోః ఆసీత్ తదైవ,) భరతశత్రుఘ్నులకును పెండ్లి అయినది. మీయిద్దరితోఁగూడ ఈ కుక్కయెందుకు? ఈకుక్క (యెటువంటిదనుకొన్నావు=కీదృశీ ఇతి మన్యసే!) నిన్న రెండు తోడేళ్ళను చంపినది. ఆలాగా, అయితే సరే. మాయిద్దరితోఁగూడ నిక్కడఁ గూర్చుండుము.

అశీతితమః పాఠః=ఎనుబదియవ పాఠము.

ఇ-ఉ-ఋ-ఓ-ఔ, కారాంత పుంలింగ స్త్రీలింగ శబ్దములకును, ఆ-ఈ-ఊ, కారాంత స్త్రీలింగశబ్దములకును ఏడు విభక్తులలోని ద్వివచనరూపములును ఈక్రింద వ్రాయఁబడును.

(ఇ)

	పుం	స్త్రీ
ప్ర-ద్వి=	హరీ	మతీ
తృ-చ-పం=	హరిభ్యాం	మతిభ్యాం
ష-స=	హర్యోః	మత్యోః

(ఉ)

	పుం	స్త్రీ
	గురూ	ధేనూ
	గురుభ్యాం	ధేనుభ్యాం
	గుర్వోః	ధేన్వోః

ఋ

	పుం	స్త్రీ
ప్ర-ద్వి=	ధాతారౌ	స్వసారౌ
తృ-చ-పం=	ధాతృభ్యాం	స్వసృభ్యాం
ష-స=	ధాత్రోః	స్వస్రోః

బాలబోధినీ ద్వితీయ భాగము డెబ్బదినాల్గవ పాఠములో వ్రాసిన యేడు ఋకారాంత శబ్దములకును ప్రథమా, ద్వితీయా ద్వివచనములు మాత్రము (ధాతారౌ) అనుదానివలె నుండవు గాన నీక్రింద వ్రాసితిని.

(పితరౌ - భ్రాతరౌ - జామాతరౌ - మాతరౌ - దుహితరౌ - యాతరౌ - ననందరౌ)

	(ఈ)-స్త్రీ	(ఊ)-స్త్రీ
ప్ర-ద్వి=	గౌర్యౌ	వధ్వౌ
తృ-చ-పం=	గౌరీభ్యాం	వధూభ్యాం
ష-స=	గౌర్యోః	వధ్వోః

(ఓ)పు-స్త్రీ	(ఔ)పు-స్త్రీ	ఆ-స్త్రీ
గావౌ	నావౌ	రమే
గోభ్యాం	నౌభ్యాం	రమాభ్యాం
గవోః	నావోః	రమయోః

౧ తవ బాహ్వోః ఏకః దీర్ఘః, ద్వితీయః హ్రస్వః. ౨ రామస్య ద్వౌ బాహూ అపి దీర్ఘౌ. ౩ పూర్వేద్యుః సాయం యుష్మద్గృహే ద్వౌ క్షౌద్రపటలౌ అపశ్యం. ౪ తయోః క్షౌద్రం అస్తి వా న వా? ౫ ద్వయోః పటలయోః అపి క్షౌద్రస్య బిందుః అపి నాస్తి. ౬ కుత ఇతి చేత్, పరిహ్యః అమావాస్యా ఖలు. ౭ తతః సరఘాః క్షౌద్రం సర్వం అపిబన్. ౮ తర్హి ఆవయోః క్షౌద్రం కథం? ౯ పునః పూర్ణిమాయాం పటలద్వయమపి సరఘాః పూరయిష్యంతి. ౧౦ అనంతరం వయం క్షౌద్రం సమ్యక్ పిబామః ౧౧ త్వత్ + శాబాలకస్య=త్వచ్ఛాబాలకస్య పాదయోః శృంఖలా దృశ్యతే కిం? ౧౨ సః ఏకదా రాత్రౌ కరణస్య గృహే చౌర్య మకరోత్, తతః తస్య గతిః ఏవ మభవత్.

౧ అరే మీ యింటిలో పుట్ట ఉన్నదిగదా అందులో పాములు లేవా? ౨ అది పాముల పుట్ట కాదు చెదలపుట్ట. ౩ అయితే మీ యింటిలోనికి చెదపురుగులు రావా? ౪ ఎందుకు రావు అప్పుడప్పుడు బట్టలను పుస్తకములను పాడుచేయుచుంటవి ౫ మా దొడ్లో నొక తేనెతుట్టెను నేను పడవేసినాను. ౬ అందులో తేనె ఏమైన నున్నదా! ౭ అబ్బో చాల తేనె యున్నది గాని తేనెటీగలు నన్ను తరిమినవి; అందుచేత ఆ తేనె అంతయు క్రిందపడి వ్యర్థమయినది. ౮ మీకు బండెద్దులు ఎన్ని యున్నవి? ౯ మా యింట్లో ఆఱు బండెద్దులును మూడు బండ్లును ఉన్నవి. ౧౦ నీ మొలయందు మొలత్రాడు లేదేమి! ౧౧ మొన్న నేను రామునితోఁగూడ నాడుకొనుటకు వెళ్ళితిని. అప్పుడు వాడు నా మొలత్రాటిని చేతితో పట్టుకొని బలాత్కారముగా త్రెం

చెను. అందుచేత నేను (మొలత్రాడు లేనివాడను=అమేఖలః- మేఖలాశూన్యః- మేఖలాహీనః) అయితిని. ౧౨ అయితే ఈ నులకను నీమొలయందు ఇప్పుడు కట్టుకొనుము. పిమ్మట చూతము.

ఏకాశీతితమః పాఠః = ఎనుబదియొకటవ పాఠము.

ఈకార ఊకారాంత శబ్దములయొక్క ఏడు విభక్తులలో ద్వివచనరూపము లీ క్రింద వ్రాయఁబడును. ఋూకారాంతములు లేవు.

(ఈ) గౌరీశబ్దము=పార్వతి
ప్ర-సం-ద్వి=గౌర్యౌ
తృ-చ- పం=గౌరీభ్యాం
ష-స=గౌర్యోః
ఉద్భవతి=పుట్టుచున్నది
ఉన్నమయతి=ఎత్తుచున్నది
ఉద్భూయ=పుట్టి
ఉన్నమయ్య=ఎత్తి
ఉపేక్షతే=ఉపేక్షించుచున్నాడు
ఉదంచతి=తోడుచున్నాడు
నిక్షిపతి=దాచుచున్నాడు
శ్రామ్యతి=అలయుచున్నాడు, విసుగుచున్నాడు

(ఊ) వధూశబ్దము=ఆడుది
ప్ర-సం-ద్వి=వధ్వౌ
తృ-చ-పం=వధూభ్యాం
ష-స=వధ్వోః
ఆప్రాతస్సాయం=ప్రొద్దున మొదలు సాయంకాలము వరకు
ఆకాశీరామేశ్వరం=కాశి మొదలు రామేశ్వరమువరకు
ఆసేతుశీతాచలం = సేతువు మొదలు హిమాలయమువరకు
ఆబాలగోపాలం = పిల్లవాడు మొదలు గొల్లవాని వరకు

౧ తవ బాహ్వోః ఏకః దీర్ఘః, ద్వితీయః హ్రస్వః. ౨ రామస్య ద్వౌ బాహూ అపి దీర్ఘౌ. ౩ పూర్వేద్యుః సాయం యుష్మద్గృహే ద్వౌ క్షౌద్రపటలౌ అపశ్యం. ౪ తయోః క్షౌద్రం అస్తి వా న వా? ౫ ద్వయోః పటలయోః అపి క్షౌద్రస్య బిందుః అపి నాస్తి. ౬ కుత ఇతి చేత్, పరేద్యుః అమావాస్యా ఖలు. ౭ తతః సరఘాః క్షౌద్రం సర్వం అపిబన్. ౮ తర్హి అనయోః క్షౌద్రం కథం? ౯ పునః పూర్ణిమాయాం పటలద్వయమపి సరఘాః పూరయిష్యంతి. ౧౦ అనంతరం వయం క్షౌద్రం సమ్యక్ పిబామః ౧౧ త్వత్ + శ్యాలకస్య=త్వచ్ఛ్యాలకస్య పాదయోః శృంఖలా దృశ్యతే కిం? ౧౨ సః ఏకదా రాత్రౌ కరిణస్య గృహే చౌర్యమకరోత్, తతః తస్య గతిః ఏవ మభవత్.

౧ అరే మీయింటిలో పుట్ట ఉన్నదిగదా అందులో పాములు లేవా? ౨ అది పాముల పుట్ట కాదు చెదలపుట్ట. ౩ అయితే మీయింటిలోనికి చెదపురుగులు రావా? ౪ ఎందుకు రావు అప్పుడప్పుడు బట్టలను పుస్తకములను పాడు చేయుచుంటవి ౫ మాదొడ్లో నొక తేనెతుట్టెను నేను పడవేసినాను. ౬ అందులో తేనె ఏమైన నున్నదా! ౭ అబ్బో చాల తేనెయున్నది గాని తేనెటీగలు నన్ను తరిమినవి; అందుచేత ఆతేనె అంతయు క్రిందపడి వ్యర్థమయినది. ౮ మీకు బండెద్దులు ఎన్నియున్నవి? ౯ మాయింట్లో ఆరు బండెద్దులును మూడు బండ్లును ఉన్నవి. ౧౦ నీమొలయందు మొలత్రాడు లేదేమి? ౧౧ మొన్న నేను రామునితోకూడ నాడుకొనుటకు వెళ్ళితిని. అప్పుడు వాడు నా మొలత్రాటిని చేతితో పట్టుకొని బలాత్కారముగా త్రెం

చెను. అందుచేత నేను (మొలత్రాడు లేనివాడను=అమేఖలః. మేఖలాశూన్యః. మేఖలాహీనః) అయితిని. ౧౦౦ అయితే ఈ సులకను నీ మొలయందు ఇప్పుడు కట్టుకొనుము. పిమ్మట చూతము.

ఏకాశీతితమః పాఠః = ఎనుబదియొకటవ పాఠము.

ఈకార ఊకారాంత శబ్దములయొక్క ఏడు విభక్తులలో ద్వివచనరూపము లీ క్రింద వ్రాయఁబడును. ఋూకారాంత ములు లేవు.

(ఈ) గౌరీశబ్దము=పార్వతి
ప్ర-సం-ద్వి=గౌర్యౌ
తృ-చ- పం=గౌరీభ్యాం
ష-స=గౌర్యోః
ఉద్భవతి=పుట్టుచున్నది
ఉన్నమయతి=ఎత్తుచున్నది
ఉద్భూయ=పుట్టి
ఉన్నమయ్య=ఎత్తి
ఉపేక్షతే=ఉపేక్షించుచున్నాడు
ఉదంచతి=తోడుచున్నాడు
నిక్షిపతి=దాచుచున్నాడు
శ్రావ్యతి=అలయుచున్నాడు, విసుగుచున్నాడు

(ఊ) వధూశబ్దము=ఆడుది
ప్ర-సం-ద్వి=వధ్వౌ
తృ-చ-పం=వధూభ్యాం
ష-స=వధ్వోః
ఆప్రాతస్సాయం=ప్రొద్దున మొదలు సాయంకాలము వరకు
ఆకాశీరామేశ్వరం=కాశి మొదలు రామేశ్వరమువరకు
ఆసేతుశీతాచలం = సేతువు మొదలు హిమాలయమువరకు
ఆబాలగోపాలం = పిల్లవాడు మొదలు గొల్లవాని వరకు

అద్య ఆప్రాతస్సాయం క్షీరం మంథంమంథం ఘన ప్రాణాః అశ్రామ్యన్. ఏతావత్పర్యంతం నవనీతం న ఉదభవత్ = నోదభవత్. రే బాలక ముఖ మున్నమయ్య బహిర్ద్వారం పశ్య, శునకః ఆగచ్ఛతీవ భాతి. హే అంబ! శునకః న, కింతు సుమశ్వాలకః. కేవా కూపసమీపే జల ముదంచంతి పశ్య పశ్య. అస్మత్కూపః అగాధః; ప్రారబ్ధవశాత్ కూపే పతేయుః కింవా. త్వం గత్వా మా ఉదంచత ఇతి వద. తథైవ వదిష్యామి, త్వం గత్వా తవ కార్యాణి కురు. హాంజే పార్వతి! ఏతాని పాత్రాణి ధావిత్వా అంతః నిక్షిప. పూర్వకాలే ఆకాశీరామేశ్వరం సమీచీనరథ్యాః నాసన్. ఇదానీం హూణరాజ్యే ఆసేతుశీతాచలం సర్వత్ర ధూమశకటరథ్యాః సంతి. తస్మాత్ కారణాత్ ఆబాలగోపాలం సర్వే జనాః ధూమశకట మారుహ్య కాశీరామేశ్వరాది పుణ్యక్షేత్రాణి అటిత్వా యథేచ్ఛం ఆనంద మనుభవంతి. సర్వే జనాః సుఖేన సంతు.

నీవు బొత్తుగా రాముని ఉపేక్షించుచున్నావేమి! వాడు మొదలే యొకకోతి. అటుపైన నీవుపేక్షించినచో పూర్తిగా చెడిపోవును. నేనేమిచేయుదును, మీ అమ్మ వానిని నాయొద్దకు బంపదు. ఆ దూడకొఱకు మీరు పసుగత్తవద్దండి, తిరిగి తిరిగి అదే సాయంకాలమందు ఇంటికి వచ్చును. నిన్నప్రొద్దున మొదలు సందెవఱకు వర్షము కురిసినది కాబట్టి చెఱువు బాగుగా నిండినది. అరే రామా నీవు బావిలో నీరు తోడవద్దు. రేపుప్రొద్దున మా యూరిలో నొక దేవాలయమందు

ఒక సభ జరుగును. ఆ సభయందు అనేకులు మాట్లాడుటకు వత్తురు. అపుడు నేనుకూడ నొక యుపన్యాసము నిత్తును. సరే మంచిదిగాని మీరు నిన్న సాయంకాలము వఱకును నాకుఁ గనఁబడలేదేమి? నేను నిన్న ప్రొద్దుననే మంగళగిరికిఁ బోతినిగా; ఇపుడే బండిదిగి వచ్చుచున్నాను. మీ వ్యాకరణము బాపట్లలో నేమైనది? ఇంతవఱకును ఏమియు కాలేదు. అన్ని గ్రంథములలో రామాయణము శ్రేష్ఠమయిన గ్రంథము. దానిని నీవు పూర్తిగా చదివినచో నీకు సంస్కృతభాషలో మంచి ప్రవేశము కాఁగలదు. నీవు ప్రతిదినమును రామాయణముతోఁ గూడ మాయింటికి రమ్ము. నేను నీకు దానిని చదువుపద్ధతిని చెప్పెదను. నాదగ్గర రామాయణము లేదే; నేనెట్లు చదువుదును? బాగుగానే యున్నది, నేను నీకు పుస్తకమును గూడ నెక్కడ కొనిపెట్టుదును?

ద్వ్యశీతితమః పాఠః = ఎనుబదిరెండవ పాఠము

అ- ఇ- ఉ- ఋ కారాంత నపుంసకలింగ శబ్దములకు ప్రథమా, ద్వితీయా ద్వివచన రూపములు మాత్రమే క్రింద వ్రాయఁబడును.

ఫలే = రెండుపండ్లు, వారిణీ = రెండునీళ్ళు, మధునీ = రెండు తేనెలు, ధాతృణీ = రెండుధరించునవి తక్కిన ద్వివచనములు పుంలింగమందువలెనే. సంస్కృతమున, అ- ఇ- ఉ- ఋ, కారాంతములు తప్ప ఇతరాజంత నపుంసకలింగములు లేవు. కిం- యత్ - తత్ - ఏతత్. సర్వ-ద్వి-అన్య- ఇతర- శబ్దములకు నపుంసకలింగములో ప్రథమా, ద్వితీయా ద్వివచనములు

క్రమముగా, కే- యే- తే-వతే- సర్వే-ద్వే-అన్యే - ఇతరే అని యుండును. తక్కిన ద్వివచనములు పుంలింగములకు వలెనే యుండును. యుష్మదస్మచ్ఛబ్దములకు లింగభేదము లేదు. అజంత సామాన్యశబ్దములును, చాలవఱకు సర్వనామ శబ్దములును మూడు లింగములలో నిరూపింపఁబడినవి.

మహిషీ=గేదె	సుష్ఠు=బేష్
శృంగం=కొమ్ము	ప్రాయః=తఱచుగా
ఆపీనం=పొదుగు	అస్తం=కనపడకుండ
ఖురః=గిట్ట	స్వయం=తనంతట తాను
వాలః=తోక	ఆః=కోపార్థకము
సాస్నా=గంగడోలు	ఆతంచతి=తోడుకొనుచున్నది
మహిషః=దున్న	ఆతంచ్య=తోడుకొని
శర్కరా=చక్కెర	ఆతంచితుం=తోడుకొనుటకు
కూర్చికా=జున్ను	ఆతంచయతి=తోడుపెట్టుచున్నాడు
పీయూషం=జున్నుపాలు	
కుటరః=తరికంబము	ఆతంచ్య=తోడుపెట్టి
చిక్కణం=చిక్కనిది	ఆతంచయితుం=తోడుపెట్టుటకు
అమ=మంచిది	అనాతంచ్య=తోడుపెట్టక
యుగపత్=ఒకసారి	నర్వంచతి=బోర్లగిలుచున్నాడు
పరారి=మొందటేడు	నర్వంచ్య=బోర్లగిలి
పరుత్=నిరుడు	నర్వంచితుం=బోర్లగిలుటకు

ఐషమః=ఈయేడు
అథకిం=ఒప్పుడల
అయే=జ్ఞప్తిదెచ్చుకొనుట
వ్యంచయతి=బోర్లించుచున్నాడు
వ్యంచ్య=బోర్లించి
వ్యంచయితుం=బోర్లించుటకు

అరే యుష్మాకం మహిషీ కియత్ క్షీరం యచ్ఛతి రే? ప్రత్యహం మానికాద్వయదఘ్నం యచ్ఛతి. తర్హి ఘృతాదికం అక్రీత్వాఏవ యుష్మాకం నిత్యకృత్యం చలతీతి ఊహామి. చలతి కింతు ప్రతిమాసం ద్వివారం ఘృతం క్రీణీమః. తస్యాః వామశృంగం భగ్నమివ దృశ్యతే కిం? సా ఏకస్మిన్ దినే లాలాచార్యమహిష్యాసహ యుద్ధ మకరోత్, తదా ఏకం శృంగం భగ్నమాసీత్. బలిద్ధాచార్యః ఏకాం గాం అక్రీణాత్, తస్యాః ఆపీనే ఏకః వ్రణః ఉదభవత్. తథా వా పరారి అపశ్యః ఖలు అస్మద్గోః సాస్నాయాం వ్రణః ఉద్భూయ కథ మబాధత వా? అయిబాలికే! క్షీరం ఆతంచద్వా పశ్య, అంబ! క్షీరం కాఽఽతంచయత్? బతబత అహం ఆతంచయితుం క్షీరఘట సమీపం అగచ్ఛం, ఏతదంతరే స్తనపః ఆగత్య అన్నార్థం అక్రందత్, తతః ఆతంచనం వ్యస్మరం = మఱచితిని. సమ్యగేవాస్తి ఇదానీంవా గత్వా ఆతంచయ. అంబ అంబ! మహ్యాం ఈషత్కూర్చికాం దాస్యసివా? తాత! ఇదానీం కూర్చికా క్వాస్తిరే, ఐషమః శ్రావణమాసే అస్మాకం ధేనుః ప్రసవిష్యతి, తదా యథేచ్ఛం పీయూషం కూర్చికాంచ దాస్యామి; తాత! గత్వా క్రీడ. అంబ! ఇదానీం తత్రైవ గచ్ఛామి కింతు త్వం

శర్కరయాసహ పీయూషం నదాస్యసిచేత్ అహం కుటరం భంజయామి = విఱుగఁగొట్టెదను. అథకిం గచ్ఛ.

ఇప్పుడిప్పుడే మాపిల్లవాఁడు మెల్లమెల్లగా బోర్లపడు చున్నాఁడు. శేషించిన మజ్జిగ చిక్కగా నున్నది. ఆ పాల కుండను బాగుగా కడిగి పాలయింట్లో బోర్లించుము. ఆవు, గేదె, గుఱ్ఱము, దున్న, అన్నియును మా యింటికి ఒక్కసారి వచ్చినవి. మా యావుతోకకంటె మీ యావుతోక చాల పొడుగైనది. సరే బాగుగనే యున్నది. మా యావు పొదుగు కంటె మీయావు పొదుగు పెద్దదిగదా. తోక పెద్దదైనచో నేమిభాగ్యము; పొదుగు పెద్దదైనయెడల మిక్కిలి పాల నిచ్చును. సూర్యుఁడు కనఁబడకుండ వెళ్ళినాఁడు, ఇప్పటికిని మా యావు ఇంటికి రాలేదు, కారణ మేమో తెలియదు. నిరుడు మీ యింట్లో పెండ్లినాఁడు నే నీయావును కొన్నాను. ఇంతవఱకును పాలు ఇచ్చుచునే యున్నది. మీయావు తఱచుగా ఇల్లువదలి యెక్కడకును పోదు. ఇంతలో ఎందుకు విచారము? ఆరస్తామీఁద నొక యావు కనఁబడుచున్నదే అది మీది కాదుగదా. అది శాతాచార్యులవారిది. అయినయెడల మీ యావు దాని వెనుకనే యుండును. దానికిని మీయావునకును ఎక్కువ సహవాసము. అదుగో మీయావుతోఁగూడ నెవఁడో వచ్చుచున్నాఁడు. ఇంత ఆలస్య మెందుకయినదని వాని నడుగుము.

త్ర్యశీతితమః పాఠః = ఎనుబదిమూఁడవ పాఠము.

విభక్తి ప్రత్యయములు.

	ఏ.	ద్వి.	బ
ప్ర.	స్.	ఔ.	అః
ద్వి.	అమ్.	ఔ.	అః
తృ.	ఆ.	భ్యామ్.	భిః
చ.	ఏ.	భ్యామ్.	భ్యః
పం.	అః.	భ్యామ్.	భ్యః
ష.	అః.	ఓః.	ఆమ్
స.	ఇ.	ఓః.	సు

అజంతములనియు హలంతములనియు, శబ్దములు ద్వివిధములు. అచ్చులు చివరఁగలవి అజంతములు. ఉః- రామ, రమా, హరి, గౌరీ, గురు, వధూ, ధాతృ, రై, గో, నౌ, శబ్దములును వీనిం బోలినవియును అజంతములు.

హల్లులు చివరఁగలవి హలంతములు.

ఉః- మహత్, దివిషత్, గిర్, వాచ్, భిషజ్, క్షుధ్, లిహ్, విశ్ ఇత్యాదులు హలంతములు.

ప్రాయశః అజంతసాధారణశబ్దము లన్నియు మూఁడు లింగములయందు నింతకుముందు నిరూపింపఁబడినవి. హలంత ప్రాతిపదికములకు పైన వ్రాసిన విభక్తిప్రత్యయములు చేర్చినచో ఆయావిభక్తు లేర్పడును. ప్రాతిపదిక మనగా విభక్తి ప్రత్యయము చేర్చుటకు, ముందున్న శబ్దముయొక్క అసలు రూపము. ఉః- 'రామ' అనునది ప్రాతిపదికము. రామ + స్ = రామస్ = రామః ఇది పదము. 'మరుత్' అనునది ప్రాతిపదికము. మరుత్ + అమ్ = మరుతం ఇది ద్వితీయైకవచనాంతమగు పదము.

పయినఁ జెప్పిన యిరువదియొకటియు విభక్తిప్రత్యయము లనఁబడును. వీనిలో నచ్చు మొదటఁగల ౧౩ ను అజాదిప్రత్యయములు. హల్లు మొదటఁగల ౮ యు హలాది ప్రత్యయములు.

ఔ- అః- అమ్- ఔ- అః- ఆ- ఏ- అః- అః- ఓః- ఆమ్- ఇ- ఓః ఈ పదుమూడు అజాదిప్రత్యయములు.

స్- భ్యాం- భిః- భ్యాం- భ్యః- భ్యాం- భ్యః- సు ఈ యెనిమిది హలాది ప్రత్యయములు.

స్- ఔ- అః- అమ్- ఔ ఈ అయిదు ప్రత్యయములకు సుట్ప్రత్యయములనియు మఱియొక పేరు గలదు. అనఁగా, ప్రథమైకవచన ప్రత్యయము మొదలు ద్వితీయా ద్వివచన ప్రత్యయమువఱకు సుట్ప్రత్యయములు.

రాము, అనునది అకారాంత ప్రాతిపదికము. మరుత్ అనునది తకారాంత ప్రాతిపదికము. హలంత ప్రాతిపదికములకు సుట్ ప్రత్యయములఁ జేర్చినపుడు కొన్ని మార్పులు చెందును. అట్టిమార్పులను ఆయాస్థలములలో వ్రాయుదును.
(మరుత్) శబ్దము, తకారాంతము, పుంలింగము; గాలి అని అర్థము.

ప్ర. ఏక. మరుత్ + స్ = మరుత్ = గాలి. ఇచట (స్) లోపించినది. ఇదే మార్పు.

ప్ర. ద్వివ. - మరుత్ + ఔ = మరుతౌ = రెండుగాలులు;

ప్ర. బ. మరుత్ + అః = మరుతః = గాలులు.

ద్వి. మరుత్ + అమ్ = మరుతం = గాలిని, మరుతౌ, మరుతః.

తృ-	మరుతా-	మరుద్భ్యాం- ఇక్కడ మరుత్ లోని తకారము దకారమైనది.	మరుద్భిః
చ-	మరుతే-	మరుద్భ్యాం	మరుద్భ్యః
పం-	మరుతః-	మరుద్భ్యాం	మరుద్భ్యః
ష-	మరుతః-	మరుతోః.	మరుతాం
స-	మరుతి-	మరుతోః-	మరుత్సు.

ఇటులనే దివిషద్ శబ్దము దకారాంతము స్త్రీలింగము దేవత అని అర్థము-

దివిషద్+స్=దివిషద్ = దేవత,

దివిషదౌ = ఇద్దరు దేవతలు - దివిషదః = దేవతలు -

విష్వాచిః, స్త్రీ=కలరా	ఆపద్, స్త్రీ=ఆపత్తు
మహామారీ, స్త్రీ=ప్లేగు	విపద్, స్త్రీ=ఆపత్తు
సంపత్, స్త్రీ=సంపత్తు	ఆపన్నః } ఆపద నొందిన
సంపన్నః=సంపదకలవాఁడు	విపన్నః } వాఁడు.
ఉపనిషద్, స్త్రీ=ఉపనిషత్తు	మండూకః=కప్ప
హ్రదః=మడుగు	పల్వలః=చిన్న మడుగు

ఏతద్వత్సరే అధికశ్రావణమాసే గోదావరీ పుష్కరః ఆసీత్. అధికశ్రావణ శుద్ధ తృతీయా దివసే పుష్కరప్రారంభః ఇతి కేషుచిత్ పంచాంగేషు దృశ్యతే; అధికశ్రావణ శుద్ధ నవమీ దివసే పుష్కరారంభ ఇతి కేషుచిత్ పంచాంగేషు దృశ్యతే. తదర్థం రాజమహేంద్రవరగ్రామే. ఏకా సభా ఆచలత్. తత్సభాదర్శనార్థం పండితాః పామరాశ్చ బహవః జనాః సమావిశన్. తస్యాం సభాయాం దినత్రయపర్యంతం

హాబః అభవత్. అంతతః తృతీయాదివస ఏవ పుష్కరారంభ ఇతి అనేకే పండితాః రాద్ధాంత మకుర్వన్. తస్మాత్ కారణాత్ వయం సర్వేపి తత్రైవ నిశ్చయం (అకుర్మహి=చేసికొన్నాము.) కింతు పునః దినపంచకానంతరం తత్పురేవ ద్వితీయసభా కాచన ఉదతిష్ఠత్. తస్యామపి సభాయాం అనేకధా వివాదాః ఆసన్. అనంతరం నవమీ దివస ఏవ పుష్కరప్రవేశ ఇతి తత్ర సిద్ధాంతమకుర్వన్. ఏతద్వృత్తాంతం వయం ఉత్తరద్వారా జ్ఞాత్వా ఇత్థం అచింతయామః. తృతీయాప్రభృతి పుష్కరశ్చేత్ శుద్ధ చతుర్దశ్యాం పుష్కరసమాప్తిః భవిష్యతి. నవమీం ఆరభ్య పుష్కరః చేత్ బహుళపంచమ్యాం పుష్కరసమాప్తి ర్భవిష్యతి. తతః నవమీ మారభ్య చతుర్దశీపర్యంత దినేషు గోదావరీస్నానం కరవామ ఇతి నిశ్చిత్య=నిశ్చయించి, తత్రైవ అకుర్మ. సర్వదా పుష్కరకాలః ద్వాదశదినపరిమితః ఏతద్వత్సరే అష్టాదశదినపరిమితః ఆసీత్. కుత ఇతిచేత్ సిద్ధాంతద్వయ సద్భావాత్. తేన కారణేన బహుజనాః సమావిశన్. జన సంమర్దాత్ అంతిమదినేషు విషూచిః ఉదభవత్. అనేకే జనాః కాలమకుర్వన్. కృష్ణాపుష్కరే కథం భవిష్యతివా న జ్ఞాయతే.

మీకేమి మీరు సంపన్నులుగదా; ఎక్కడికిని కదల నవసరము లేదు. అటులఁ బల్కెదరేమి, సంపత్తుచేత నేమి ప్రయోజనము? సంపత్తులు ఆపత్తులు అందఱకును సమానములే. నిన్నచూచిన మనుష్యుఁ డివ్వేళ లేఁడు. (జగత్తు అంతయు దైవాధీనము = దైవాధీనం జగత్సర్వం); అని పెద్దలు ఊరకయే

చెప్పినారా; మునుపు మహర్షు లందరు వెయ్యి యేండ్లు బ్రతికిరి. ఇప్పుడు ఆయుర్దాయము చాలవరకు (తగ్గినది=అక్షయత్.) ప్రతివాఁడును దైవభక్తి లేనివాఁడే అందుచేతనే కలియు ఇట్లు బాధించుచున్నది. సంసారము ఒకమడుగువంటిది. [illegible]కులు మొదలగువారు కప్పలవంటివారు. గడచిన ఆఱుసంవత్సరముల నుండియు దేశమందు (ఏదోయొక = యత్కశ్చన) కల్లోలమే గదా. అయినను గాని అందుకు మన మేమి చేయగలము? దైవము యొక్క ఇచ్ఛానుసారముగా కాలచక్రము తిరుగును.

చతురశీతితమః పాఠః = ఎనుబదినాల్గవ పాఠము.

అత్, వత్, మత్ ప్రత్యయాంతములగు తకారాంత శబ్దములు— గచ్ఛత్, ధనవత్, శ్రీమత్ = ప్రాతిపదికములు.

తకారాంత పుంలింగము

గచ్ఛత్, శబ్దము = పోవుచు, పోవుచున్న

ప్ర	- గచ్ఛన్	- గచ్ఛంతౌ	- గచ్ఛంతః
సం	- హే గచ్ఛన్	- హే గచ్ఛంతౌ	- హే గచ్ఛంతః
ద్వి	- గచ్ఛంతం	- గచ్ఛంతౌ	- గచ్ఛతః
తృ	- గచ్ఛతా	- గచ్ఛద్భ్యాం	- గచ్ఛద్భిః
చ	- గచ్ఛతే	- గచ్ఛద్భ్యాం	- గచ్ఛద్భ్యః
ప	- గచ్ఛతః	- గచ్ఛద్భ్యాం	- గచ్ఛద్భ్యః
ష	- గచ్ఛతః	- గచ్ఛతోః	- గచ్ఛతాం
స	- గచ్ఛతి	- గచ్ఛతోః	- గచ్ఛత్సు

గచ్ఛత్, అనునది, గమ్, అను ధాతువునుండి పుట్టిన వర్తమానార్థక విశేషణము. గమ్ అనునది ధాతువుయొక్క మూలము; గచ్ఛ అనునది ధాతువుయొక్క ఆదేశము. గచ్ఛ + అత్ = గచ్ఛత్. అత్ అనునది వర్తమానార్థక విశేషణప్రత్యయము. ఇపుడు గమ్ ధాతువు, గచ్ఛత్ శబ్దముగా మారి, లింగ, వచన, విభక్తులు గలదియైనది. ఇటులనే ప్రతియొక పరస్మైపది ధాతువునకును వర్తమానార్థక విశేషణరూపము ఏర్పడును. ఉః— పచ్ + అత్ = పచత్.

తకారాంత పుంలింగము

ధనవత్ శబ్దము = ధనముకల, ధనముకలవాఁడు.

ప్ర - ధనవాన్ - ధనవంతౌ - ధనవంతః
సం - హేధనవన్ - హేధనవంతౌ - హేధనవంతః
ద్వి - ధనవంతం - ధనవంతౌ - ధనవత్ + అః = ధనవతః— మొదలుకొని చివరవరకు గచ్ఛత్ శబ్దమువలెనే.

తకారాంత పుంలింగము

శ్రీమత్ శబ్దము = లక్ష్మికల, లక్ష్మికలవాఁడు

ప్ర - శ్రీమాన్ - శ్రీమంతౌ - శ్రీమంతః
సం - హేశ్రీమన్ - హేశ్రీమంతౌ - హేశ్రీమంతః
ద్వి - శ్రీమంతం - శ్రీమంతౌ - శ్రీమత్ + అః = శ్రీమతః- మొదలుకొని గచ్ఛత్ శబ్దమువలెనే యుండును.

తకారాంత పుంలింగము మహత్ శబ్దము=గొప్పవాఁడు.

ప్ర - మహాన్ - మహాంతౌ - మహాంతః

సం - హేమహన్ - హేమహాంతౌ - హేమహాంతః

ద్వి - మహాంతం - మహాంతౌ తక్కినది గచ్ఛత్ శబ్దమువలెనే యుండును.

వత్, మత్ ప్రత్యయములకు (కల) అని అర్థము. మకార అకార ఆకారాంత నామవాచకములకు (వత్) ప్రత్యయమును, తక్కిన అజంతనామ వాచకములకు (మత్) ప్రత్యయమును చేర్చవలయును. ॥౧॥ ఉః- కిమ్ శబ్దము, మకారాంతముగనుక [కిమ్+వత్] కింవత్=ఏమిగల అని అర్థము.

ఉః-(భాగ్య) శబ్దము అకారాంతము గనుక [భాగ్య+వత్] భాగ్యవత్ = భాగ్యముకల అని అర్థము.

(భార్యా) శబ్దము ఆకారాంతము గనుక [భార్యా+వత్] భార్యావత్=భార్యకల అని అర్థము.

(బుద్ధి) శబ్దము—ఇకారాంతముగనుక (బుద్ధి+మత్ = బుద్ధిమత్=బుద్ధిగల అని అర్థము.

(శ్రీ) శబ్దము - ఈకారాంతము గాన (శ్రీ+మత్) = శ్రీమత్ = సిరిగల అని అర్థము.

(ధేను) శబ్దము - ఉకారాంతముగాన ధేను+మత్) = ధేనుమత్ = ఆవులుగల అని అర్థము

(వధూ) శబ్దము-ఊకారాంతముగాన (వధూ+మత్)= వధూమత్=స్త్రీలుగల అని అర్థము.

(పితృ) శబ్దము - ఋకారాంతముగాన పితృ+మత్) = పితృమత్=తల్లిదండ్రులు గల అని అర్థము.

(గో) శబ్దము - ఓకారాంతము గాన (గో+మత్) = గోమత్=గోవులుగల అని అర్థము.

బుద్ధి శబ్దము మొదలు, గోశబ్దమువఱకుఁగల ఆఱు శబ్దములును, మకార, అకార, ఆకారాంతములలో (జేరలేదు గాన) పైవిధిప్రకారము (మత్) ప్రత్యయము చేర్పబడినది. ఇటులనే తక్కిన అజంతములకును జూడనగు. ॥౧

మకార, అకార, ఆకారోపధకములగు నామవాచకము లకుఁగూడ వత్ ప్రత్యయమే చేర్పఁబడవలయును. ౨॥

ఉ:- (లక్ష్మి) శబ్దము-మకారోపధకము. ఉపధ అనఁగా తుదివర్ణమునకు ముందువర్ణము. లక్ష్మిశబ్దములో తుదివర్ణము ఈకారము; దానికి ముందువర్ణము, మకారము. కావున, మకారము, ఉపధ యైనది. అందుచే, లక్ష్మిశబ్దము, మకార ముపధగాఁ గలదై, మకారోపధక మనిపించుకొన్నది. లక్ష్మి శబ్దము మకారోపధకమగుటవలన, పైరెండవ విధిచేత (వత్) ప్రత్యయమునే దీనికిఁ జేర్పవలయును. లక్ష్మి + వత్ = లక్ష్మివత్ = లక్ష్మిగల. ౧॥

అకారోపధకమున కుదాహరణము:- (యశస్) శబ్దము అకారోపధకముగాన, యశస్ + వత్ = యశస్వత్=యశస్సు గల. ౨॥

ఆకారోపధకమున కుదాహరణము:- (భాస్) శబ్దము ఆకారోపధకముగాన భాస్+వత్=భాస్వత్ = తేజస్సుగల. 3॥

పై రెండువిధులలో, మొదటివిధికి (యవమత్) అను నది, అపవాదము. రెండవవిధికి [భూమిమత్] అనునది, అప వాదము. ఏలయనగా, [యవ] శబ్దము, అకారాంతమగుటచే, మొదటివిధి ప్రకారము, [వత్] ప్రత్యయమును గ్రహించు టకు బదులు [మత్] ప్రత్యయమును గ్రహించినది. [భూమి] శబ్దము మకారోపధకమగుటచే, రెండవవిధి ప్రకారము [వత్] ప్రత్యయమును గ్రహించుటకు బదులుగా [మత్] ప్రత్యయ మును గ్రహించినది.

యవమత్-భూమిమత్ శబ్దములు పైవిధులకు లొంగ లేదు గాన అపవాదము లనఁబడెను. ఇట్టి, వత్ప్రత్యయాంత, మత్ప్రత్యయాంతశబ్దము లన్నియు [మతుబంతము] లని చెప్పఁ బడుచు, ధనవత్-శ్రీమత్ శబ్దములవలెనే నడచుచుండును.

[తావత్-యావత్-ఏతావత్ ఇయత్-కియత్] శబ్దము లును ధనవత్, శబ్దమువంటివే.

భగవాన్=భగవంతుఁడు, పూజ్యుఁడు
భవాన్=నీవు
తత్రభవాన్=పూజ్యుఁడు
హనుమాన్=హనుమంతుఁడు
ఖారీ=పుట్టి

చికిత్సతి=కుదుర్చుచున్నాఁడు
తక్షతి=చెక్కుచున్నాఁడు
వధతి=వధించుచున్నాఁడు
భర్జతే=వేఁచుచున్నాఁడు
(మంగలములో వడ్లు మొదలైనవి వేఁగించుట.)

ప్రళయకాలే సర్వప్రపంచః నశ్యతి. తదా సర్వత్ర జలమేవ దృశ్యతే. తస్మిన్ జలే శ్రీమాన్ నారాయణః లక్ష్మ్యా సాకం ప్రళయసముద్రే నిద్రాతి. ఏవం శతవత్సరపర్యంతం

భగవాన్ నిద్రాం అనుభూయ అనంతరం లక్ష్మ్యాః ప్రార్థనయా ప్రళయసముద్రే నిద్రాత్ః ఉత్థాయ సర్వత్ర పశ్యతి. తస్మిన్ సమయే జలంవినా అన్యత్ కిమపి నదృశ్యతే. తదా నారాయణః ఇదానీం అహం సృష్టిం కథం కరవాణిఇతి చింతయన్ స్వః స్వమేవ ధ్యాయతి. పశ్చాత్ భగవతః నాభిప్రదేశాత్ ఏకం పద్మం ఉద్భవిష్యతి. తస్మాత్పద్మాత్ ముఖచతుష్టయ సహితః ఏకః మహాపురుషః ఉత్థాస్యతి. తస్య నామధేయం చతుర్ముఖః ఇతి - సఏవ అనంతరం క్రమశః సర్వలోకాన్ (స్రక్ష్యతి=సృజింపగలడు) పునః సర్వే లోకాః ఉద్భవిష్యంతి; సముద్రాః పర్వతాః సూర్యః చంద్రః నక్షత్రాణి పృథ్వీ మృగాః సర్వపదార్థాశ్చ దృశ్యంతే. ఏవమేవ సర్వదా కాలచక్రం భ్రమతి. భగవత్సృష్టేః ఏకదాపి సమాప్తిః నాస్తి. భగవదాజ్ఞానుసారేణ బ్రహ్మాది పిపీలికాంత జీవసమూహాః ప్రవర్తంతే. భగవతః అశక్యం కించిదపి నాస్తి. అస్మాకం మాతా భగవాన్, పితా భగవాన్. సర్వథా సఏవ అస్మద్రక్షకః. సర్వప్రపంచం భగవాన్ సృష్టికాలే సృజతి. మధ్యకాలే రక్షతి. అంతకాలే వధతి. సృష్టిః దైవీ, ఆసురీ ఇతి ద్వివిధా. దైవసృష్టౌ సర్వత్ర భగవద్భక్తిః వేదశాస్త్రయోః విశ్వాసః వర్ణాశ్రమాచారానుసరణం కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాభావః భూతదయా అహింసా సత్యం పరోపకారబుద్ధిః ఏతాదృశాః అనేకే సుగుణాః దృశ్యంతే. అసురసృష్టౌ సర్వేప దుర్గుణాః దృశ్యంతే. సర్వదా నారాయణః ధర్మం పరిపాలయన్ వర్తతే. యదాయదా ధర్మస్య హానిః సంభవిష్యతి తదాతదా

రామకృష్ణాద్యవతారాన్ స్వీకృత్య పునఃధర్మస్థాపనం కరిష్యతి. ఏషః భగవతః స్వభావః.

మాయింట్లో ధాన్యమును వేఁగించుచున్నారు. మాయింట్లో ఎల్లుండి పెండ్లి జరుగును కాబట్టి పేలాలు కావలయును. మీకు ప్రతిసంవత్సరము(ఎన్ని పుట్లధాన్యము=కతిధాన్యఖార్యః కియత్ఖారిపరిమితధాన్యం,) పండును? మాకు (రెండు పుట్లధాన్యము=ఖారీద్వయమితధాన్యం,) పండును. మొన్న మీ బావమఱదికి జ్వరమువచ్చినదిగా, యెవఁడు కుదిర్చినాఁడు? బలిద్ధాచార్యుఁడు కుదిర్చినాఁడు. అతనికి వైద్యశాస్త్రమునందు ప్రవేశమున్నదా? ఉన్నదనియే చెప్పుచున్నారు. అతఁడెవని యొద్ద వైద్యశాస్త్రమును చదివినాఁడు? (అశ్వినీదేవతలయొద్ద=దస్రసమీపే) చదివినానని చెప్పును. అశ్వినీదేవత లెందఱు, వారెక్కడనున్నారు? వారిద్దరు. వారు స్వర్గమునం దున్నారఁట. అయినచో ఇతఁడు భూలోకమందు ఉన్నాఁడుగదా. స్వర్గమునందున్న అశ్వినీదేవతలయొద్ద ఎట్లు శాస్త్రమును చదివినాఁడు? వారు అతనికి ప్రతిదినమును స్వప్నమునందు పాఠమును, (చెప్పుచుండెడివారఁట=వదంతో ఆస్తాంకిల.) బాగుగనే యున్నది. ఇతఁడెచ్చటనైన రోగమును కుదిర్చెనా? కుదిర్చినాఁడో లేదో నాకు తెలియదుకాని, (వీలున్నంతవఱకు=యథావకాశం,) తనయొద్దకు వచ్చిన ప్రతివానిని తన గురువుగారి యొద్దకే పంపించును. నీమాటలు చిత్రముగానున్నవే. ఇప్పుడు మీ బావమఱది స్థితి యెట్లున్నది? నలుగురితోపాటే=చతుర్భిస్సమమేవ) ఉన్నది. నీమాటలకర్థము తెలియదుగాని ఇప్పుడు మీ బావమఱది యెక్కడనున్నాఁడు? [ఇంకను ఏమి చెప్పవ

నయ్యా=ఇతోపి కింవదేయం భోః] (తెలిగించి చెప్పవలెనా యేమిటి=అంధీకృత్య వక్తవ్యం కిం,) అయితే చెప్పుతాను విను. మాబావమఱది అశ్వినీదేవతలయొద్ద, (మందు పుచ్చుకొనుచున్నాఁడు=ఔషధం సేవతే.) [అయ్యో, చచ్చినాఁడా ఏమిటయ్యా?=బత కాలమకరోత్కిం భోః] లేదు లేదు=నహినహి. వాఁడు కాలముచేయలేదు. బలిద్ధాచార్యుఁడే మాబావమఱఁదిని, [కాలముచేయించినాఁడు=కాలమకారయత్.] ఇపుడు స్వర్గములో నున్నాఁడు.

పంచాశీతితమః పాఠః=ఎనుబదియైదవపాఠము.

(భూ) ధాతువు = అగుట లేక ఉండుట - పరస్మైపది.

వర్తమానకాలము

	ఏ	ద్వి	బ
ప్ర-	భవతి-	భవతః-	భవంతి-
మ-	భవసి-	భవథః-	భవథ-
ఉ-	భవామి-	భవావః-	భవామః

భూత

ప్ర-	అభవత్ -	అభవతాం-	అభవన్
మ-	అభవః-	అభవతం-	అభవత-
ఉ-	అభవం-	అభవావ-	అభవామ

ఆశీరాది.

ప్ర-	భవతు-	భవతాం-	భవంతు
మ-	భవ-	భవతం-	భవత
ఉ-	భవాని-	భవావ-	భవామ

విధ్యాది.

ప్ర- భవేత్-	భవేతాం-	భవేయుః
మ- భవేః	భవేతం-	భవేత-
ఉ- భవేయం	భవేవ-	భవేమ-

భవిష్యత్.

ప్ర- భవిష్యతి-	భవిష్యతః	భవిష్యంతి
మ- భవిష్యసి-	భవిష్యథః-	భవిష్యథ-
ఉ- భవిష్యామి-	భవిష్యావః-	భవిష్యామః-

క్రియాఽనిష్పత్తి.

ప్ర- అభవిష్యత్-	అభవిష్యతాం-	అభవిష్యన్
మ- అభవిష్యః-	అభవిష్యతం-	అభవిష్యత
ఉ- అభవిష్యం-	అభవిష్యావ-	అభవిష్యామ

వంద్ = నమస్కరించుట, ఆత్మనేపది.

వర్తమాన కాలము

ప్ర- వందతే-	వందేతే-	వందంతే
మ- వందసే	వందేథే-	వందధ్వే
ఉ- వందే-	వందావహే-	వందామహే

భూత

ప్ర- అవందత-	అవందేతాం-	అవందంత
మ- అవందథాః	అవందేథాం	అవందధ్వం
ఉ- అవందే-	అవందావహి	అవందామహి

ఆశీరాది

ప్ర-	వందతాం-	వందేతాం-	వందంతాం
మ-	వందస్వ-	వందేథాం-	వందధ్వం
ఉ-	వందై-	వందావహై-	వందామహై

విధ్యాది.

ప్ర-	వందేత-	వందేయాతాం-	వందేరన్
మ-	వందేథాః	వందేయాథాం	వందేధ్వం
ఉ-	వందేయ-	వందేవహి-	వందేమహి

భవిష్యత్.

ప్ర-	వందిష్యతే-	వందిష్యేతే-	వందిష్యంతే
మ-	వందిష్యసే-	వందిష్యేథే-	వందిష్యధ్వే
ఉ-	వందిష్యే-	వందిష్యావహే-	వందిష్యామహే

క్రియాఽతిపత్తి

ప్ర-	అవందిష్యత-	అవందిష్యేతాం-	అవందిష్యంత
మ-	అవందిష్యథాః	అవందిష్యేథాం	అవందిష్యధ్వం
ఉ-	అవందిష్యే-	అవందిష్యావహి-	అవందిష్యామహి-

ప్రథమసంఘధాతువులలోఁ బ్రాయశః పరస్మైపదులన్నియు, భవతి, అనుదానివలెను, ఆత్మనేపదులన్నియు, వందతే అనుదానివలెను చెప్పుకొనఁబడవలయును. అస్, కృ, అను క్రియలు ద్వితీయసంఘములో చేరినవి గాన వానిరూపములు క్రింద వ్రాయఁబడును.

అస్, పరస్మైపది = ఉండుట, అగుట

వర్త.	భూత.
ప్ర- అస్తి- స్తః- సంతి	ఆసీత్- ఆస్తాం- ఆసన్
మ- అసి- స్థః- స్థ	ఆసీః- ఆస్తం- ఆస్త
ఉ- అస్మి- స్వః- స్మః	ఆసం- ఆస్వ- ఆస్మ
ఆశీరాది.	**విధ్యాది**
అస్తు- స్తాం- సంతు	స్యాత్- స్యాతాం- స్యుః
ఏధి- స్తం- స్త	స్యాః- స్యాతం- స్యాత
అసాని-అసావ-అసామ	స్యాం- స్యావ- స్యామ

అస్, ధాతువునకు, భవిష్యత్తు, (క్రియాతిపన్న) ప్రా ఈ రెండును భూధాతువుయొక్క రూపములే- ఉ॥ భవిష్యతి భవిష్యతః-భవిష్యంతి; అభవిష్యత్ - అభవిష్యతాం - అభవిష్యన్ - తక్కిన రెండు పురుషములును ఇటులే.

కృ, ఉభయపది = చేయుట.

(పరస్మై) వర్తమానము

కరోతి	కురుతః	కుర్వంతి
కరోషి.	కురుథః-	కురుథ
కరోమి	కుర్వః-	కుర్మః

భూతము.

అకరోత్.	అకురుతాం	అకుర్వన్
అకరోః-	అకురుతం.	అకురుత
అకరవం.	అకుర్వ-	అకుర్మ

ఆశీరాది.

కరోతు-	కురుతాం	కుర్వంతు
కురు-	కురుతం-	కురుత
కరవాణి.	కరవావ-	కరవామ

విధ్యాది.

కుర్యాత్-	కుర్యాతాం-	కుర్యుః
కుర్యాః-	కుర్యాతం-	కుర్యాత
కుర్యాం	కుర్యావ	కుర్యామ
	భవిష్యత్-	కరిష్యతి...

(క్రియాఽనిష్పత్తి- అకరిష్యత్
భవిష్యతి- అభవిష్యత్ ,, ని తి

(ఆత్మనే) వర్తమానము

కురుతే	కుర్వాతే-	కుర్వతే
కురుషే-	కుర్వాథే-	కురుధ్వే
కుర్వే	కుర్వహే	కుర్మహే

భూతము

అకురుత-	అకుర్వాతాం	అకుర్వత
అకురుథాః-	అకుర్వాథాం-	అకురుధ్వం
అకుర్వి-	అకుర్వహి-	అకుర్మహి

ఆశీరాది.

కురుతాం-	కుర్వాతాం	కుర్వతాం
కురుష్వ-	కుర్వాథాం	కురుధ్వం
కరవై-	కరవావహై-	కరవామహై

విధ్యాది.

కుర్వీత.	కుర్వీయాతాం.	కుర్వీరన్
కుర్వీథాః.	కుర్వీయాథాం.	కుర్వీధ్వం
కుర్వీయ.	కుర్వీవహి.	కుర్వీమహి
	భవిష్యత్.	కరిష్యతే ...
	క్రియాఽతిపత్తిః.	అకరిష్యత ...

వంచిష్యతే. అవంచిష్యత, ఇతి

యదా రామలక్ష్మణౌ (ద్వాదశహాయనౌ = పన్నెండేండ్లవారు) ఆస్తాం తదా దశరథః రాజ్యభారం సమ్యగపి శ్రీరామే కదా స్థాపయేయం, కదా వా ఏతయోః వివాహః భవిష్యతీతి విచారయుక్త ఆసీత్. ఏతదంతరే విశ్వామిత్రో నామ కశ్చన మహర్షిః అయోధ్యాం ఆగత్య స్వార్థం దశరథం [ద్రష్టుం రామసఖా = మొదటచెప్పినవారిని] రాజమందిర ద్వారస్థితాన్ భృత్యాన్ ప్రతి ఏవమవదత్.

"భోః, భోః భృత్యాః భవత్స్వామినం విశ్వామిత్రః ఆగత్య బహిస్తిష్ఠతీతి సత్వరం విజ్ఞాపయత" ఇతి. తతః ఏకః ద్వారపాలకః రాజసభాం ప్రవిశ్య భూపాలకస్య (పురతః=ఎదుట) దండవత్ = కఱ్ఱవలె, పతిత్వా ఉత్థాయ భోః రాజాధిరాజమహారాజ దశరథభూనాయక! కశ్చన మహామునిః విశ్వామిత్రనామధేయః ఆగత్య అస్మద్బహిర్ద్వారే తిష్ఠతీతి వ్యజ్ఞాపయత్. రాజా తత్క్షణమేవ సింహాసనాత్ ఉత్థాయ విశ్వామిత్రాభిముఖం గత్వా తస్య పాదధూళిం స్వమస్తకే ధృత్వా స్వభార్యయా కౌసల్యయా శుద్ధోదకమానాయ్య మహర్షేః పాదౌ ప్రక్షాళ్య పాదోదకం

శిరసి ధృత్వా విశ్వామిత్రస్య హస్తం స్వహస్తేన గృహీత్వా తం మహామునిం శనైస్స్వభ్యంతరమానీయ సింహాసనే ఉపావేశయత్. తతః ఆగతం మునిం దశరథః సంతోషయిత్వా ఆగతాయ మునయే అర్ఘ్యపాద్యాదిభిః యథావిధి పూజాం సమర్ప్య మహర్షే అద్య ఖలు మమ జన్మ సఫలమాసీత్, వయం సర్వథా ధన్యాః, అస్మత్పితృదేవాః స్వర్గస్థాః ఆసన్, అస్మాకం వంశః అతీవ పవిత్రః ఆసీత్. (శ్రీమతాం=ఏలినవారియొక్క), ఆగమనకారణం కిం నామ భవేత్ శీఘ్రమాజ్ఞాపయత; యుష్మద్రాజ్యభాగ్యమునయః ప్రాణిమృగాదిబాధారహితాః సంతి ఖలు, యుష్మాకం స్నాన సంధ్యాద్యనుష్ఠానాని (నిర్విఘ్నం=విఘ్నము లేకుండ,) వర్తంతి ఖలు, శిష్యైః పోషితాః [హరిణకిశోరాః = లేడిపిల్లలు] యుష్మాకం ఉత్సంగేషు ఉపవిశ్య యుష్మాకం చిబుకాగ్రాణి లిహంతః=నాకుచు, యుష్మాన్ సంతోషయంతి ఖలు. ఏతత్ రాజ్యం సర్వమపి యుష్మదీయం, వయం సర్వేపి యుష్మదీయాః, త్వయా సందేహః న కర్తవ్యః; శీఘ్రం యుష్మత్కార్యం వదత; తత్క్షణమేవ సాధయిష్యామి ఇతి బహుధా ప్రార్థయత్. అనంతరం విశ్వామిత్రః మహాసంతోషేణ హే రాజన్ త్వం సత్యవాక్యః భవ. త్వత్కృపయా సర్వథా అస్మాకం క్షేమః ఏవ, న కించిదపి అశుభం వర్తతే. కింతు ఇదానీం ఏకం యజ్ఞం కర్తుకామః అస్మి. మారీచ సుబాహునామధేయౌ ద్వౌ రాక్షసౌ మమ యజ్ఞం నాశయంతౌ విఘ్నం కురుతః. తౌ రాక్షసౌ మారయిత్వా యజ్ఞసంరక్షణం కర్తుం తవ పుత్రౌ రామలక్ష్మణౌ ఏవ సమర్థౌ. తస్మాత్కారణాత్ తౌ ద్వౌ మయా

పాకం ప్రేషయ ఇత్యపృచ్ఛత్. ఏతద్వాక్యాని శ్రుత్వా దశరథః అమూర్ఛత్. కుత ఇతి చేత్, రామే దశరథస్య అతీవ ప్రీతిః. కించిత్కాలానంతరం దశరథః ఏవ మవదత్.

ఓ మహానుభావా! రామలక్ష్మణులు పసివాండ్రు, వారికి యుద్ధమునందు శక్తిలేదు. కావున రాక్షసులతో యుద్ధము చేయఁజాలరు. నేను మీ వెంట వచ్చి రాక్షసులను జంపి మీ యజ్ఞమును గాపాడెదను. రామలక్ష్మణులను బంపఁజాలను, అనియెను. ఓరాజా! నీవు మొదటనే [నేకోరినకార్యమును= మదపేక్షితకార్యం] చేయుదుననియు, సందేహము లేదనియు ప్రతిజ్ఞ చేసి యిప్పుడు మరల నసత్యమాడుచుంటివా? ఇది నీకు తగదు, నీకిరాజ్యము చేయుట కలవికాదు. రామలక్ష్మణులే చేయగలరు. రామలక్ష్మణులయొక్క శక్తిని నీవేమి యెఱుఁగుదువు? నేనెఱుఁగుదును. వశిష్ఠాది మహామునులు తెలియఁగలరు. రాముఁడు మనుష్యమాత్రుఁడని [యెంచకుము=మా చింతయ] రాముఁడు భగవంతునియొక్క అవతారము, లక్ష్మణుఁడు శేషునియొక్క అవతారము, వారిద్దఱును భూభారమును [తొలఁగించి=అపనీయ] సజ్జనులను బాలించుటకు [అవతరించిరి=అవాతరతాం] కావున వారికెంతమాత్రమును భయము లేదు, వారిని నావెంటఁ బంపుము. నీకు సందేహమున్న యెడల మీ గురువగు వశిష్ఠు నడుగుము. ఆయన నీసందేహమును [పోఁగొట్టును=నివారయేత్] అని విశ్వామిత్రుఁడు కొంచెము కోపముతో దశరథునిగూర్చి పలికెను. పిమ్మట దశరథుఁడు [భయపడినవాఁడై=త్రస్తః] [ఏమియుఁ జెప్పఁజాలకనే=కిమపి వక్తుం అశక్తః భూత్వా]తుదకు

వశిష్ఠుని యొద్దకుఁ బోయి తనరాకను వసిష్ఠునకుఁ దెలుపవే. అనుమతి యొసఁగి శిష్యుఁడతని రప్పించెను. శిష్యులు వశిష్ఠుఁడు వచ్చిన రాజును జూచి, ఏమి రాజా! చింతాక్రాంతుని వలెఁ కనంబడుచున్నావని యడిగెను. తరువాత రాజిట్లనియె. ఓవశిష్ఠా రాక్షసులచే బాధలను బడకుండ రాముని విశ్వామిత్రుఁడు నన్ను అడుగుచున్నాఁడు, నేను బంపజాలనని యంటిని, ఆ మాటను విని విశ్వామిత్రుఁడు ఇంచుక కోపగించెను. అటుతరువాత నే (నేమి చేయుటకుం దోచనివాఁడ నగుచు = కింకర్తవ్యతా మూఢస్సన్) నీ యొద్దకు వచ్చితిని అని చెప్పెను. అప్పుడు వశిష్ఠుఁడు యోచించెను. ఇట్లు, ఓ రాజా! నీవు సందేహపడవద్దు= నీవు సందియంబు వలదు] నీ యిద్దరు కొడుకులను అతనితోఁ బంపుము. మీకందఱకును క్షేమము గలుగఁగలదనెను.

షడశీతితమః పాఠః = ఎనుబదియాఱవ పాఠము.

కృకవాకుః=కోడిపుంజు
కృకం=ముచ్చిలిగుంటమీఁది బుడిపె
కృకాటికా=ముచ్చిలిగుంట
కంజారః=తప్పెట
కంఠకారికా=వాకుడు
కతకః=చిల్లచెట్టు
కందుకః=బంతి
కనీనికా=నల్లగ్రుడ్డు
కపిశీర్షకం=బురుజు

జానన్=ఎఱుఁగుచున్న
లినన్=అంటుకొనుచున్న
లునన్=కోయుచున్న
పునన్=పవిత్రము చేయుచున్న
వృణన్=వరించుచున్న
గృధ్నన్=కోరుచున్న
కుష్ణాతి=పిండుచున్నాఁడు
కుష్ణన్=పిండుచున్న
కుషిత్వా=పిండి [యున్నాఁడు
మృద్నాతి=పొడి చేయును

కంబళా=పెన్నెరు
క్రయికః=కొనెడువాడు
కరండకః=తాంబూలపుబీడి
కుల్మాషః=గుగ్గిళ్ళు
మృద్నన్=పొడిచేయుచున్న
మృదిత్వా=పొడిచేసి
మర్దితుం=పొడచేయుటకు
సునోతి=రసముపిండుచున్నాడు

[నకారముపొల్లు చివరగల పైశబ్దములన్నియును, వెనుక వ్రాసిన గచ్ఛత్ శబ్దమువలె, తకారాంతములగు వర్తమానార్థక విశేషణములు]

బలిద్ధాచార్యః ఏకం అశ్వం అక్రీణాత్. ప్రతిదినం ప్రాతఃకాలే ఉత్థాయ దంతధావనాదికృత్యాని నిర్వర్త్య క్రయచారకం గృహీత్వా అశ్వశాలాః సమీపం గత్వా యావత్పర్యంతం అశ్వః క్రయచారకేణ విచలితపుచ్ఛః తావత్క్షేపం కరోతి. అనంతరం తదా : త్రిఘాటికం దత్వా తదా స్నానార్థం గచ్ఛతి. ఏకదా ప్రాతేపి తథా అశ్వే = గాసశ్వ కస్యాంచిత్ రాత్రౌ కుత్రచిత్ [అపలాయిత=పారిపోయినవి] [ప్రచ్ఛన్నః=మరుగువాడు] ప్రాతరుత్థాయ బలిద్ధః అశ్వం [మార్గయితుం=వెదకుటకు] అగచ్ఛత్. సర్వప్రదేశేషు [భ్రామం భ్రామం=తిరిగితిరిగి] భ్రాంత్వా అంతతః ఏకస్మిన్ కాసారవరణే తం అపశ్యత్. తత్రైవ గ్రామస్య ఆణకాష్టకపరిమితం పణం దత్వా అశ్వం మోచయిత్వా గృహం సమనయత్. దినచతుష్టయానంతరం బలిద్ధస్య ద్వితీయపుత్రః భైరవాచార్యః ఏకమశ్వం బంధనాత్ మోచయిత్వా తమారుహ్య కుత్రచిత్ ప్రయాణమకరోత్. ద్వితీయాశ్వస్య కృకాటికాయాం ఏకః వ్రణః ఉద్భూయ కృత్స్నం సర్వమప్యఖాదత్. ఏకః వైద్యః

అగత్య సమూలాం కంటకారికాం కంబూకాకండంచ సమ్యక్ అవహత్య=దంచి, వ్రణే బధానేతి బళిద్ధాచార్యాయ అవదత్. సోఽపి తథైవాకరోత్. కింతు చికిత్సా నిరర్థకాసీత్. అశ్వః కాల మకరోత్. అబ్రహ్మణ్యం. సః వైద్యః, కః ఇతి మన్యసే? అస్మాత్ కాలకాయ యః ఔషధ మయచ్ఛత్ సఏవ. తస్మా దేవ తథాఽభవత్. బళిద్ధాచార్యః తస్య వైద్యస్య హస్త లాఘవం జానన్ అపి తథా కిమర్థమకరోద్వా. మాసానంతరం ద్వితీయాశ్వం (చర్మావశిష్టం=తోలు మిగిలినదానిని) కృత్వా వైరవః గృహమానయత్ బళిద్ధః ప్రత్యహం మానికాద్వయ మితాన్ చణకకుల్మాషాన్ తస్మై అశ్వాయ యచ్ఛన్ [మాసద్వయేన=రెండు నెలలలో] అశ్వం పునరపి అబలయత్. చట్రిం అశ్వస్య వామనేత్రకనీనికాయాం కంటకః అలగత్. తదర్థం చికిత్సా కృతా. తయా చికిత్సయా వామనేత్రబాధా న శాంతా (బాధంఖలు=సరేగదా) దక్షిణనేత్రమపి నష్ట మాసీత్. (ఏవంచ=ఇంతకు) ఇదానీం బళిద్ధాచార్యస్య అశ్వః సర్వథా అంధః ఆసీత్, తథాపి మానికాద్వయమిత చణక కుల్మాషభక్షణే తావత్ ఈషదపి లోపః నాస్తి. ఆశ్చర్య మాశ్చర్యం మనుష్యాః కింకర్తుంశక్తాః? దైవానుకూల్యాభావే సర్వమ వ్యర్థమేవ భవిష్యతి.

పిమ్మట బళిద్ధాచార్యులు గుఱ్ఱమును అమ్ముటకు ప్రయత్నము చేసెనుగాని ఒక్కఁడును కొనెడువాఁడు కనఁబడలేదు. బళిద్ధాచార్యుని కొడుకు యోగ్యుడేనా? యోగ్యుడే కాని, ఆ యోగ్యశబ్దమునకు ముందు అకారమున్నది. వాని ప్రవర్తన

యెటువంటివాఁడయ్యా ? చెప్పెదను వినుము. వానికి ప్రతిరోజును తమలపాకుల బీడీలనిమిత్తం కనీసము=అర్ధపణం, రెండణాలయి నను కావలయును=అపేక్షితం. పొగాకు, సరేసరి=బాఢమేవ బాఢం. చుట్టలువగైరాలక్రింద=ధూమపానాదినిమిత్తం, రెండ ణాలకు తక్కువకాదు. ఇంతేకాను చదువేమయిన ఉన్నదా ? చదువుటకు వానికి వీలేలేదు. ఏలయనఁగా వాఁడు ఈ మధ్య, కోటబురుజుమీఁద నెక్కి=కోట్టకపిశీర్షకం ఆరుహ్య, బంతి ఆడుచు=కందుకేన ఖేలన్, అక్కడనుండి క్రిందపడెను. అప్పుడు చేయి కొంచెము నొప్పిపెట్టినదఁట= అకోలబత్కీల. అప్పటి నుండియు, తండ్రి స్కూలునకు పోవద్దన్నాఁడు. చేతి నేమి చేసిరి ? తవుడు, వేఁగించి=భృష్ట్వా, అయిదారురోజులవఱకు= పంచషదినపర్యంతం, కట్టినారు. దానితో చేయి కుదిరనది= అగద్యత. అయితే తండ్రి వాని నెందుకు బడికి పంపఁడు ? ఇంగ్లీషుబళ్ళలో చదువు తక్కువ, ఆట లెక్కువ, అఁట. అందు చేత, మాన్పించినాఁడు=వ్యరమయత్. వానికి పెండ్లిచేసి నాఁడా ! ఎట్లో ఒకట్లు మొన్నవైశాఖమాసములో ఒకపిల్లను తెచ్చి, ముడిపెట్టినాఁడు=అబధ్నాత్. అల్లునకు = జామాతుః, ఏమయినను కట్నము=శుల్కం, ఇచ్చినారా ? కట్నములాగేయు న్నది=శుల్కమివైవాస్తి, ఆపిల్లతగాదాలలోనున్నదఁట=వివాద స్థా కిల. ఆదేమిటి? ఆపిల్ల నిదివఱకు మేనమామయెత్తికొనిపోయి పెండ్లిచేసికొన్నాఁడట, పిమ్మట పిల్లతండ్రి దానితాడు తెంపి యింట్లోనుంచుకొన్నాఁడట, వాఁడు వ్యాజ్యము వేసినాఁడట,

ఆచార్యశిష్యులను తొలుత పిల్లలచే తనభియోగ సంబంధము కనాన్త కల. ఈసమాచారమంతయు భైరవప్రసిక పండ్లి అరుంధతి చెప్పినది. ఇప్పుడు బలిద్వారాచార్యులు ఉన్నారు ... లచేత చెంబుత్తుకొనుచున్నాడు పలుపతి కల.

షడశీతితమః పాఠః — అన్నంత విధేయపాఠము.

అన్, అంతములనియు, ఇన్, అంతములనియు, నకారాంత ప్రాతిపదికములు రెండు విధములు. ఉదా: మహిమన్, శబ్దము అన్నంత ప్రాతిపదికము; గుణిన్ శబ్దము ఇన్నంత ప్రాతిపదికము. అన్, అన్నంత ప్రాతిపదికములు మరల రెండువిధములు ఏకహల్పూర్వక అన్నంతములనియు, సంయోగపూర్వక అన్నంతములనియు. ఉదా:- 'మహిమన్' ఇది ఏకహల్పూర్వక అన్నంతము. ఏలయనగా, మహిమన్ అనుదానిలోని అన్, అను దానిని విడదీసినప్పుడు, మహిమ్+అన్ అని ఉండును. దీనిలో అన్ అనుదానికి పూర్వమందు అనగా ముందు మకారమనెడి యొక్క హల్లే యున్నదిగాన 'మహిమన్' అనునది ఏకహల్పూర్వక అన్నంతమైనది. ఇక 'ఆత్మన్' అనునది సంయోగపూర్వక అన్నంతము. ఏలయన. 'ఆత్మన్' అనుదానిలోని 'అన్' అనుదానిని విడదీసినచో, ఆత్ మ్+అన్ అనియుండును. దీనిలో 'అన్' అనుదానికి ముందు తకార మకారము లనెడు రెండు హల్లు లున్నవి. కావున 'ఆత్మన్' అనునది సంయోగపూర్వక అన్నంత మయినది. సంయోగ మనగా అచ్చు చేరని హల్లులగుంపు.

నకారాంతములకు హలాదిప్రత్యయములు పరమగుచో
నకారము లోపించును.

మహిమన్ శబ్దము నకారాంతము, పుంలింగము-గొప్పతనము.

ప్ర - మహిమా - మహిమానౌ - మహిమానః

ద్వి - మహిమానం - మహిమానౌ - మహిమ్నః

తృ - మహిమ్నా - మహిమభ్యాం - మహిమభిః

చ - మహిమ్నే - మహిమభ్యాం - మహిమభ్యః

ప - మహిమ్నః - మహిమభ్యాం - మహిమభ్యః

ష - మహిమ్నః - మహిమ్నోః - మహిమ్నాం

స. { మహిమ్ని / మహిమని } — మహిమ్నోః - మహిమసు

సం - హేమహిమన్ హేమహిమానౌ - హేమహిమానః

ఆత్మన్ శబ్దము నకారాంతము-పుంలింగము-జీవుడు లేక తాను.

ఆత్మా - ఆత్మానౌ - ఆత్మనః
ఆత్మానం - ఆత్మానౌ - ఆత్మనః
ఆత్మనా - ఆత్మభ్యాం - ఆత్మభిః
ఆత్మనే - ఆత్మభ్యాం - ఆత్మభ్యః
ఆత్మనః - ఆత్మభ్యాం - ఆత్మభ్యః
ఆత్మనః - ఆత్మనోః - ఆత్మనాం
ఆత్మని - ఆత్మనోః - ఆత్మసు
హేఆత్మన్ - హేఆత్మానౌ - హేఆత్మానః

[ఏకహల్పూర్వక అన్నంతములు మహిమన్ శబ్దము

వలెను, వకార సకారాంత సంయోగపూర్వక అన్నంతములు ఆత్మన్ శబ్దమువలెను చెప్పికొనవలయును]

అనంతరం దశరథః విశ్వామిత్రసమీప మాగత్య "హే భగవన్ విశ్వామిత్ర ! ప్రథమతః తవ మనోరథం పూరయిష్యామీతి ప్రతిజ్ఞాం కృత్వా రామలక్ష్మణయోః శక్తిం అజ్ఞాత్వా అంతతః తవపురతః అసత్యసంభాషణ మకరవం; మమాపరాధం క్షమస్వ; ఇదానీం రామస్త్వయా త్వరమాణశ్చేతి వశిష్ఠః మహాత్మా మూపాదిశత్. రామలక్ష్మణవిషయే మమ భయం నాస్తి. త్వయా సహ ఉభౌ మమపుత్రౌ ప్రేషయామి; మాం అనుగృహాణ" ఇతి బహుధా సంప్రార్థ్య రామలక్ష్మణౌ మునిహస్తే సమార్పయత్. విశ్వామిత్రః పరమానందభరితస్సన్ దశరథ మహారాజం ఆశాస్య = ఆశీర్వదించి, బాలకాభ్యాం సహ ప్రాయాత్. తస్మిన్ దినే క్రోశషట్కపరిమితం మార్గం గత్వా బహువిధ ఫలపుష్పవృక్షమండితే గంగాతీరస్థితే ఏకస్మిన్ వన ప్రదేశే ప్రథమావసథం = మొదటి మజిలీని, అకుర్వన్. తత్ర యథావిధి అనుష్ఠానాదికం నిర్వర్త్య కందమూలఫలాది వివిధాహారైః తృప్తాస్సంతః తద్దివసశేషం తత్రైవ, న్యవసన్ = నివసించిరి. పునరపి సాయంకాలే సర్వేపి సంధ్యాకృత్యాని నిర్వర్త్య సుఖేన ఉపావిశన్. తస్మిన్ సమయే తత్రతత్ర సన్నిహితాశ్రమేషు స్థితాః మహర్షయః రామలక్ష్మణౌ ద్రష్టుకామాస్సంతః ఆగత్య అర్ధరాత్రిపర్యంతం రామలక్ష్మణాభ్యాం విశ్వామిత్రేణచ సహ విచిత్రాభిః కథాభిః కాల మయాపయన్ = కడపిరి. తతః రామలక్ష్మణౌ అతిమృదుషు నిర్మలేషు శీతలేషు మత్కు-

నాది బాధారహితేషు దైవకల్పితేషు బాలతృణశయనేషు యథేచ్ఛం నిద్రాసుఖ మన్వభవతాం. శ్రీరామ ప్రభావజ్ఞః= శ్రీరామ ప్రభావము నెఱిఁగిన, విశ్వామిత్రశ్చ తయోః అనతి దూరే ఏకస్మిన్ దర్భశయనే, అశేత = శయనించెను. పున ర్విశ్వామిత్రః చతుర్థయామే ప్రబుధ్య = మేల్కాంచి, శ్రీరామ ప్రబోధపర్యంతం హృదయే పరమాత్మానం ధ్యాయామీతి నిశ్చిత్య=నిశ్చయించుకొని, శ్రీరామస్య నిద్రాభంగః యథా నభవతి తథా నేత్రే నిమీల్య పరమాత్మానం హృదయే ధ్యాయన్ దర్భశయనే ఉపావిశత్. రామలక్ష్మణౌతు గాఢ నిద్రాం అనుభవంతౌ అరుణోదయావధి = అరుణోదయము వఱకు, న ప్రాబుధ్యేతాం. ఏతదంతరే పరమాత్మానం ధ్యాయతః విశ్వామిత్రస్య హృదయే శ్రీరామచంద్రస్వరూప మేవ గోచర మాసీత్. తదా విశ్వామిత్రః నేత్రే ఉన్మీల్య పురత శ్శయానం నిద్రాణం=నిద్రించుచున్న, రామచంద్రం ఆలోక్య = దృష్ట్వా, రామస్య నిద్రాసమయశోభాం బహుధా వర్ణయన్ తం ప్రాబోధయత్ = మేలుకొలిపెను.

పిమ్మట వారిద్దరును మేల్కాంచి దంతధావనాదికృత్యములను దీర్చికొని గంగయందు స్నానమొనర్చి సంధ్యావందనాది విధులను నెరవేర్చికొని, విశ్వామిత్రునితోఁగూడ, ప్రయాణమయిరి = ప్రాయాతాం. మార్గమధ్యమున నున్న అనేకవిచిత్రములను చూచుచు, రామలక్ష్మణులు, అచ్చటి = తత్రత్య, చరిత్రాంశములను గూర్చి విశ్వామిత్రుని అడుగుచు, ఆయన చెప్పెడు వృత్తాంతములను=తేన కథ్యమానాన్ వృత్తాంతాన్,

విని, సంతోషించుచు సంతుష్యంతో, కొంతసేపుండి = ఉషిత్వా యథాసుఖం, వెళ్ళి అక్కడ మకాంచేసిరి. మన ఆశ్రమములను పవిత్రము చేయుచున్న వీరిద్దరును ఎవరైయుందురు ? = కౌ నుభవేతాం, అని తెలిసికొనుటకు రామలక్ష్మణుల యొద్దకు చాలమంది ఋషులు వచ్చిరి. వచ్చినఋషులను నమస్కరించి = నత్వా, రాముడు కుశలము నడిగెను. ఋషులు రామునకు జవాబు చెప్పి విశ్వామిత్రునివల్ల రామునియొక్క మహిమను తెలిసికొని, మంచి మామిడిపండ్లను తెచ్చి విందు అశనమును రామలక్ష్మణులకు సమర్పించిరి = సమార్పయన్.

(ధాతుమూలమునకు 'యమాన' చేర్చినచో, బడుచున్న అని యర్థము)

అంతట రామలక్ష్మణులు అశనమును భుజించి = భుక్త్వా మిగుల సంతసించిరి. కొందఱు ఋషులు పూలతో మాలలను కూర్చుచు = గ్రథ్నంతః, రామునియొక్కయు లక్ష్మణునియొక్కయు కంఠము నందు వేసిరి. ఇట్లు రామలక్ష్మణులు మార్గమునందు అనేకులగు తపోధనులచేత పూజింపబడుచు = పూజ్ + యమానౌ = పూజ్యమానౌ, విశ్వామిత్రునితోగూడ నడచుచు, చివరకు విశ్వామిత్రునియొక్క సిద్ధాశ్రమమును ప్రవేశించిరి=ప్రావిశతాం. అప్పుడు సిద్ధాశ్రమమున నున్న వారందఱును రామలక్ష్మణులకు ఎదురుగావచ్చి అర్ఘ్యపాద్యాదులచేత వారిని పూజించి మంచి పూలతీగెలచేత, అలంకరింపబడిన = అలంకృతే, ఒక ఆశ్రమమునందు, ప్రవేశపెట్టిరి = ప్రావేశయన్. అపుడు విశ్వామిత్రుడు రామలక్ష్మణులను పిలిచి ఓ రామలక్ష్మణులారా! ఇదియే నాయాశ్రమము. దీనిపేరు సిద్ధాశ్రమము.

పూర్వము వామనుడు ఇక్కడనే తపస్సుచేసి = తపఃకృత్వా, సిద్ధిని పొందెనని చెప్పెను.

అష్టాశీతితమః పాఠః = ఎనుబదియెనిమిదవ పాఠము.

గుణిన్ శబ్దము నకారాంతము, పుంలింగము = గుణములు కలవాడు.

గుణీ - గుణినౌ - గుణినః	గుణినః - గుణిభ్యాం - గుణిభ్యః
గుణినం - గుణినౌ - గుణినః	గుణినః - గుణినోః - గుణినాం
గుణినా - గుణిభ్యాం - గుణిభిః	గుణిని - గుణినోః - గుణిషు
గుణినే - గుణిభ్యాం - గుణిభ్యః	హే గుణిన్ - హే గుణినౌ - హే గుణినః

ఇన్నంత ప్రాతిపదికములన్నియు గుణిన్ శబ్దమువలెనే యుండును.

రాజన్ శబ్దము నకారాంతము, పుంలింగము = రాజు.

రాజా - రాజానౌ - రాజానః	రాజ్ఞః - రాజ్ఞోః - రాజ్ఞాం
రాజానం - రాజానౌ - రాజ్ఞః	రాజ్ఞి, రాజని } రాజ్ఞోః - రాజసు
రాజ్ఞా - రాజభ్యాం - రాజభిః	హే రాజన్ - హే రాజానౌ - హే రాజానః
ఇందులో మధ్య సంస్కృత మెందుకు, తెలుఁగుతోనే చెప్పరాదూ, నేను పండితుఁడను కానంటివిగా మీరు మొన్న, అందుచేత కొంచెము నాస్వయంప్రకటన చేయుచున్నాను. అబ్బో! (నీకు, పాండిత్యము లేకపోవటమేమి=తవ పాండిత్యా భావః కుతః)? నీ పాండిత్యము అందఱూ ఎఱిఁగినదే. ఏమం డోయి! మళ్ళీ శ్లేష్మవాక్యములను, (తగిలించినావే! =అలగయతి ఏవ!) తాతాచార్యులూ! మొన్న, అప్పంభొట్లు (గాఁబట్టి= ఆగత ఇతి) నిన్నువదలిపెట్టినానుగాని, లేకుంటే, (నొకయాట ఆడించి వదిలేవాడనే=ఖేలన మేకం ఖేలయిత్వా అత్యక్ష్యమేవ!) నా సంగతి నెఱుఁగవు కాఁబోలు. నీసంగతి నెఱుఁగుదును లేగాని నీవిప్పు డెందుకు వచ్చినావురా బలిద్దుఁడా? నావాకిటిలోనుంచి అవతలకు పొమ్ము. సరే రేపు చెప్పుతా నీపని, బలిద్దుడా గిలి ద్దుడా అని చాలా, (ప్రేలుచున్నావు=జల్పసి) రేపేమి చెప్పు తావురా పాపని! సభలో నిన్ను నోరెత్తనిస్తానా! రామశబ్దము రానివెధవవు. నేను రామశబ్దమురానివాడనా, నీవు షట్ఛాస్త్ర పండితుడవా? కనుక నేనా నీకు మా సభాపతి (బహిష్కారము వేసినాడు,=త్వాం బహిష్కృతవాన్). (నీవు బహిష్కారమును తీర్చికొని సభలో అడుగుపెట్టిననాటికి చూతాము.=త్వం బహి ష్కారం నిర్వర్త్య సభాం ప్రవిశేర్యది, తదా ద్రక్ష్యామః). నానోరెత్తనిస్తావో చేయెత్తనిస్తావో. అవునవును, శ్లో! ఘటం

భింద్యాత్ పటం ఛింద్యాత్ సుగాత్రాబాహ్య గర్దభ ధ్వనిం!! అన్నట్లు నీవంటి అపండితులకు చేసుకొన్నట్లూ, తాపేత్తుట్లూ, ఈ కెండ్లే త్రోవలు. లేపా గాడిదమీదుకు కూగాసటూ, మూడపతో్రవ. నీకొకమూరు నా చేతులో కూడా ప్రాయశ్చిత్తము కావలె కాం బోలు! అయ్యో ఆచునతో మీకెందుకండీ వాగ్వాదము ? ఓసీ చేదస్తురాలా! నీపూరుగోవె, మగవాళ్ళసంగతిలో నీవెం దుకే రావటం! అయ్యా! బళిద్ధాచార్యులుగారూ! మీరు వెళ్లండి మా వారితో మీకు పోట్లాటెందుకుగాని, మీ రియూరివారు; మాయింటిఆయన గ్రామాంతరస్థులు, కాబట్టి ఎందులకు వృథా కలహాను? కాదే తిరువెంగళమ్మా! అదుగో మాయాడుదానిని కూడా యేకవచనముతోనే తిరువెంగళమ్మా అని పిలుస్తా వటా్రి! అరే తాతాచార్యా! నేను చిన్నప్పటినుండియూ దాన్ని తిరువెంగళాము అనే పిలుస్తున్నాను. పరాయిపిల్లనువలె దాన్ని చూస్తున్నాననుకొన్నావా యేమి? సొంతచిన్నదానివలె చూచుకుంటాను. నీవిప్పుడు వద్దంటే మానుకానా? అనే, నీ విక్కడనుంచి లేచిపో, లేవవేమి? ఇదుగో పోచున్నా, నాకెం దుకు, మీయిష్టం మీయిష్టం, (మీరిద్దరూ, యెంతసేపు పో ట్లాడుతారో పోట్లాడండి- కియత్కాలం కలహాయేథేవా కల హాయేథాం) నాకింట్లో చాలాపని యున్నది. తాతాచార్లూ, తలుపువేయబోవుచున్నావు, ఇంట్లో పెట్టి నన్ను చావగొట్టు తావా యేమిటి? అయ్యా, తలుపుతియ్యండీ. ఎవరువారు? నేను రాఘవరావును. ఓ - హో - హో, కరణముగారా! దయ చెయ్యండి. అరే యెనమురా అక్కడ, చాప ఇట్లా తీసికొనిరా,

కరణముగారు దయచేసినారు. ఇంట్లోవిద్యార్థు లెవరూ లేరండి, నీవే తీసికొనిరావే. ఆ, తెస్తున్నా. చా పెందుకులెండి, మీా యిల్లు గచ్చిల్లేకా! ఇదుగో చాప వచ్చినది, ఇట్లా దయచేయండి. దాసోహం. దీర్ఘాయుష్మాన్భవ; ఏమి ఈవేళ ఇలా దయచేసినారు? ఆసూర్యున్న దెవరు, భైరవభట్లు కుమారుడు. బలిద్దాచార్యులా! అవునండి నేనే బలిద్దుడను. అట్లా అనకండయ్యా, మీారు మహాపండితులు. చిత్తం సెలవు పృచ్ఛకులుంటారండీ. నే రావటము నీ కభ్యంతర మయినదా యేమి? అబ్బే లేదులేదు వస్తే మంచిది, వెళ్ళండి. తాతాచార్యులగారూ! తమతో నొకరహస్యము మాట్లాడవచ్చినాను. చిత్తము సెలవియ్యండి. ఈబలిద్దాచార్యులు మీాయింటి కెన్నాళ్లనుండి వచ్చుచున్నారు? నేను వచ్చి మూడేళ్లాయెనదిగదా, అప్పటినుండియూ వచ్చుచునే యున్నారు. అలాగా, వీడతిదుర్మార్గుడు, పోట్లాటమారివాడు, [illegible], ఇంకా అనేక దుర్మార్గములు ఉన్నవి వీని యొద్ద; కాబట్టి మీా రికమీదట మీాయింటికి రానీయవద్దండి. కరణముగారూ! మీారు నాకు ముఖ్యాప్తులు గనుక తమతో మనవి చేయుచున్నాను. వీని యోగ్యత ఇదివరకు నాకు తెలియలేదు గాని, మొన్నటితో బాగుగా తెలిసినది; నేటితో పూర్తిగా తెలిసినది. ఇప్పుడాసంగతి అంతా యెందుకుగాని, సెట్టిగారింటికి మీా కాహ్వానము వచ్చినదా? ఆ, నిన్న వచ్చి పిలిచిపోయినాడు. మంచిదే, సెట్టి చాలాసంపన్నుడు, అతినిష్ఠాపరుడు, దైవబ్రాహ్మణభక్తిగలవాడు, పండితపక్షపాతి, సదాచారసంపన్నుడు, పూర్వాచారపరాయణుడు, అతిదాత. సరేగదా, నిన్న మిమ్మును

పిలిచినతరువాత ఆయన కెట్లా తెలిసినదో తెలిసినది, మీకు బహిష్కారమనియు, [సంగులు=అసిఖుల్] మిమ్మును (పిలిపించితిననియు, = ఆజ్ఞాపావమితి] [నన్ను పిలిపించి = మాం ఆహూయ్య] నాతో చెప్పినాడు. నేనున్ను ఆశ్చర్యపడి, తాతాచార్యులగారికి బహిష్కారమని మీకెట్లు తెలిసినదని సెట్టిగారిని అడిగినాను. అంతట సెట్టిగారు, తన కేదో ఆకాశరామన్న యుత్తరము వచ్చినదనిన్ని, పిమ్మట బళ్ళిధాచార్యుని పిలిపించి, సెట్టిగారు గాంభీర్యముతో, ఈయుత్తరముసంగతి చెప్పకుండా మీ సంగతిని, [ప్రస్తావించితిని, = ప్రాస్తావిషం] అనిన్ని, అనంతరము, బళ్ళిధాచార్యులు, మీకు బహిష్కారముమాట ఊళ్లో చాలాయుండి అనుకుంటున్నారనియు, తాతాచార్యులగారు వివాహమునకు వచ్చినట్లైతే బ్రాహ్మణబృంద మంతయు లేచి వెళ్లుతుందనియు, చెప్పినాడనిన్ని, నాతో సెట్టిగారు చెప్పినారు.[అంతేకాకుండా= తావన్మాత్రేణాభావాత్] మిమ్మును పెండ్లికి రావద్దని కబురు చేయుటకుకూడా,[నిశ్చయించుకొన్నాననిఽసిర చైషమితి]నాతో చెప్పినాడు. అంతట నేను, తొందరపడవద్దందనియు, నేను మరల మీతో కలియునటుకు, ఆగండనియు, సెట్టిగారితో చెప్పి, యిప్పుడు తమదర్శనమునకు వచ్చితిని. [అరి వీడమ్మకడుపు మాడా = అసౌ పతన్మాత్రాపరం పహాతు] ఇదంతయూ ఈ బళ్ళిధాయిగాడే చేసివుంటాడుగానండి, నే నేపూర్వపాపములనూ ఎఱుగను సుమండీ కరణంగారూ! ఇపుడీవివాహమునకు సెట్టిగారు నన్ను రావద్దని చెప్పుట యెందుకూ, నేనే రాను. సత్యాసత్యములు తరువాత తేల్తవి. అన్యాయముగా సెట్టిగారి కెందుకు

నావలన చిక్కులు. కాబట్టి మీరు వెళ్ళి సెట్టిగారితో ధృఢముగా చెప్పండి - తాతాచార్యులుగారు మీయింటికి రారు; మీరు భయపడ నక్కరలేదు; మహోత్సాహము తో వివాహము జరుపుకోండి; మీ దంపతులు దీర్ఘాయుష్మంతులై, వంశాభివృద్ధిని పొంది, చిరకాలము బ్రతుకండి; తాతాచార్యుల వారివల్ల మీకేబాధలున్నా లేవని చెప్పండి.

సప్తత్రింశత్తమః పాఠః = నూటయొకటవ పాఠము.

థకారాంతః పుంలింగోవా, స్త్రీలింగోవా (అగ్నిమథ్) శబ్దః = నిప్పు చిలుకునట్టి. ప్ర. అగ్నిమత్ - అగ్నిమథౌ - అగ్నిమథః॥ ఈశబ్దము ప్రథమైకవచనమునను సప్తమీబహువచన ప్రత్యయము పరముగా నున్నపుడును (అగ్నిమత్) అని యుండును. తక్కిన హలాదిప్రత్యయములు పరముగునపుడు (అగ్నిమద్) గా మారును. నపుంసకలింగమున ప్రథమా ద్వితీయలు = అగ్నిమత్ - అగ్నిమథీ - అగ్నిమంథి॥ తక్కిన విభక్తులు పుంలింగముతోపాటే నడచును. పకారాంతస్త్రీలింగము (అప్) శబ్దము నిత్యబహువచనము. నీరు అని అర్థము. అనగా ఈ శబ్దము సమాసపదములోఁ జూదిపదముగా నుండక స్వతంత్రముగా వాడబడునపుడు, ప్రతివిభక్తిలోను, బహువచనములోనే నిల్చునుగాని, దీనికి ఏక, ద్వివచనములు లేవు. ఉ॥ ప్ర. ఆపః। ద్వి. అపః తృ. అద్భిః। చ. అద్భ్యః। పం అద్భ్యః। ష. అపాం। స. అప్సు. ఈ శబ్దముయొక్క తుదిపకారము, (సు) తప్ప తక్కిన హలాదిప్రత్యయములు పరమగుచో (ద్) గా మారును. థకారాంతః స్త్రీలింగః

(క్షుధ్) శబ్దః = ఆకలి ఈ శబ్దము ప్రథమైకవచనమునను, సప్తమ్యేకవచనము పరముగా నున్నపుడును, (క్షుత్) అని యుండును. తక్కిన హలాదిప్రత్యయములు పరముగా నున్నపుడు (క్షుద్) గా మారును. ప్ర. క్షుత్ - క్షుధౌ - క్షుధః ద్వి. క్షుధం-క్షుధౌ-క్షుధః; తృ. క్షుధా-క్షుద్భ్యాం - క్షుద్భిః; చ. క్షుధే - క్షుద్భ్యాం - క్షుద్భ్యః; పం. క్షుధః-క్షుద్భ్యాం - క్షుద్భ్యః; ష. క్షుధః- క్షుధోః- క్షుధాం; స. క్షుధి - క్షుధోః - క్షుత్సు॥ ఇట్లే వీరుధ్ = పొద; కృధ్ = కోపము. ఈధకారాంతశబ్దములు మూడున్ను, పుంలింగ స్త్రీలింగములందు (క్షుధ్) శబ్దమువలెనే నడచును. నపుంసకలింగమందు ఉ॥ ప్ర. ద్వి. అక్షుత్ - అక్షుధీ-అక్షుంధి; అవీరుత్ - అవీరుధీ - అవీరుంధి; అకృత్-అకృధీ-అకృంధి॥ తక్కినవిభక్తులు పుంలింగముతోపాటే నడచును. భకారాంతస్త్రీలింగః (కకుభ్) శబ్దః = దిక్కు. ఈశబ్దము, ప్రథమైకవచనమునను, సప్తమీబహువచనప్రత్యయము పరముగా నున్నపుడును, (కకుప్) అని యుండును. తక్కిన హలాదిప్రత్యయములు పరముగానున్నపుడు (కకుబ్) గా మారును. ఉ॥ ప్ర-కకుప్ - కకుభౌ - కకుభః; ద్వి. కకుభం-కకుభౌ-కకుభః; తృ. కకుభా-కకుబ్భ్యాం - కకుబ్భిః; చ. కకుభే - కకుబ్భ్యాం-కకుబ్భ్యః; పం. కకుభః - కకుబ్భ్యాం - కకుబ్భ్యః; ష. కకుభః - కకుభోః - కకుభాం; స. కకుభి - కకుభోః-కకుప్సు॥ పుంలింగమునకూడ నిట్లే నడచును. నపుంసకమున కుదాహరణము. ప్ర. ద్వి. = సుకకుప్ - సుకకుభీ - సుకకుంభి...తక్కినవి పుంలింగముతోపాటే.

యజ్ఞేషు శమీఖండే అశ్వత్థఖండం స్థాపయిత్వా, యే అగ్నిం మథ్నంతి, తే అగ్నిమథః ఇత్యుచ్యంతే. శరదృతౌ సర్వాః కకుభః అతినిర్మలాః దృశ్యంతే. కుత ఇతి చేత్, శ్లో॥ విశాఖాంతాని మేఘాని ప్రసూత్యంతంచ యౌవనం. ఇతి శాస్త్రేణ. సూర్యస్య మృగశిరోనక్షత్రప్రవేశే మారభ్య, వర్షారంభః భవతి. తస్మాదేవ ఆకాశే మేఘాః సంచరంతః క్రమేణ శ్రావణభాద్రపదమాసయోః సమ్యగ్వర్ధంతే. తేన కారణేన దిశస్సర్వాః మలినీభవంతి. అనంతరం ఆశ్వయుజ కార్తికమాసయోః వృష్టిః క్రమశః శామ్యతి. ప్రాయశః సూర్యస్య విశాఖానక్షత్రప్రవేశనిర్గమౌ శరదృతావేవ భవతః. శరదృతుశ్చ ఆశ్వయుజ కార్తికమాసాత్మకః కాలః. సూర్యః యదా విశాఖానక్షత్రం పరిత్యజతి, తదా మేఘా అపి స్వరూపం పరిత్యజంతి. తేన కారణేన దిశస్సర్వాః విమలీభవంతి. శ్రావణభాద్రపదయోర్వర్షర్తుత్వాత్, తస్మిన్ ఋతౌ అధికవృష్టిః పతతి. తదా ఆపః నదీనాం ఘట్టాన్ అతిక్రమ్య సమీపస్థాన్ గ్రామాన్ ప్లావయంతి. అస్మిన్వర్షే దక్షిణదేశే కావేర్యాదినద్యః ఉత్తరదేశే యమునాదినద్యశ్చ అమితవర్షవశాత్ ఉచ్ఛృంఖలం ఘట్టా నతీత్య బహూన్ ప్రాంతగ్రామాన్ నామావశేషా నకుర్వన్. అపాం జీవనమితి నామధేయం వర్తతే. ఆపః మితం స్వీకృతాశ్చేత్ జీవనం వర్ధయంతి, అమితాశ్చేత్ జీవనం అపహరంతి. తేన కారణేన సర్వైరపి ఆపః మితం స్వీకర్తవ్యాః. న కేవల మాప ఏవ, కింతు సర్వమపి వస్తు, మితం స్వీకర్తవ్యం. తథాచేత్ శరీరానుకూల్యం సంపద్యతే. అమితంచేత్ శరీర

ప్రాతికూల్యమేవ సంభవతి. పూర్వస్మిన్కాలే కశ్చన మహా పురుషః అతీవ తపస్సంపన్నః కృష్ణాతీరే, (ఉవాస=నివసించెను) సః ప్రత్యహం నిశావసానే చతుర్థయామే ఏవ శయనా దుత్థాయ కృష్ణానదీం గత్వా తత్ర స్నాత్వా గృహ మాగత్య అనుష్ఠానాదికం కుర్వన్నాసకిల. సః ఏకదా భాద్రపదమాసే యథాపూర్వం కృష్ణానద్యాం స్నాతు మాగచ్ఛత్ కిల. తేన సాకం కతిపయే బ్రాహ్మణాశ్చ స్నానార్థ మాగచ్ఛన్కిల. తస్య నామధేయం వ్యాసకృష్ణఇతి. సః వ్యాసకృష్ణాచార్యః పాత్రాదికం సర్వమపి తింత్రిణీమృత్తికాదిభిః సమ్యక్ప్రక్షాళయిత్వా తీరే న్యంచ్య, స్నానార్థం నద్యా మవాగాహత్కిల. తదా కృష్ణానదీ ఉభయతీరపూరం ఉచ్ఛృంఖలన్యాయేన పరివహతిస్మ. తేన కారణేన (చక్రనాని నాఽపి = చక్రాలబోటువాఱ్పుగూడా) చక్రనౌప్రచారణం (విరేముఃకిల = మానినారట) కుత ఇతి చేత్; నద్యాం సర్వత్ర, (అపాంభ్రిమాః = సుడిగుండములు,) సవ్యాపసవ్యం భ్రమంతిస్మ. తేన హేతునా, నావికాః అతీవ భీతాః దినచతుష్టయపర్యంతం జనాన్ నదీం న తారయా మాసుఃకిల. ఏవంస్థితే, సః వ్యాసకృష్ణాచార్యః, గంగా గంగేతి శ్లోకం పఠన్ నద్యాం నిమజ్జ్య పునరపి, (నోత్తస్థౌకిల = లేవ లేదట) అనంతరం అనుగతాస్సర్వేఽపి ఆసూర్యోదయం నిరీక్ష్య, వ్యాసకృష్ణాచార్యః ప్రవాహేణ యాత్రకుత్రవా నీతః, మృతః, ఇతి నిశ్చిత్య స్వస్వగృహంప్రాపిరేకిల. ఏవమ్వృత్తాంతః వ్యాస కృష్ణస్య బంధుభిః జ్ఞాతః బాంధవా స్సర్వేఽపి రుదంతః స్నానం కృత్వా తద్దినప్రభృతి మృతాశౌచ మారభంత. దినచతుష్ట

యానంతరం కృష్ణాప్రవాహః ఈషత్ శాంతఇ వాసీత్, తదా చక్రినావికాః పునరపి చక్రనౌకాం చారయితు మారే భిరే. ఏకస్మిన్దినే చక్రినావికేషు చక్రినావం (చారయత్సు = నడుపుచుండగా) చక్రినౌః ప్రవాహమధ్యభాగం యదాప్రావి శత్, తదా తత్ర ఏకః మహాన్ ఆవర్తః అదృశ్యతకిల. తస్మిన్ ఆవర్తే వ్యాసకృష్ణాచార్యః నాసికాం అంగుళిపంచకేన నిరుధ్య, పద్మాసనే ఉపవిశ్య నేత్రే నిమీల్య కరాంతరేణ జప మాలాం ధృత్వా కంచిత్ మహామంత్రం ఆవర్తయన్ తపసి స్థితః. తస్మిన్నావర్తే ప్రదక్షిణం భ్రమన్ నావికైః దృష్టః కిల. నావికానాం ప్రాణాః స్థానేషు నసంతికిల. కుత ఇతిచేత్, 'చక్రినౌః ఆవర్తసమీపం ఆగచ్ఛతికిల తేన హేతునా, చక్రి నౌః ఆవర్తే పతిష్యతి, అనంతరం వయం సర్వే మరిష్యామః' ఇతి తేషాం హృదయే అతీవ భయం ఉదభవత్. తతః చక్రి నావం ఆవర్తాత్, (అపసారయితుం = తొలగించుటకు), నావికాః అధికప్రయత్నేన చక్రిభ్రామణం చక్రుః; పరంతు శీఘ్రవాహ కుంఠితః; తథాపి సా నౌః ఆవర్తసమీపమేవ గత్వా ఆవర్తానుసారం భ్రమంతీ, నావి స్థితానాం జనానాం నావికా నాంచ హృదయేషు అతీవభయం జనయామాస. తదా వ్యాస కృష్ణాచార్యః ఆవర్తే, అధశ్చోర్ధ్వంచ యాతాయాతే కుర్వన్ సుఖేన పద్మాసనాసీనః, తపస్యన్నేవాసీత్. సః ఆవర్తః నిర్జలరూపఇవ దృశ్యతేకిల. అహోహో, తస్య తపఃప్రభావః కీదృగ్వా? కింతు, వర్ణయితుమ శక్యఇతిభాతి. యథా కథంచిత్ దైవానుగ్రహేణవా వ్యాసకృష్ణాచార్యస్య తపఃప్రభావేణవా

చక్రినా౽ ఆవర్తాత్ ఉపతత్, (అపసార = తొలగినది.) తదా
సానికాః సర్వేపి, (జీవతీ నేత్యుక్త్వా = బ్రతుకుచేవ్రుడా అని),
(నిశ్చలశ్వాసం = ఊపిరిసలపకుండా,) చక్రి భ్రామయంతః,
పాణికాః ఉదయంజానాః యథా కథంచా నద్యాగి పారం
అవాపుః అనంతరం ఏష వృత్తాంతః సర్వాసు కకుప్సు
వ్యాప్తః తదా వ్యాసకృష్ణాచార్యస్య బాంధవా స్సర్వేపి
ఏతద్వృత్తాంతం అవిశ్వస్య, తథాపి ప్రమాణా మస్తి ఇతినిశ్చిత్య
ఏకాం ధూమనౌకాం ఆరుహ్య పరదినే కృష్ణాయాం ప్రయాణ
మకుర్వన్. కృష్ణాచ ఈషత్ శాంతా బభూవకిల. చక్రినా
వికైః కధితాని చిహ్నాని సర్వాణ్యపి (ప్రత్యభిజ్ఞాయ = గుర్తించి)
ప్రవాహే తం ప్రదేశం ప్రతి ధూమనౌకాసాహయ్యేన అగచ్ఛన్.
తత్ర చక్రనావికోక్తప్రకారేణ ఏకః ఆవర్తః అదృశ్యత. తస్మి
న్నావర్తే వ్యాసకృష్ణాచార్యశ్చ యథానిర్దిష్టః అదృశ్యతకిల.
తదా బాంధవా స్సర్వేపి వ్యాసకృష్ణాచార్యం మృత్యుముఖా
దాగతమివ మన్యమానాః, గృహం ప్రత్యాగంతుం బహుధా
ప్రార్థయామాసుః - వ్యాసకృష్ణాచార్యః తత్ప్రార్థనాం అంగీ
కృత్య ధూమనావ మారుహ్య, పున ర్బాంధవై స్సాకం స్వగృహం
ప్రవివేశకిల. ఏతావత్పర్యంతం దినసప్తక మతీతంకిల- వ్యాసకృష్ణా
చార్యస్య దినసప్తకేపి ఉపవాసఏవ. వయం ఏకస్మిన్ దినే
భోజనాభావే క్షుధాపీడ్యమానాః (సంతః = అగుచూ),క్షుధా
పరాన్ పీడయంతస్సంతః పదాత్పదం చలితుమపి న పారయా
మఃఖలు; వ్యాసకృష్ణాచార్యః ఏతావత్కాలపర్యంతం కథ
ముపోషితవాన్స్యాత్, కథం మహానద్యాం ప్రవాహమధ్యే అతి

భయంకరే ఆవర్తే నిరుపద్రవం ఉపవిష్టవాన్, కథంవానశానంతి దినాని శరీరే ప్రాణాన్ ధృతవాన్ కో వేత్తి? భగవానేవ వేత్తి. వ్యాసకృష్ణాచార్యచరిత్రం అతిమానుషం. భో భోః పాఠకమహాశయాః! అస్మిన్నేవయుగే పూర్వం అగ్రజన్మానః ఏతాదృశమహాతపస్వినః సంతః ఆసన్. అధునాతనేషు దివసేషు అగ్రజన్మనాం దురవస్థా కథం పరిణతా వా పశ్యత. పరమేశ్వరస్య అవయవస్థానీయాః బ్రాహ్మణాదయశ్చత్వారో వర్ణాః. పరమాత్మనః శిరస్థానీయో బ్రాహ్మణః, బాహుస్థానీయః క్షత్రియః, ఊరుస్థానీయో వైశ్యః, పాదస్థానీయః శూద్రః. ఇదానీం కలిదోషవశేన ఆదౌ శిరో భ్రష్టం, అనంతరం బాహూ భ్రష్టౌ, తతః ఊరూ భ్రష్టౌ, పశ్చాత్ పాదౌ భ్రష్టౌ. ఏవంప్రకారేణ సర్వేషామపి వర్ణానాం క్షీణదశా ప్రాప్తా. సర్వస్య గాత్రస్య శిరః ప్రధానమితి న్యాయేన, శిరసః భ్రష్టత్వే సర్వావయవానామపి భ్రష్టత్వం.

తాతాచార్యులగారితో కరణంగారు మాట్లాడి వెళ్ళిపోయినారు. తాతాచార్యులగారు గొప్పవిద్వాంసులు గనుక నదురు బెదురు లేకుండానే యున్నారుగాని ధైర్యమును విడువలేదు. ఏమయిననూ సరే ఈదెబ్బలో బళిద్ధాచార్యులను అధఃపాతాళానికి తొక్కకపోతే నేను శ్రీవైష్ణవుడను కాను, అని మనస్సులో నిశ్చయించుకొన్నారు. కరణంగారు పోయిన తరువాత తిరువెంగళమ్మగారు భర్తను అడిగినది, కరణంగారికిన్నీ మీకున్నూ జరిగిన సంభాషణ మేమిటి చెప్పుడని. అప్పుడు తాతాచార్యులగారు పూసగ్రుచ్చిన ట్లున్నదున్నట్లు చెప్పినారు.

అయ్యొక్క ప్రారబ్ధమా! అబలిద్ధాయతో మీకెందుకండీ వైరము? వాడు (దుష్టపురుగు = క్షుద్రసర్పః) (దుష్టాని దూరముగా విడువవలెను=దుష్టం దూరే వివర్జయేత్) అన్నారుగనుక మీరిక ఆవెధవజోలికి పోవద్దండి. ఇప్పుడిదేమిటి లేనిపోని బహిష్కారమని యొకటి పుట్టినది? ఇదెట్లా పోతుంది? నాకేమి తోచటం లేదు, అని భార్య బహువిధములగా వ్యసనపడ్డది. ఓసీ దౌర్భాగ్యురాలా! నీనుంచే యింతవునిగింది. మొన్నటివిషయములో నేను వాణ్ణి మాడ్చిపారేసేవాణ్ణే. అప్పుడూ నీవే అడ్డపడ్డావు. ఇప్పుడూ నీవే అడ్డపడుచున్నావు. ఈమారు నీమాట వినను. వానిదుంప తెంపి వదులుతానుగాని ఊరికే వదలను; బ్రాహ్మణుడా వాడు, చండాలునికన్నను నీచుడు. (అనక వానిదుంప తెంపుతారో గంపకెత్తుతారో-అనంతరం తస్య వంశం నిర్మూలయిష్యథవా, కందోలం భారయిష్యథవా) చూతాము, మొదట యీ అపనిందను పోగొట్టుకోవలెగా, ఆప్రయత్నము చెయ్యండి. రేపు సెట్టిగారింటికి పెళ్ళికి వెళ్ళితే, మీ శోకనేలు జోడూ నా శోకపట్టుంచుచీర వచ్చేదిగద, పైగా సంభావన వచ్చేదిగద, యీఅయిదురోజులు యింట్లో పొయ్యి రాజవేయకుండా తలియ గడచేదిగద; ఇదంతా పాడయిపోయె; ఆకరణం గారినైనా కట్టుకొని రేపు పెళ్ళికి వెళ్ళే సాధనచూస్తే యెంత బాగుండేది! అట్లా చేయక ఆయనతో బింకాలు కొట్టితిరి; అయినా మీరు కావటానికి పండితులే కాని మీయొద్ద చేదస్తము చాలాయున్నది. పైగా లౌక్యమనే మాటయే లేదు. ఆదేమంటే గ్రామసింహములాగు నన్ను కఱవ రావటం; ఇంతే

తప్పు చేసియున్నూ లేదు. ఓసి నీ అమ్మ కడుపుమాడ, ఇప్పుడు నాందేమి తప్పున్నదే? ఇప్పుడెందుకూ మీతప్పు; మీతప్పు అది లోనే ఉన్నది. అసలు బళిద్ధాచార్యుల గారు పరమ దురాగ్రహులే, మొదటినుండియూ అతని స్వభావము నేను బాగా యెఱుఁగుదును. మానాన్నగారు చనిపోయినప్పటినుండియు మేమిద్దరముమ్మాను ఒక కంచాన దిని యొకమంచాన పండుకొన్నట్లుగా మొన్న మొన్నటిదాకా పెరిగినాము. యెటొచ్చి, మీరు మాయింట్లో అడుగు పెట్టినయీమూడేళ్ళనుంచియే గా, బళిద్ధాచార్యులు పగలు మాత్రమే యిక్కడ నుండుట. చేష్ట బాగాయున్నది. అయ్యో! తుదకు నీవు బళిద్ధాచార్ల కంచంలో అన్నముకూడా తిన్నావుగా? కనుకనే నాగతి బహిష్కారము వచ్చినది. బాగానే ఉంది. బళిద్ధాచార్యులు మాలవాడనుకున్నారా మాదిగవాడనుకున్నారా? మంచి పేరయితే నేమి, మానాన్న చచ్చినప్పటినుండియూ, ఆయన చక్కని శ్రీవైష్ణవము పుచ్చుకున్నారు; అదివరకే ఆయనది శ్రీవైష్ణవాచారమే, ఇప్పుడు పూర్తిగా శ్రీవైష్ణవుఁడయినాడు. ఏమాత్రమయినా మీయొద్ద కళంక మున్నదేమోగాని, ఆయనదగ్గర ఏమాత్రమున్నూ లేదని నేను ప్రమాణముగా చెప్పగలను. శ్రీచూర్ణముతోడే, ఇంకా నాకన్నా మాఅమ్మగారికి ఆయనతండ్రిగారి దగ్గరనుండియూ వారి వృత్తాంతము పూర్తిగా తెలియును. కావలయునంటే మీఅత్తగారిని పిల్చిఅడగండి. అనేఅమ్మాయీ, ఈ సవెంగళమ్మా ఊరకో యిక; ఆయనమాటే ఆయనకుగాని మనమాటలు ఆయనకు సరిపడవు. మనకు గతి లేక ఆయనను

ప్లకుడను తెచ్చిపెట్టుకున్నాను. ఇప్పుడు బలిద్ధాచార్యులను పోష్యంటానికి నీకొరెట్లావస్తుంది, యెట్లాపోష్యంటాము? ఏమాట కామాటే, బలిద్ధాచార్యులుంటే యిట్టే మనకు చెప్పకొస్తున్నాడు. ఇంట్లో అడ్డమయినచాకిరి చేస్తాడా గద; తరిగాడు తాలాటిమీద కాలువేసికొని, శిష్యులకు పాఠాలు చెప్పుకుంటూ కూర్చుంటే ఈచాకిరంతా చేసేవా డెవడు? మొగడు చచ్చి నేనేడుస్తుంటే అన్నివిధాల కనిపెట్టినాడే, యే అల్లుడట్లా చేస్తాడో చెప్పు! అమ్మాయీ! అప్పటికింకా నీవు పుట్టలేదు. ఈబలిద్ధాచార్యుల కూనమామకూ మీనాన్నకూ బహుస్నేహాము. యిద్దరిపేరుకూడా ఒకటే; ఊరూ ఒకటే; కాని మీనాన్నకంటే, ఒకవాడు ఉండేవాడు. ఆయన మనయిల్లే తనయిల్లుగా చూచుకున్నాడు గాని, యెన్నడైనా భేదబుద్ధితోనున్నాడా? ఇప్పుడెందుకు,(తీగకదలిస్తే పొదంతాకదలుతుందిఅన్నట్లవుతుంది=లతాగుల్మన్యాయము సామ్యం భవతి,) నీవూరుకో,ఆయననిష్టను. ఏమండోయి అత్తగారూ! మీకుకూడా నాదే తప్పు తోచినదా? నాయనా! కుమారుడవైనా నీవే, అల్లుడవయినా నీవే అని గదా నిన్ను మాయింట్లో తెచ్చి పెట్టుకున్నాము! ప్రతిమనుష్యునకు ఒక్కొక అలవాటుంటుంది. మంచి అలవాటయితే ఒకరు చూచినా తప్పుండదు. చెడ్డ అలవాటయితే మనమెంతచాటుగా నడిచినా, యెవడో ఒకతప్పుడుముండాకొడుకు కంటపడకపోడు. అది భూమిమీద పొక్కకపోదు. అందుచేత నేగా నీకూ బహిష్కారము, నీనుంచి మాకూ బహిష్కారమని నేనేడుస్తున్నాను.

షష్టిత్రిశ తమః పాఠః=నూటరెండవ పాఠము.

సకారాంతః పుంలింగో విద్వచ్ఛబ్దః = విద్వాంసుడు= చదివినవాడు. ప్ర. విద్వాన్ = విద్వాంసౌ - విద్వాంసః । సం - హేవిద్వన్- హేవిద్వాంసౌ- హేవిద్వాంసః। ద్వి. విద్వాంసం- విద్వాంసౌ-విదుషః - తృ. విదుషా-విద్వద్భ్యాం-విద్వద్భిః - చ. విదుషే-విద్వద్భ్యాం-విద్వద్భ్యః । పం. విదుషః - విద్వద్భ్యాం- విద్వద్భ్యః। ష. విదుషః-విదుషోః-విదుషాం । స. విదుషి-విదుషోః- విద్వత్సు॥ దీని స్త్రీలింగము (విదుషీ-విదుష్యౌ-విదుష్యః) అను గౌరీ శబ్దమువలె నడచును.

సకారాంతః పుంలింగః 'పుంస్' శబ్దః= పురుషుడు = మగవాడు. ప్ర. పుమాన్-పుమాంసౌ-పుమాంసః । సం. హేపుమన్- హేపుమాంసౌ- హేపుమాంసః। ద్వి. పుమాంసం- పుమాంసౌ-పుంసః। తృ. పుంసా-పుంభ్యాం-పుంభిః। చ. పుంసే- పుంభ్యాం - పుంభ్యః । పం. పుంసః - పుంభ్యాం - పుంభ్యః । ష. పుంసః - పుంసోః - పుంసాం । స. పుంసి-పుంసోః-పుంసు । ఈ రెండును సకారాంతవిశేషశబ్దములు.

రోహిషః=కొండగొర్రె కంధరా=మెడ
రోమకం=చౌటి ఉప్పు గ్రీవా=మెడ
పలితః=మెల్లకంటివాడు శిరోధిః=మెడ
వైనీతకం=రథప్రమాణము వైణవికః=వేణుగానము
పాళికా=చెవిదుద్దు చేయువాడు

సమశీతోష్ణం=చల్లవెచ్చన కాకుండ
నాతివీర్ఘ్యం=ఎక్కువపొడుగు కాకుండ
నాతిహ్రస్వం=ఎక్కువపొట్టి కాకుండ

నాతిస్థూలం = ఎక్కువలావు కాకుండ
నాతికృశం = ఎక్కువసన్నము కాకుండ

రజకాః నస్యుశ్చేత్ అస్మాకంగతిః కిమ్భవేత్? రజకాః నసంతిచేత్కిమ్, వయమేవ అస్మద్వస్త్రాణి ధావేమ. రజకాభావే వస్త్రధావనం అతీవకష్టతరం భాతి! నహి నహి, రజకాభావేపి కేషుచి ద్దేశేషు బ్రాహ్మణాదయ స్సర్వేపి స్వవస్త్రశోధనం స్వయమేవ కుర్వంతి. తస్మిన్విషయే ప్రయాసః నాస్తి; అహో మహచ్ఛృంఖలం, ప్రథమతః మలిన వస్త్రాణి సర్వాణ్యపి ఏకస్మిన్భాండే నిక్షిప్య, తస్మిన్ జలమాపూర్య, అనంతరం కతిపయరామకమపి తస్మిన్ పాతయిత్వా, తద్భాండం చుల్ల్యాం ఆరోప్య, అధః అగ్నిం సంధుక్షంతే. క్రమేణ రామక సహితం తజ్జలం సర్వమపి క్వథిత్వా, వస్త్రగతం మాలిన్యం సర్వమపి క్షణేన అపాకరోతి. అనంతరం తాని వస్త్రాణి సమ్యక్ పాషాణే ధావిత్వా, అనంతరం పునః కాంజికేన శోధయంతి. తదా వస్త్రాణి అతీవ నిర్మలాని భవంతి. రజకానాం అస్మాకంచ విశేషః క ఇత్యాకాంక్షాయాం, రజకానాం వస్త్రధావనమేవ జీవికా; తేన కారణేన తే సర్వదా వస్త్రశోధనమేవ కుర్వంతీతి కృత్వా, అస్మదపేక్షయా తేషాం (తత్కర్మణి*=ఆపనియందు) అతీవచాకచక్యం దృశ్యతే. తేనకారణేన యావత్కాలేనవయం

*కర్మన్ శబ్దము, నకారాంతము. నపుంసకము. పని అని అర్థము. ప్ర. ద్వి. కర్మ-కర్మణీ-కర్మాణి॥ తక్కిన విభక్తులు పుంలింగముతో పాటే. ఈశబ్దము పుంస్త్రీలింగములలో ఆత్మన్ శబ్దముతో పాటు నడచును.

సకృదేకం వస్త్రం ధావేయుః, ఏవమత్రైవ కాలేన తే దశవస్త్రాణి ధావేయుః. అపిచ అస్మద్ధౌతవస్త్రాపేక్షయా, త్వద్ధౌతవస్త్రం ధవళతరం ప్రకాశతే. అధికాభ్యాసవశాత్ కార్యం యద్యత్కించిద్యత్కించిద్వా కర్మ భవతు, చిరకాలాభ్యాసవశాత్ సర్వస్మిన్నపి కర్మణి కౌశల్యం లభ్యతే, నోచేత్, యదాకదాచిత్ ఏకస్మిన్దినే ఏకం కర్మ కృత్వా పునరపి మాసానంతరం వా వత్సరానంతరం వా, తత్కర్మ కరిష్యామశ్చేత్, యథాపూర్వం నూతనమేవ తత్కర్మ భవిష్యతి. తేన హేతునా తస్మిన్ కౌశల్యం నలభ్యతే. కతిపయదేశేషు రజకాః పౌరాణాం వస్త్రాణి గర్దభైః వాహయిత్వా ధావితుం నయంతి. కేషుచిద్దేశేషు, రౌహిషైః వాహయంతి. బలిద్ధాచార్య! అస్మాకం భైరవశ్రీ రౌహిష ఏవ; సహాయకః; తతః వయం ప్రతిదినం అస్మద్వస్త్రాణి భైరవశ్రీణా వాహయిత్వా నదీం గచ్ఛామః. ఛీ మూర్ఖ! తథా మావద. సః శ్రద్ధః చతురః సః కింతు జాతివిషయే న పశ్చాత్పతిష్యతి. గురో! బలిద్ధాచార్య! పర్శ్వో ష్ణారోద్యుక్తః అస్మద్గృహాద్వేదికాయాం ముపవిశ్య అహం అస్మ్యుత్తరసాస్మీతి శ్లోకం, (ఆవర్త్యవల్లింసుకోని) శబ్దాన్ ఆవర్తయామ్యాసం. తదా తాతాచార్యశిష్యః రామచంద్రః తేన మార్గేణ గచ్ఛన్ శేరే, కిమావర్తయసి రే, ఇతి మామపృచ్ఛత్. అహం ఉత్తరసీశబ్దం ఆవర్తయామీ త్యవోచం. పునః రావర్తయేతి మాం సవదత్. తదా అహం 'ఉత్తరసీ - ఉత్తరసా - ఉత్తరసః' ఇతి అవదం. తదా సః హీహీకుర్వన్, అరే బలిద్ధాచార్యశిష్య! ఏషశబ్దః కింశబ్దసమానః, ఇతి అపృచ్ఛత్ -

గౌరీశబ్దపర్యాయ ఇతి, ప్రత్యవదం. తదా సః ఉపకథితం హసన్, త్వం తవ గురుశ్చ, మమ సవిధే శబ్దార్థ సతత్వం, ఇతి మాం మవోచత్. సఃవిషయః తథా అస్తు; త్వం బహిర్భూత్వా ఛాయా ముపవిశ్య, కిమర్థం శ్లోకం చింతనాం అకరోః ? ప్రథమం వద. స్వగృహే కుత్రాపి చింతనాం కర్తుం రహస్య స్థలమేవ నాస్తికిం ! అహం కతివారా నవోచం ! కదాపి బహి రుపవిశ్య చింతనాం మాకార్షీః, యదికుర్యాః ఉచ్చైస్స్వరేణ పఠసు, బహిస్థాః చండాలాదయశ్చ బహుజనాః తేన మార్గేణ గచ్ఛేయుః. అంతతః పశుస్థానామపి గీర్వాణ వాణీ శ్రవణే అధికారః నాస్తీతి, చండాలాపశ్రవణేఽప్యత్ర కమపి మహాపర్థః పంథ విష్యతీతిచ, కతివారానవోచం రే ! మూఢ, అనంతరం కిమాసీత్. అనంతరం అహం రే రే బాలాచార్యశిష్య! యువాం గురుశిష్యౌ ఉభావపి అస్మద్గురోః బలిర్ధాచార్యస్య పాదసంవాహనాయాపి నార్హౌ, గచ్ఛ కౌండేయ, తవగురుః మహావిద్వానితి మన్యసే కిం ? 'ఉత్తరస్యాం' ఇతి సప్తమ్యేకవచనశ్రవణేనైవ అయంశబ్దః ఉకారాంతః స్త్రీలింగః గౌరీశబ్దవత్ ఉత్తరంసీ శబ్దః ఇతిచ స్తనపానాపి జ్ఞాయతే . ఇత్యాదిబహుపరిహాసైః రుషాళీయత్వా జనపాస్తకపాలాయణ మారభే. అనంతరం సః మమముఖే అష్ఠీవత్. అనంతరం అహం ముత్థాయ అంగవస్త్రేణ ముఖం పరిమృజ్య అంతర్గత్వా యావ ల్లగుడ మానయామి తావదేవ సః పలాయితు మారబ్ధవాన్. అహమపి త మన్వధావం. సోపి జంఘాబలం దర్శయన్ రథవీథ్యా మధావత్. తతః అహమపి దశహస్తమాత్రదూరేణ తస్య పృష్ఠ

మమపృష్ఠస్యైవ అభావం. కింతుమూర్ధమధ్యే శ్రీసీకతిరీటః మమ అంతరా లసఘ్రాతః ఆసీత్. తేన కారణేన మమ మహా సంతాపం అధిక మాసీత్. తతః అహం తదుపరి లగుడం ప్రక్షిప్తవా నస్మి తస్యై ఉపరి. తదా సః లగుడం గృహీత్వా కుపితః మమ సమీపే కౌలటేయ! ఇత ఆయాహీతి మాం వదన్, మమ సమీపం ఆగతః. తత్క్షణాదేవ అహం ముత్థాయ తస్య హస్తాత్ ప్రోథమం లగుడ మాకర్షం. సతు మమ గ్రీవాం గృహీత్వా పురతః అపాతయత్. తస్య పాదజానుని లగుడప్రహారం కృత్వా మమ చ్ఛం. అనుపదమేవ అస్మద్గృహం ప్రాప్తవాం. సః గోళకః కథ మాసీత్? భో గురో! బల్లిద్ధాచార్య! ఉత్తరసీశబ్దః ఈకా రాంతః ఇతి గతభానువాసరే భవద్భి రుక్తమితిః; స బాలక స్తథా జల్పతి కుతః? పక్షస్మరణపతనాంతరే మమ వామకర్ణాత్ పాళికా కుత్రవా భ్రష్టా. చేత్యేవం మమకృత్యం నివేదయామి.

ఈమధ్య ఆ తాతిగాడికి నాకూ కొంచెము ఘర్షణ జరిగిందిలే, అందుచేత వా డెట్లాగయినా పగదీర్చుకొందామని యేమేమో ప్రయత్నాలు చేస్తున్నాడు. సరేగాని ఉత్తరసీశబ్దము ఈకా రాంతము అనేమాట తప్పా, ఒప్పా? నాకా మాట చెప్పరేమి? నేచెప్పినతరువాత తప్పెట్లా అవుతుందిరా? అయినా అదంతా వ్యాకరణ సంబంధములే, యెట్లాపడితే అట్లా సాధించవచ్చును, వానిమాట యిప్పుడెందుకుగాని, నీవుమాత్రము ఎప్పుడున్నూ వీథులలో దేవాలయాలల్లో కూర్చుండి వల్లించుకోవద్దు. కావలె నంటే మాయింట్లో గదిలో కూర్చుండి మెల్లగా వల్లించుకో.

మనశాస్త్రగ్రంథాలన్నీ ఒక్కటే, అర్థము; మనవాట యేమి
వ్యక్తపరిస్తే ఇతరుడేమి పసకాదు. అయ్యయ్యో, గౌతాచార్యు
లేటువంటి విద్వాంసుడేనా? వాడిమొఖం, వాడి కేమి
వచ్చునురా, తద్ధితమ్మంతరీముకూడా రాదురా, ఉత్తవ్రాతి
త్రుక్కుడురా, జల్లాంనుం పల్లాంనుం అనేమో నాలుగుక్కౌళ్లు
వచ్చు. తద్ధితమ్మంత్రం మాటకాదు, ఆయనకేమయి శాస్త్రజ్ఞాన
మున్నదా, లేదా? ఓరిపిచ్చివాడా! ఈకాలంలో శాస్త్రులెవడు
చూస్తాడురా! అప్పుడు నే నిన్ని శాస్త్రాలు చదివితినిగదా,
యెవరితోనయినా శాస్త్రప్రసంగము చేస్తున్నానా? ఎందుకూ,
వాడితో నెవరికిన్నీ లాభములేదు. ఇంతకాటియంత్రము, కూటి
మంత్రమూ, ఉంటేచాలును. ఈరెండింట్లో వాడికి సుతరామూ
ప్రవేశములేదు. అయితే మరి ఆయనదగ్గర చాలమంది చదువు
చున్నారే; కొందరు అవచ్ఛేదకావచ్ఛిన్న అని, కొందరు
టిడ్ఢాణఞ్, తక్, తఞ్, అని యేమేమో పీథుల్లో వల్లిస్తూ
పూర్వపక్షసిద్ధాంతాలు చేసుకొనుచూ ఉంటారే! అవంతా
వైష్ణవడంబమూ, వాడిసంగనామాలనూ వాడిపట్టంచు బట్ట
లనూ చూచి యీయూరి పిచ్చిముండాకొడుకు లందరూ తమ
పిల్లలను పంపితే వాడిదగ్గర పదిమంది విద్యార్థులు కనబడు
చున్నారుగాని లేకపోతే వాడిమొగ మెవరుచూస్తారురా! అస
లిప్పుడు వాడికి బహిష్కారం వేయించినాను; అదిచూచినావ్!
అంతపండితుడికి బహిష్కార మేమిటండోయి! అంతపండితుడో
'పిల్లకాకి కేమి తెలియురా ఉండేలుదెబ్బ' అన్నట్లు నీకేమి
తెలియును? రేపు కక్కయ్యసెట్టిపెళ్ళికి వస్తాడా తాతాచా

అయ్యో! కాగా వాళ్లు ఆపెళ్ళికి వస్తే సభలో, గెంటిపి పారవేయ
రు గానుద్యుఙులొస్తా నపాతయే నుంరే!! అసలు బహిష్కారము
నకు తగినంతతప్పు తాబాయిస్తూ చెయ్యలేదుగాని, యెవ్వై
నాసరే వాడు చాలా బొగరుపట్టియున్నాడు. శుద్ధం అప్పం
భొట్లతో స్నేహము సంపాదించి వస్సేమా చేశాడుని ప్రయ
త్నిస్తున్నాడు. (వాడుచచ్చిగిత్తే తోఁ తేవ ఋత్విక్కాక్లీకంకృతే)
నేను వాసికిలోంగనుం ఏమండీ గురుగారూ! మొన్న మొన్నటి
దాకా రాత్రింబవళ్లు తాతాచార్యులుగారింట్లో నెకాల క్షేపము
చేస్తూ వుంటిరే, ఇంతలోనే మీయిద్దరికి యేమి చెడిపోయిందండీ!
ఆకట్టున్నన్ని సీ కెంతలేగాని, కరణంగారు వస్తున్నట్లున్నారే!
ఆనా కరణంగారే. అరే వెట్టివాడా! ఆ బళ్ళిద్ధాచార్యులను
ఇట్లా పిలవరా. చిత్తమండి. బళ్లిద్ధాయగారూ, కరణముగారు
రమ్మంటున్నారండీ. అరే పోతాము, ఎందుకూ కరణంగారు
నన్ను పిల్చినది? ఏమో నాకేం తెలియునండి రమ్మన్నారండి, మీ
మీద నేదో కేసుపెడుతున్నారు. రండి రండి. ఇంట్లో లేడని
చెప్పరా. అయ్యో బాబూ మిమ్మును కరణంగారు చూచినా
రేమోనండీ. లేదు లేదు నీవు పోయి బళ్ళిద్ధాచార్యులగారు
యింట్లో లేరని చెప్పరా వెధవా! సరే నాకెందుకు నేను
పోతాను. ఏమన్నాడురా బళ్లిద్ధాచార్యులు? ఇంట్లో లేడని
చెప్పమన్నారండి. ఆయనే చెప్పుమన్నాడా ఇంకొకరెవరయినా
చెప్పుమన్నారా? ఆయనే చెప్పుమన్నారండి. అదుగోనండి
నాతో యీమాట చెప్పి యిప్పుడే దొడ్డిదోవను యెక్కడికో
పోయినాడండి; ఏలినవారు వచ్చేటప్పుడు ఏలినవారికికూడా

నడిమి వాకిట్లో కనపడ్డాడుగారండీ. నామాట నీ కెందుకు? గాని కనపడ్డాడో లేదో నీతో ఆయన నేనా చెప్పేది? మున్సబుగారూ! పెట్టివాని యొద్ద వాజ్మూలము పుచ్చుకోండి. చిత్తము. ఓరి పోతాయము! ఇట్లా రా. ఆ బండమీద నిలుచొని ప్రమాణము చెయ్యి. చిత్తము. నేను చెప్పేది నిజం; అంతా నిజం; నిజం తప్ప అబద్ధ మేమీ చెప్పనని దేవుని ఎదుట ప్రమాణం చేసి చెప్తూ ఉన్నాను. నేను బలిద్దాయుగారింటికి వెళ్లినానండి; ఆయనగారు నడిమి వాకిట్లో నిలుచుని ఉన్నారండి; మిమ్మును కరణంగారు (రచ్చసావిడి లోకి = సభాశాలాం) రమ్మన్నారని చెప్పినానండి; బలిద్దాయుడుగారు ఇంట్లో లేరని చెప్పరా అని నాతో బలిద్దాయుగారు చెప్పినారండి. నేను నిజం చెప్తాను గాని అబద్ధం చెప్పనని చెప్పినానండి; ఇంతలోనే బలిద్దాయుగారు దొడ్డిగోడ దుమికి యెక్కడికో పోయినారండి. నీవు దస్కతు చేస్తావా? నాకు చదువు రాదండి. అయితే కలం ముట్టుకో. చిత్తమండి.

త్ర్యుత్తరశతతమః పాఠః = నూటమూడవ పాఠము

అకారాంతః పుంలింగః (ఉభ) శబ్దః. నిత్యద్వివచనః ఇద్దరు అని అర్థము పుంలింగములో రామశబ్దమువలెను; స్త్రీనపుంసకములలో రమాశబ్దమువలెను నడచును. కాని ఒక్క ద్వివచనముందే తప్ప ఈశబ్దమునకు ఏకవచనబహువచనములు లేవు. (ద్వి) శబ్దము ఇకారాంతమయినను అన్ని విషయములలో (ఉభ) శబ్దముతో బాటే నడచును. ఉ॥ ఉభౌ - ఉభౌ - ఉభాభ్యాం - ఉభాభ్యాం - ఉభాభ్యాం - ఉభయోః - ఉభయోః॥ ఇది పుంలింగపునడక. ఇక స్త్రీనపుంసకములలో ప్రథమాద్వితీయ

ంలో మాత్రము ఉభే - ఉభే అనియుండును. తక్కినవి పుంలింగ
ముతో బాటె. ఇటులే (ఉభయ) శబ్దము కూడ. ఇకారాంతః పుంలిం
గః నిత్యబహువచనః (త్రి) శబ్దః = మూడు. పుంలింగము లో
హరిశబ్దము వలెనే నడచును గాని షష్ఠీబహువచనములో (త్రయా
ణాం) అగును. ఉ॥ త్రయః - త్రీన్ - త్రిభిః - త్రిభ్యః - త్రిభ్యః -
త్రయాణాం - త్రిషు. స్త్రీలింగము లో తిస్రః - తిస్రః - తిసృభిః -
తిసృభ్యః తిసృభ్యః - తిసృణాం - తిసృషు. నపుంసకము లో త్రీణి -
త్రీణి. తక్కినవి పుంలింగముతో బాటే నడచును. ఈ త్రిశబ్దము
మొదలుకొని నవదశన్ శబ్దము వఱకును నిత్యబహువచనాంత
ములేగాని ఏకవచనాంతములు కావు. రేఫాంతపుంలింగము
(చతుర్ శబ్దము = నలుగురు.) చత్వారః - చతురః - చతుర్భిః -
చతుర్భ్యః - చతుర్భ్యః - చతుర్ణాం - చతుర్షు. స్త్రీలింగము లో
చతస్రః - చతస్రః - చతసృభిః - చతసృభ్యః - చతసృభ్యః - చత
సృణాం - చతసృషు॥ నపుంసకలింగము లో చత్వారి - చత్వారి॥
తక్కినది పుంలింగముతో బాటే నడచును. నకారాన్తః త్రిలిం
గేషు సమానః నిత్యబహువచనః (పంచన్) శబ్దః - అయిదు;
అయిదుగురు. పంచ - పంచ - పంచభిః - పంచభ్యః - పంచభ్యః
పంచానాం - పంచసు॥ మూడులింగములలోను ఇటులే నడచును.
షకారాన్తః త్రిలింగసమానః; నిత్యబహువచనః (షట్) శబ్దః =
ఆర్వురు; ఆఱు. షట్ - షట్ - షడ్భిః - షడ్భ్యః - షడ్భ్యః - షణ్ణాం -
షట్సు. మూడులింగములలోను ఇటులే నడచును. (సప్తన్)
శబ్దము మొదలు (నవదశన్) శబ్దము వఱకును నకారాంతనిత్య

ఉపాయపచనములే. మూడు లింగములలోను ఒకవిధముగా నడచునవే. (పు. చ.) శబ్దములతోబాటు చెప్పఁదగినవి.

పిచ్ఛిలః=జిడ్డుగల ఉపానత్కారః=చెప్పులుకుట్టువాఁడు
పైచ్ఛిల్యం=జిడ్డు నాలపాత్ర్యః=... పుట్ట
వీరణం=అప్పరుగడ్డి వ్యాఘ్రః=బార

వల్లభరాయస్య కతి పుత్రాః కతి పుత్రికాః? త్రయః పుత్రాః, తిస్రః పుత్రికాః, సర్వే సమష్ట్యాం షట్. అహో వల్లభరాయస్య భార్యా జీవతిరే. అబహ్వాగచ్ఛన్ తౌ దంపతీ ఉభావపి సుఖేన స్తః. ఏతస్మిన్నేవకాలే కోఽపి అపద్రే వల్లభరాయస్య పత్నీ స్వర్గలోకం గతా. ఇదం వచనం సత్యమేవ. కిం తు సా న మృతా; పరంతు ఏకస్మిన్ దినే సా కాకసంగం అపశ్యత్; తత్ప్రభృతిబహిరాస్థాం మృతేతి వార్తాం గ్రామే అపాతయన్. తథాపి! వల్లభరాయః అతీవ అదృష్టశాలీ. అహో తస్య కిం! తజ్జ్యేష్ఠపుత్రః న్యాయవాదిపరీక్షాయాం ఉత్తీర్ణః. నూతనస్యాపి తస్య అభ్యాసః సమ్యగేవ వర్తతే. ప్రతిమాసం శతత్రయాత్ న్యూనం నసంపాదయతి. ఉపర్యేవ సంపాదయతి. కింతు తస్య గర్వో స్వఫలదాయీ! అద్యైవ తస్య పుత్రోత్సవః ఆసీత్. అహో వల్లభరాయః పౌత్రమప్యంకమారోపయత్ హా! సత్యమస్తి. ద్వితీయపుత్రః కిం కరోతి? చెన్నపురే బి.ఏ. కక్ష్యాం పఠతి. అరే యుష్మాకం మహిషీ ప్రసూతా కిం? ప్రసూతైవ సప్తదినాన్యభవన్. కింశిశుః? బలాయః. చేత్యం యుష్మాకం క్షేత్రే మస్తిఖలు; కృషికర్మణి ఉపయుజ్యతే. యుష్మన్మహిషి

కియత్యః పయస్యతి ? నేకమితః పాదగ్రిరి గావా, అరే కతి
థా ప్రసూతిః ? ఏషా తృతీయా ప్రసూతిః. ప్రాయశః మహి
షీణాం ద్వితీయప్రసవ ఏవ క్షీరాభివృద్ధిః దృశ్యతే; తృతీయ
ప్రసవే క్షీరేణ పుష్కలేన భవితవ్యం ఖలు! సత్యం తత్రాపి వ
యమప్రతికే ? స్తనాన్యస్య భలాన్యస్య ప్రసూయ; ప్రతిదినా
శరీరపుష్టి రాయాతిచేత్ క్షీరవృద్ధి ర్భవిష్యతి. కింవా అస్తి
స్వభావే అనుకూలవృష్టభావాత్ తృణసమృద్ధి ర్నాస్తి.
తత్రైవ విపణిం గత్వా యత్రకుత్రవా లభ్యతేచేత్ వక్షంపిణ్ణా
పూలం ఆణకచతుష్టయస్య వా ఆణకపంచకస్య వా క్రీత్వా
మహిష్యై యచ్ఛామః, పీరణేన క్షీరవృద్ధి ర్న భవతీత్యాహిక!
అరే కిం తత్! బహవః పుమాంసః పిబిత్వా కోలాహలం
కుర్వన్తి (చతుష్కసమీపే కోసేటయుద్ధ) ? అహం గత్వా
విచార్యాగమిష్యామి. ఆః, కమపి నాస్తి; బలిద్ధాచార్యం అధి
కారికపురుషాః హస్తయో ర్బద్ధ్వా సభాస్థానం నయన్తి.
హహోహో బలిద్ధస్య దశా ఏతావత్పర్యంత మాగతావా!
ప్రియతాం తాండేయః, అస్మాకం కిమర్థం ? యుష్మాకం
మహిష్యాగ పయసి వైజాత్య మస్తివా నవా ? అస్తి అస్తి!
అతీవ చిక్కణంచ పయః. తర్హి నవనీతమపి సమ్యగేవ
లభ్యతే. హారిద్రాణాం క్షీరబాహుళ్యేన ప్రయోజనం
నాస్తి; నవనీతాధిక్యే అనుదినం గృహే ఘృతం పర్యాప్తం
భవేత్. మహిషీసద్భావేపి పునః ఘృతం క్రీయతేచేత్ కో
లాభః! సత్యం సత్యం. అరే బలిద్ధాచార్యస్య కి మాయాత
మిదానీం ? వదామి శృణు. పరిపూర్వేద్యుః ఏకః ఆకాశే

రామలేఖః కక్కయ్యశ్రేష్ఠిహస్తం గతః కిల; తస్మిన్ లేఖే
తాతాచార్య విషయే అతీవ నిందాయుక్తవచనైః సహ
నానా కావా వార్తాః లిఖితాః కిల తాని వచనాని అస్మాభిః
శ్రోతుమపి న యోగ్యాని కిల. అపిచ తాతాచార్యస్య బహిష్కార
ఇతి; యది తాతాచార్యః వివాహసమయే ఆగమిష్యతి, చేత్
బ్రాహ్మణాః సర్వేఽపి వివాహమండపాదుత్థాయ వివాహం
సర్వమప్యభాసంకృత్వా బహిర్గచ్ఛేయుః ఇతి చ లిఖితమస్తి.
తత్పూర్వమేవ కక్కయ్యశ్రేష్ఠీ తాతాచార్యకుటుంబం శిష్యైస్సహ
వివాహార్థమాగంతవ్యమితి ఆహ్వానం ప్రేషితవాన్,
పరేద్యవి ఏషః లేఖః ఆగతః. అనంతరం కక్కయ్యశ్రేష్ఠీ కిం
కర్తవ్యతామూఢస్సన్ కరణం రాఘవరాయం ఆహ్వాయ్య ఏత
ద్వృత్తాంతం సర్వమపి రాఘవరాయాయ న్యవేదయత్, లేఖం
ఉత్తరమపి కరణాయ అదర్శయత్. తస్మిన్నుత్తరే ఆశా
రామస్య నామలిపి నాస్తి అంతతః. కరణః అతీవ బుద్ధిమాన్
ఖలు; లిపివైఖరీం పునః పునః దృష్ట్వా ఏషా లిపిః బలిద్ధ
సంబంధినీతి నిశ్చిత్య తత్క్షణమేవ తాతాచార్యగృహం ప్రత్యా
గత్య తాతాచార్యస్య బహిష్కారవృత్తాంతం న్యవేదయత్.
అనంతరం తాతాచార్యః ధైర్యేణైవ మదర్థం కక్కయ్య
శ్రేష్ఠినః వివాహభంగః మాభూత్; అహం వివాహార్థం
నాగమిష్యామీత్యుక్త్వా అనంతరం రాఘవరాయం ప్రాహి
ణోత్. అరే లంబోదర! తాతాచార్యః చతుశ్శాస్త్రవేత్తా,
మహావిద్వాన్; చేత్కిం ఏకైకస్య ఏకైకగ్రహాచారః. సః
బ్రాహ్మణైః నిర్దిష్టః; ఏకం వదామి శ్రుణు. పశ్చిమోత్తరే

అహంత్రిస్త్రోవా పుంసాం గృహస్థాశ్రమేణ సాకం ఆగమిష్య తీతి మమాభిప్రాయః ఓహో, అనంతరం కిమాసీత్ ? కరణః తత్క్షణమేవ కర్కట శ్రేష్ఠిగృహం గత్వా [కరణస్యాపి బలిద్ధాచార్యే పదభిప్రాయః నాస్తి] 'వివాహముహూర్తః ఇదానీం అంతరితః' ఇతిసర్వేషాం బాంధవానాం ఆప్తానాంచ సమీపం వార్తాపత్రికాముఖేన సందేశం ప్రేషయేతి కర్కటయ్యశ్రేష్ఠిన మవోచత్. శ్రేష్ఠీ కరణస్య వాక్యం నలంఘుతే, తేన హేతునా, పునరపి వార్తాపత్రికాద్వారా శ్రేష్ఠీ వివాహముహూర్తస్య అంతరాయ స్సంప్రాప్త ఇతి ప్రకటీకృతవాన్. వివాహసమయే తాతాచార్యసదృశ పండితాభావే కా శోభా వివాహస్య ? శ్రేష్ఠినః అపి తాతాచార్యే మహాగౌరవం విద్యతే. పశ్చాత్ కరణః ఆకాశరామలేఖవిషయే ప్రచ్ఛన్న వృత్త్యా ఆమూలాగ్రం తస్యామేవ రాత్రౌ వివిధప్రకారైః విచారితవాన్. సర్వస్యాప్యపరాధస్య బలిద్ధ ఏవ మూలకారణమిత్కి, ఆకాశరామలేఖః బలిద్ధకరలిఖిత ఏవేతి, యథార్థీకృతం. పరదినే ప్రాతఃకాలే కరణః గ్రామసభాశాలాం ప్రవిశ్య బలిద్ధాచార్యం ఆహ్వాతుం ఏకం గ్రామసేవకం పంచమం ప్రాహిణోత్కిల. తదా సః గత్వా బలిద్ధాచార్యం ఆహూయ, కరణ స్త్వా [మాకారయతి=పిలుచు చున్నాడు] ఇత్యవోచత్కిల. అనంతరం,బలిద్ధాచార్యః గేహే నాస్తీతి కరణంప్రతి వదేతి, బలిద్ధఏవ గ్రామసేవకం అవదత్కిల. తతః పోతః యథావృత్తం కరణాయ న్యవేదయత్కిల. తతః కరణః పోతస్య సమీపే ప్రమాణేన వాక్యాల మగృహ్ణాత్.

తావత్పర్యంతం అహం, (అత్రోపకం=వింటిని) ప్రాసీం సగళిత హస్తం బలిద్ధం చతుష్కసమీపే అపశ్యం. ఇతః పరం కిం భవిష్యతివా! సమస్తానాం బలిద్ధః బహుజనవిరోధీ ఆసీత్.

అరే లంబోదరుడా! అంత దుర్మార్గుడు ప్రపంచములో పుట్టబోడురా. మూడుమాసముల క్రిందట మా కొంపకు కూడ ఎసరు తెచ్చినాడుగా! అదేమిటండోయి శంభన్న శాస్త్రులుగారూ! నీవు నాకు ముఖ్యుడవు గనుక నీతో చెప్పుతాను. మొన్న గానుధర్మ మూడుంతాము పెండ్లికి కొంచెము పైకము అక్కరయైతే వీనిదగ్గర నోటు వ్రాసి నాలుగువందలు తెచ్చుకున్నాను. రెండేళ్ళు దాటిపోయినది. దానిమీద యొకటియు రెండవయు నోటున యిచ్చు చెల్లులు వేయించినాను. కడవర చెల్లునాటికి [అసల్వాయిదాలు=మూలవృద్ధి] లెక్కచూచుకొని పూర్తిగా చెల్లించి నోటీయవయ్యా అని అడిగితిని. అంతట లోపలికి (వెళ్ళినట్లే వెళ్ళి=గతఇవగత్వా) డబ్బుమాత్రము లోపల దాచిపెట్టుకొని కొంతసేపటికి వచ్చి నోటు ఎక్కడ పెట్టినానో కనపడ లేదయ్యా శంభన్న శాస్తుర్లూ; రేపు మధ్యాహ్నము మూడుగంటలకు వస్తే సావకాశముగా వెదకియిస్తాను; ఇప్పుడు కొంచెము తొందరపని యున్నది. నీనోటుకేమియు భయము లేదులే అని చెప్పినాడు. పోని శాస్త్ర రశీదయినా వ్రాసి యిమ్మని అడిగినాను. అంతట మళ్ళీ లోపలికి వెళ్ళి కలము సిరాబుడ్డి తెచ్చి (కుడిచేతికదివఱకే కట్టుకట్టుకున్నాడు కాబోలు) ఎడమచేతితో, రశీదు వ్రాయుటకు మొదలుపెట్టినాడు. ఇదేమిటండోయి యెడమ చేతితో వ్రాయుచున్నారు, అని నేనడు

గగా, కుడిచేతికి దెబ్బ తగిలినదండీ; అందుచే వ్రాయలేక మీ
తొందరకు ఎడమచేతనయినా వ్రాసి యిత్తామని వ్రాయు
చున్నాను. మీకు అనుకూలంగా వుంటే, వ్రాత మాని
వేస్తాను. రేపటిలోగా నేను కొంప నమ్ముకుని పాఱిపోనులే
వయ్యాస్త్రీ, నీ అమ్మకపు బంగారము గాను. అబ్బె అంతకు
గాదండి; ఏమో డబ్బంతా యిచ్చినాను గనుక, నానోటే నాకు
ఇమ్మంట ఉచితముగదా అని అడిగినాను మీకు చెయ్యి
నొప్పిగానుంటే, శాస్త్రశ్రమ అనక లేచి వెనకి యిత్తురూ నా
నోటు. అయ్యొయ్యో నీయింట పీనుగువెళ్ళ, ఆయుధపెట్టె తాళం
చెయ్యి మా మానిడదగ్గరుందయ్యా, ఆమె పేరంటానికి
వెళ్ళింది, యెప్పటికి వచ్చునో తెలియదు, నేనిప్పుడగత్యముగా
బజారుపనిమీద వెళ్ళుచున్నాను, అంతనమ్మకము లేదే
మయ్యా. పోనీ లేండి, మీ కెందు కంతకోపము, ఆయెడమ
చేతితోనే కాస్త ముక్క వ్రాసి యివ్వండి. ఆమాట యింటా
కనే యెడవరాదూ, జాముపైర యేడిస్తివి. ఇదిగో తీసుకో.
దీనిమీద మీ దస్కతేదయ్యా? అయ్యొయ్యో నీకర్మము కాలా,
ఎడమచేతితో వ్రాయవచ్చునుగాని దస్కతు చేయకూడ
దయ్యా లా ఒప్పదు; నీకేమి బొత్తుగా వ్యవహారము తెలియ
నట్లున్నదే. నీ విప్పుడు యెడమచేతితో వ్రాయగా లేనిది,
దస్కతు చేస్తే నేమి కొంప మునుగుతుందయ్యా! సరే బాగానే
ఉన్నదే; ఇప్పు డీచీటి కోర్టు కెక్కుతుందా యేమిటి? ఈరీతిగా
మా యిద్దరికిన్ని సంభాషణ జరిగినది. తరువాత నెట్లాగయితే
నేమి, ఎడమచేతితోటే నాల్గుముక్కలు గికిదస్కతుచేసి యిచ్చి

నాడు. మరునాడు నేను మధ్యాహ్నము మూడుగంటలకు బళిద్ధాచార్యుల యింటికి వెళ్ళేటప్పటికే యింట్లోనే లేడు. ప్రతికారము పదిరోజులు తిరిగి తుద కొకనాడు పట్టుకున్నాను. ఏమండోయి శంభన్న శాస్త్రుర్లుగారూ, పనిమీద వచ్చినారు, అని నన్నడిగినాడు. ఇంతలోనే మఱపటయ్యా, పదిరోజుల క్రిందనే నానోటు రద్దుచేసి యిస్తానంటివే, అప్పటినుండియు తిరుగగా, తిరుగగా, నేటికి దొరికినావు; దయచేసి నానోటు నాకిచ్చివేతువా, నే పోతాను, అని నే నడిగినాను. నోటేమిటి, ఇయ్యటమేమిటి, నీవు పూర్తి ఫయిసలు చేసినదే నోటెట్లా యిస్తాను? ఇదేమిటో తమాషాగా ఉన్నదే! ఔరా! ఓరి బళిద్ధాచార్యులూ! యెంతవాడవయ్యా, పదిరోజులక్రిందట అసల్ఫాయిదాలు దమ్మిడీలతోటికూడా లెక్కచూచుకొని, నీకిచ్చివేసితినిగాదటయ్యా. అయితే అప్పుడే నోటెందుకు తీసికొని వెళ్ళలేదూ? నోటు ఇనుపపెట్టెలో ఉన్నదనియు, దాని తాళముచెవ్వి మీ యజమానురాలియొద్ద నున్నదనియు, ఆమె యెక్కడికో వెళ్లినదనియు, చెప్పి యెడమచేతితో రశీదు వ్రాసికూడా యిస్తివిగాదటయ్యా. ఆరసీదేది, నేనెన్నడయినా యెడమచేత వ్రాసియెఱుగుదునా? ఆవేళ కుడిచేతి కేదో దెబ్బ తగిలినదనిచెప్పి, యెడమచేతితో వ్రాసి, దస్కతు దగ్గర పేచీ పెట్టి, తుదకు పట్టుబలవంతముమీఁద ఎడమచేతితోనే దస్కతు చేసి ఆరశీదు నాకీయలేదటయ్యా. ఈపురాణమంతా నాకెందుకు, ఆరసీ దిట్లా చూపించు, చూతాము.

ఏతదుత్తరకోశతతమగ పాఠః = నూటనాల్గవపాఠము.

సర్వనామశబ్దములలో, వీఁడు, ఇది, అను నర్థమిచ్చు శబ్దములు సంస్కృతభాషలో ప్రాయికముగా మూడుశబ్దములే వాడుకలోనున్నవి. (అమూడు శబ్దము లేవనగా) (ఏతద్ - ఇదం - అదస్) అనునవి. వీనిలో (ఏతద్) శబ్దము, బాలబోధిని ప్రథమభాగము [౭౯ ౩౮] ద్వితీయభాగము [౨౩-౩౮] పుటలలో వ్రాయబడినది. తక్కిన రెండుశబ్దములను వాక్యములలో వాడితినిగాని ప్రత్యేకముగా శబ్దస్వరూపములను బూర్తిగ వ్రాసియుండలేదు. ఇప్పుడు మూడులింగములలో వానిని బూర్తిగ వ్రాయుచున్నాను.

మకారాంతః పుంలింగః [ఇదమ్] శబ్దః=వీఁడు	మకారాంతః స్త్రీలింగః [ఇదమ్] శబ్దః=ఈమె, ఇది
ప్ర. అయం ఇమౌ- ఇమే	ప్ర. ఇయం- ఇమే- ఇమాః
ద్వి. ఇమం- ఇమౌ- ఇమాన్	ద్వి. ఇమాం- ఇమే- ఇమాః
ఏనం- ఏనౌ- ఏనాన్	ఏనాం- ఏనే- ఏనాః
తృ. అనేన / ఏనేన - ఆభ్యాం-ఏభిః	తృ. అనయా / ఏనయా - ఆభ్యాం-ఆభిః
చ. అస్మై - ఆభ్యాం- ఏభ్యః	చ. అస్యై - ఆభ్యాం - ఆభ్యః
పం. అస్మాత్ -ఆభ్యాం-ఏభ్యః	పం. అస్యాః- ఆభ్యాం- ఆభ్యః
ష. అస్య- అనయోః / ఏనయోః - ఏషాం	ష. అస్యాః-అనయోః / ఏనయోః - ఆసాం
స. అస్మిన్- డిటో- ఏషు	స. అస్యాం- డిటో- ఆసు

మకారాంతనపుంసకలింగః [ఇదమ్] శబ్దః=ఇది.

ప్ర. ఇదం- ఇమే- ఇమాని;

ద్వి. ఇదం- ఇమే- ఇమాని } తక్కినదంతయు పుంలింగము తో
ఏనత్ - ఏనే - ఏనాని } పాటే నడచును.

సకారాంతః పుంలింగః [అదస్] శబ్దః=వీఁడు, ఇది.

ప్ర.	అసౌ	అమూ	అమీ
ద్వి.	అముం	అమూ	అమూన్
తృ.	అమునా	అమూభ్యాం	అమీభిః
చ.	అముష్మై	అమూభ్యాం	అమీభ్యః
పం.	అముష్మాత్	అమూభ్యాం	అమీభ్యః
ష.	అముష్య	అముయోః	అమీషాం
స.	అముష్మిన్	అముయోః	అమీషు

సకారాంతః స్త్రీలింగః [అదస్] శబ్దః=ఈమె, ఇది.

ప్ర.	అసౌ	అమూ	అమూః
ద్వి.	అమూం	అమూ	అమూః
తృ.	అముయా	అమూభ్యాం	అమూభిః
చ.	అముష్యై	అమూభ్యాం	అమూభ్యః
పం.	అముష్యాః	అమూభ్యాం	అమూభ్యః
ష.	అముష్యాః	అముయోః	అమూషాం
స.	అముష్యాం	అముయోః	అమూషు

సకారాంతః నపుంసకలింగః [అదస్] శబ్దః=ఇది.

ప్ర; ద్వి. అదః- అమూ- అమూని;

తక్కిన దంతయు పుంలింగముతో బాటే నడచును.

ఈ క్రింది సర్వనామ శబ్దములు కొన్ని కేవలరూపములు కలిగియున్నను మూడు లింగములందున్న (సర్వ) శబ్దమును పోలియుండును.

విశ్వః=సమస్తము, ప్రపంచము	అవరః=తక్కువవాడు.
దక్షిణః=ఎడమవైపువాడు	అధరః=క్రిందివాడు
పూర్వః=మునుపటివాడు	ఉత్తరః=పైవాడు
పరః=పరాయివాడు	స్వః=తాను, తన
అపరః=మఱియొకడు	అంతరః=లోపలివాడు

అకారాంతములగు (కతర-కతమ-అన్య-అన్యతర-ఇతర) శబ్దములన్నీ, నపుంసక ప్రథమా, ద్వితీయా, ఏకవచనముల యందు మాత్రము (కతరత్-కతమత్-అన్యత్-అన్యతరత్-ఇతరత్) అని యుండును. తక్కిన లింగవచన విభక్తులలో సర్వశబ్దముతో పాటే నడచును. అనగా, శబ్దము తుదిని తకార ముండదు.

కతరః=ఇద్దరిలో నెవడు ?	అన్యః, ఇతరః=ఇతరుడు
కతమః=అనేకులలో నెవడు ?	అన్యతరః=ఇద్దరిలో నొకడు

ఏతే పుమాంసః కిమర్థం ఆగతాః? తత్ర ద్వౌ పుమాంసౌ దృశ్యేతే వా నవా, తయో రుభయో రేకః పూర్వేద్యుః రాత్రౌ రాఘవరాయస్య గృహే ప్రవిశ్య కాంచి ద్భూషణా న్యచోరయత్కిలం. తయోః కతరః అచోరయత్? పశ్య పశ్య, వామకపోలే ఏకః జటులః (పుట్టుమచ్చ) దృశ్యతే ఖలు; సఏవ. అరే! సః బ్రాహ్మణ ఇవ దృశ్యతే ఖలు రే! చేత్కిం, సర్వవిషయేష్వపి బుద్ధికౌశల్యం బ్రాహ్మణస్యైవ

అధికం తేన కారణేన చాతుర్యపి పాండిత్యం (సంపాదితవాకః
ను......చెను) అహం బ్రాహ్మణః, భూమహిళా న్నపిలబ్ధానివా?
సహింగహో, భూమహిలాభే అసౌ కుత్ర కిమర్థం దృశ్యతే? ఇతః
పూర్వమేవ కారాగారం ప్రావేక్ష్యత్. తత్ర కిమర్థో౽యం
కోలాహలః? అధికారికపురుషైః తర్జనభర్జనాదికం క్రియతే
చేత్, ఘాతాకథం వా వస్త్రాణి లభ్యంతే కింవా ఇతి, రాఘవ
రాయః ఇమౌ బ్రాహ్మణౌ అధికారికపురుషేభ్యః అర్పితవాన్.
అంబాగారాతో౽పి లాభో నదృష్టః. భోభోః శంభన్న శాస్త్రిణః!
కన్యాయశ్శోత్రియస్య వివాహః ప్రస్తుతే పశ్చాత్పతితః ఇతి
పత్రికాయాం ప్రచురితం. అపిచ బళిద్దాచార్యే మాటలేఖనా
పరాధః పత్రికాణాం స్వీకృతః కిల. అస్మిన్నేవసందర్భే = ఇది
ఇట్లుండగా) తాతాచార్యేణ బళిద్దాచార్యోపరి మానభంగ
ప్రతిఫలార్థం అన్యః అభియోగః ఆనీతః కిల. ప్రథమాభియోగే
రాఘవరాయః వాదీ, ద్వితీయాభియోగే తాతాచార్యః వాదీ.
ప్రాడ్వివాకస్తు నిష్పక్షపాతః, యథార్థోద్ధర్తాచ. పూర్వేద్యు
రేవ విచారణదివసః; కిమాసీద్వా? రే నారాయణ! అహం
వేద్మి; వదామి శృణు. ప్రాడ్వివాకః (కిమపివా భవతు=ఏమైనా
కాని) బ్రాహ్మణాన్ (పశ్యత్పశ్యత్=చూస్తూచూస్తూ) శిక్షితుం
నశక్నోతి. అతః పునరపి, - సంధిర్భవిష్యతి కింవేత్యాశయా-
పంచదశదినాన్యవకాశ మయచ్ఛత్. అనుపదమేవ బళిద్దః
కరణస్య గృహం గత్వా తస్య పాదయో రపతత్. అనంతరం
కరణః తేనసహ తాతాచార్యగృహం గత్వా తాతాచార్య
పాదయోరపి బళిద్దం అపాతయత్. తతః ఉభయాభియోగ

స్యయ ప్రతిఫలతయా కరణశాలాచార్యో శిఖావపి సహస్రం
సహస్రం గృహీత్వా ఏకం సంధిపత్రం లిలేఖ; ప్రాడ్వివాక
సన్నిధౌ సమర్ప్య అభియోగద్వయమపి [ఉపసంహృతౌ = ఎత్తి
వేసికొన్నారు] మహాన్ సంతోషః, మహాన్ సంతోషః మహా
దగదాహః ఇదానీం అర్ధభాగేన శాంతి మాగమత్. ఇతోఽప్యర్ధ
భాగావశిష్టః క్రియతాం స గర్దభీసుతః. శ్లో॥ అత్యుత్కటైః
పుణ్యపాపై రిహైవ ఫల మశ్నుతే- ఇతిన్యాయేన పుణ్యంవా
పాపంవా అత్యుత్కటం చేత్ తత్ఫలం మనుజః ఇహలోక ఏవ
ఆప్నోతి. తస్మైవ కరణశాలాధిష్ఠానేఽపి మమ మహాసంతోషః.
తాదృక్ తుచ్ఛస్వభావః పురుషః చతుర్దశభువనేష్వపి నాస్తీతి
మమాభిప్రాయః. ఓహోహో! అప్పంభట్టావా! ఆగచ్ఛతా
గచ్ఛత, నమోనమః నమోనమః ఇతోపరి [ఆస్యతాం =
కూర్చుండబడు(గాక.)] కో విశేషః? బలిద్ధాచార్యస్య క్షురకర్మ
వినా అన్యో విశేషః కః? అస్మిన్దినే [యుత్రత్రభవతేఽపి = ఎక్కడ
విన్నమూ]బలిద్ధాచార్యవృత్తాంత ఏవ; లోకకంటకః ఖలు సః,
తేన కారణేన సర్వేషామపి పాయసభోజనమివాస్తి. భోః
శాస్త్రిన్! ఏతత్ప్రాయశ్చిత్తం తస్మై నాలమితి మమాశయః.
సత్యం సత్యం తస్య ద్వీపాంతరవాసో వా, మరణశిక్షా వా
భవేచ్చేత్ తదా పౌరా స్సర్వేఽపి సుఖం స్వపంతి. తావత్పర్యం
తం, తస్య దౌష్ట్యం నశామ్యతి. అప్పంభట్టా! తవ కిమపకృతం
తేన జాల్మేన? మమాఽపి ప్రాయశ్చిత్తం అభవిష్యదేవ; ఏత
దంతరే కోఽవా దేవః అంతరాయభూతః. అస్తునామ; అపరంశ్రుణు.

భూర్యేద్యూత్కరాత్రౌ, కరణస్య గృహే చౌర్యం బళ్లిద్దద్వారైవ అభూత్కిల. కింవా కో వేత్తి?

మొన్నటి దొంగలలో [illegible]లో నొకడు బళ్లిద్దాచార్యు లవ ద్వారపురుష్తిమేమట. అందుచేతనే ఈ దొంగతనమునకు మూలము బళ్లిద్దాచార్యులే అని అనుమానపడుటకు వీలయినది. ఆనాడే తాతాచార్యుల యింటికికూడ కన్నము వేసినా రంటగాని, ఇంతలోనే తాతాచార్యుల అత్తగారు దగ్గినదట. ఆమెకు మూడుమాసములనుండి దగ్గు. ఆమెకు దగ్గు రోగము వస్తేనా [పీడపోయిరిగాని = పీడాపసరతు కింతు,] ఆనాడు తిరువణి తిరుచూర్ణపు బుట్టలతోనే దొంగలు పారి పోయినారు; లేకుంటే, ఆకన్నమునకు బారెడుదూరము లోనే రాజమహేంద్రవరపు పేకపెట్టెనిండా చింతపండు ముద్దవలె రెండువేలరూపాయీలకు నగకట్టిపెట్టి అగోడదగ్గర గానే పెట్టిఉన్నదట. దైవానుగ్రహముచేత నది వాళ్ళచేఁ జిక్కలేదు. పెట్టెదగ్గరకు వచ్చినారటగాని, ఆమెదగ్గు వినఁబడఁ గానే, పెట్టెదగ్గరనుండి పారినారఁట. అప్పుడు కొంచెము, (అలికిడి=శబ్దః) అయినదఁట— జేగంటలాగు దీపము వెలుగు తూనే ఉందఁట. అందుచేత నాంచారమ్మ కళ్లు తెఱచిచూచే సరికి తాటిచెట్లలాగ ఇద్దరు మనుష్యులు పారుచున్నట్లు కనఁ బడ్డదఁట. అంతట నెవరు వారు ఎవరు వారని నాంచారమ్మ పలుకరించినదఁట — ఈమె యెప్పుడూ ప్రత్యేకముగా వేరే గదిలో నుండునది— నేనే నేనే అని జవాబు చెప్పుచూ పారి నారట. మొదట ఆమె బళ్లిద్దాచార్యులగారేమో అనుకొని,

యేమి తమాషా అయ్యా? పిలుస్తుంటే పోతావు, అని అన్నదటం అడివఖకే, యెందుకో, ప్రక్కగదిలో నున్న తాతాచార్యులను తిరువెంగళమ్మకూ మెలకువ అయ్యే యున్నదట. తల్లిమాటలు వినుచునున్నదట. మీ యమ్మ యెవరితోనే అర్ధరాత్రివేళ మాట్లాడుచున్నది? అని తాతాచార్యులగారు భార్యనడిగినారట. అయ్యో! కలవరిస్తున్నావా యేమిటే, అని తిరువెంగళమ్మ అంటూ లేచి, తల్లి గదితలుపు తీయుంచికొని లోపల ప్రవేశించి చూచేసరికి పెట్టెకు కొంచెందూరములో గోడకు పెద్దకన్నము కనబడ్డదట. ఇంతలోకే (ఆలగోడు బాలగోడు= పశువిలాపః శిశువిలాపః) అయినది. తరువాత దొంగల్దొంగలని మగడు పెండ్లాము అత్తగారూ ముగ్గురు అరచినారు. ఇరుగు పొరుగువారు వచ్చినారు. దొంగలు పోయి అడివఖకే గంటన్నర అయినది. అప్పుడే గడియారము మూడు కొట్టినదట. ఏమేమి పోయినదో చూచుకోండయ్యా అని అందులో నెవరో అన్నారు. ఇల్లంతా దీపాలుపెట్టి వెతుక్కున్నారట. తిరుమణి శ్రీచూర్ణపు బుడ్లు తప్ప మరేమియు పోలేదట. ఇంతకూ, తాతాచార్యులు పెట్టిపుట్టాడు, అదృష్టవంతుడు, అతనిసొమ్ము అతనికి దక్కినది. అతని అదృష్ట మేమిటి, యెప్పటికైనా బలిష్ఠుడే అదృష్టవంతుడు, ఆ సొమ్ము వానికి దక్కదే. కాకపోతే తాతాచార్యులు మంచి విద్వాంసుడు; మామగారి కాలూకు శిష్యసంచారం చెడిపోతుందేమో అని నాంచారమ్మ తెచ్చి ఆయనను యింట్లో పెట్టుకున్నది; తల్లి బిడ్డలు ఆయన నోరు కట్టివేసినారు; ఏనాలుగేండ్లకో ఒకమారు సంచారము

పెళ్ళాడా అంటే బస్తాలతో తెస్తాను; కాని నాంచారమ్మకు చదువు బాగా వచ్చు; మంచి లెక్కమనిషికూడా. అందు చేత చిల్లిగవ్వకూడా తేడా కాకుండా లెక్కవేసి అల్లుడు గిల్లుడు అనే మోమోట మేమాత్రమూ లేకుండా సొంతము గానే జాగ్రత్తపెట్టుకుంటుంది; కాకుంటే ఆయన పాండిత్యము వల్ల నెక్కడనైనా విడిపించాదన వస్తే అనుకొని. ఏమయితే నేమిలే, ఈయన గారే వేరెవరున్నారు?

పంచోత్తరశతతమః పాఠః=నూట అయిదవ పాఠము.

మజ్జికా } =మజ్జిగ
మర్జికా }
మూలకః=దిబ్బ
మూలాతృణకం=కామంచిగడ్డి
మాళికా=మహాడీ
మాడిః-స్త్రీ=మహాడీ
మిదచ్ఛకః=అగసాలిదిమ్మ
మిరంజీకః=రాజులమిరాసీగ్రామం
మూలకం=ముల్లంగి

పితున్నః=చెంచలిచెట్టు
మోచకః=మోజా
మంటకః=గోధుమరొట్టె
మహానాగః=పొన్నచెట్టు
మణికాచః=వెంపలిచెట్టు
మితంపచః } పీనాసి
ముష్టింపచః }
మజ్జా=క్రొవ్వు
మంజు-త్రి=అందమయిన

ఓంకారనదీతీరే చంపావతీనామ కాచన పురీ వర్తతే. తస్యాం పుర్యాం అకటావికటాఖ్యః రాజా, అవ్యక్తాభిధః మంత్రీచ స్తః. తస్య రాజ్ఞః ములపరునామకః ఏకః మిరంజీకః చంపావత్యాః అనతిదూరఏవ వర్తతే. తస్మిన్ గ్రామే శివశంకరశాస్త్రినామా శవవాహకః బ్రాహ్మణః ఆసీత్. సః శవాన్ (వాహంవాహం=మోసిమోసి,) దశసహస్రరూప్యకాణి

సమార్జయత్. తస్య భార్యా అతీవ అమాయికా, వైష్ణవ్య్ర
సావిత్ర్యా ఆసీత్. దైవానుగ్రహేణ బహుతిథే కాలే గతే
గయితేనేమి ఆశాన్య లేకుండా పోయింది. అవునూ వైద్యమంత వాడుకా [illegible]! మనవిచేసెను. ఈ ఏమి తమాషాగా ఉల్లాసిగా చేస్తున్నారుగదా! సరే అన్నుత్తరమేమిటి? ఏమంటి [illegible] [illegible] [illegible] మీరా [illegible] అంటే [illegible] కూడా మనయింటికి వస్తాడట. ఆ అ! అంటామాటా [illegible]! ఏమిటి అన్నుత్తరం నాకేట్లే తెల్సుతుంటూను. విన్నానే చెప్ప విన్నా నలేదా. ఇటుగో ఇటుగో [illegible] ఉత్తరం. జోస్యులుగారు చదువుతారుగా. నాయనా! చెప్పిచెప్పితే ఒకటి [illegible] [illegible]టూ? నీవే చదువు నాయనా. [illegible] = [illegible] [illegible] చదువుతున్నా వినండి. ముఖ్యమైన మాట [illegible] వస్తాను; [illegible] ఉంటాడో [illegible] పైన పయొన్న! వీడు ప్రాయశ్చిత్తః [illegible] ఉంటాడు. [illegible] [illegible] కింత [illegible] ఉండదు. [illegible] కూడా [illegible] చదువుకోనే ఉండవచ్చును. మన అనాథక శాస్త్రిని ఎరిగి తద్ద్వారా మనలో [illegible] ఉంటాడని నానమ్మకము: పౌత్రావాలులకు ఇట్టికుయుక్తు లుం డవ్యాండ్లలో నెన్నో చేస్తే ప్రాణమిస్తారు, [illegible] కష్టంగా ప్రాణాలు తీస్తారు. వాళ్ళ వ్యవహారమంతా హామేషు మే, రెండే మాటలు. వాడిమూండమాటకి; వాడెవడయితే మనకెందుకు! ఇప్పు డెన్ని గంటలయినది? రెండు గంటలయినవి. చదువు పత్రి [illegible]ం చదువు. వినండి. శ్రీరామశుభమస్తు. గంగోత్రి. ప్రభవ నామ సం|| భాద్రపద శు|| పంచమీ స్థిరవాసరః; శ్రీమద్వైజనపా జన అధ్యయనాధ్యాపన దానప్రతిగ్రహాదాప షట్కర్మనిర

ఖానాం అస్మత్ప్రియతర పూజ్యచరణానాం చరణసన్నిధిం
యుష్మత్ప్రియజామాతా అనామకేన సప్రణామశతం ప్రహీ
ణో లేఖః. శుభముభయత్రోపరి. అహో వివాహకాలే యుష్మ
చ్చిరంజీవిన్యాః చాకచక్యాభావం వీక్ష్య వివాహావర్షమధ్యఏవ
అస్మత్పిత్రోః మరణంచ వీక్ష్య యుష్మచ్చిరంజీవినీ తైలపాదేతి
తాత్పర్యం మమ మన స్యభవత్. మాఘమాసే నిమేషాన
న్తరం కాశీపురీప్రవేశాదారభ్య ఏతత్షణ్మాసా భాగత్రయాత్మి
కాం బాలబోధినీం కాశీకృష్ణాచార్యేణ విరచితాం పాలయా
యుష్మజ్జాయయా మత్తో అధ్యగీగపం. తావన్మాత్రేణైవ సంస్కృ
తభాషాయాం సంభాషితుం శక్తా ఆసీత్. తైరేవాచార్యైః విర
చిత ప్రకటితా మాతృభాషాసందిశాః ఇదానీం అధ్యాపయామి.
తేన కారణేన వ్యాకరణవిషయాశ్చ తయా అనాయాసేన
గృహ్యంతే అపిచ తస్యాః బుద్ధికౌశలం అతీవ మే మనస్సంతో
షదాయక మాసీత్. కాశీనగరే అస్మద్గృహే తస్యాః ప్రవేశ
క్షణ మారభ్య మమచ దశా అతీవ సుఖదాయినీ దృశ్యతే.
మాసచతుష్టయాత్ప్రభృతి గంగోత్రీసంస్కృతకళాశాలా
యాం ప్రధానపండితపదవ్యా మస్మి. ప్రతిమాసం శతద్వయ
మితం వేతనం లభ్యతే మయా. ఏతత్సర్వమపి యుష్మత్తన
జాయాః భాగధేయేనైవ సంపన్నమితి మే మనసి నిశ్చయః.
ఇదానీం సప్తమమాసః ప్రవిష్టః అహం అస్య మాసస్య
విశ్రాంతిసమయత్వాత్, సభార్యః ప్రస్థాయ యుష్మద్దర్శ
నార్థం ఆగచ్ఛామి యుష్మదంతికం. ప్రాయశః ఆగామి ఆశ్వ
యుజశుక్ల ద్వితీయా గురువాసరే ప్రాతః ధనుర్లగ్నసమయే

తస్మిన్ దంష్ట్రిదర్శనలాభః అపరయా స్వంపత్న్యా ఇతియస్మిన్ ఇతః పూర్వం మయా యుష్మత్ప్రేషణాత్ ఆచరితాః మనో వాక్కాయ కర్మాః అపరాధాః మతిమత్ మంతవ్యాః ఇత్యర్థ యామి. అహంతు పితృహీనః సంజాతః. యస్మిన్ తేన దంపతిభ్యాం సమర్థా మమ పితృస్థానే స్థాస్యతి భూయో భూయో అభ్యర్థయే. తిస్ర ఇషవః పైపవాసు (శ్రీ ఖ... నిస్స్ర రౌలదీ) యమనాద్యా ఉత్పన్నాః వింశతి రామచంద్రః అనా ... కం అభివాన్వస్య మధ్యాస్థాన మాక్రమ్య తత్రస్థితానాం ... నిజయాత్రాంతాని రంధ్రాణి (రేచయిత్వా ఖా ఖేమ్ అత్రత్య స్వాయమేవ ప్రసిత్వా కంచా అనిర్వాచ్యం పరాపం ... ప్రాప్తిః ఉన్మాద మాః ... వయిత్వ దృశ్యతే మాం ... కృత్వా సర్వ్య తీవ స్ఫురంతి ప్రాణానపి శరీరా ... స్ఫురంతీవ నేత్రే సమీలయతీవ కర్ణౌ వదథా ... మయా మృదసోపేతభోజనం కారయతీవ శ్రీమత్యా ... లయా మయా ఉద్ధారయతీవ అస్తి కంచుకం ... మాన్య. గృహే చైతన్యమాసచతుష్టయం శ్రీమత్యా ... శ్రీబాలయనిర్మాణాంగీకారమాత్రేణ వైతాన్యతానందో దయాళవః! నిర్మాణే కృతశో లభ్యేతవా! నిర్మాపయ దేవా లయా. మామా! అలయద్వయనిర్మాణ మతిః పూర్వమేవ నిర్ణీతం. నిర్మితయో రాలయయోః సార్వకాలికోత్సవాది మహా వైభవార్థం త్వయా దత్తం ధనం మాన్యరూపేణ పరి రక్షాయ్యతే. మహాన్ సంతోషః మహాన్ సంతోషః. అహం పాపాన్ముక్తః ఖలు! తీరపి ముక్తః. అహో ఇతవ బాలకా తా

నగరగ్రామమాగత్య. అ. సూతమాయాంతం గ్రామమాగత్య! సభార్య
స్య శంకరశాస్త్రి అస్మత్పురే నిలచేదేవాగుర వేశ్యాంగనయా
స్వామి ఉక్త చిదంబరశాస్త్రిణః అజ్ఞానుసారేణ ఉద్ధారితో౽యం
శ్రీలక్ష్మీహయగ్రీవయోః ప్రీతయే చతుస్సహస్రప్రమితం ధన
అస్మిన్నేవ గ్రామే ద్వితీయదివసే మమ హస్తే సమర్ప్య జీవన్ము
క్త ఇవాభవత్. నవఘంటాః ప్రహ్రియంతే. భోగాగ్రామశా
అలయమద్యైవ ఘంటానాదః శ్రూయతే; యువాం పాఠశా
లా లేఖకః. సత్వాదిం సర్వస్యాభాగ్యలక్షణసంపన్నౌ సా
గ్రామకుంకుమశోభితాంగౌ మహాలక్ష్మీసమానాంగౌ మమ శ
శ్రీమదీయా సమస్కారాః శ్రావణ్యంతాం. అ
స్థాపయతే శకటం; ఏష్వైవ బాలః కోసురే బహిః. అహా
అనామకశాస్త్రి సకళత్రః సమాగతో౽స్తి. మాహా
మాహా! ఆగతౌ అంబే బాలనాయకౌ సర్వాభరణభూషితే
మమశ్వశ్రూం ప్రతి శ్వశురం ప్రతి లక్ష్మీనారాయణావివ
వందావహే గురుచరణౌ. అహో అహో మహాభాగ్యేన
మానవానాం వృద్ధదంపత్యోః ఆవాం గాఢం ఉపగూహేథాం
వత్సౌ! చిరం జీవతం! సమస్తసన్మంగళాని భవంతు! శ్రీలక్ష్మీ
హయగ్రీవః ప్రసన్నో భవతు!

ఇతి శ్రీబాలబోధినీ తృతీయభాగః సంపూర్ణః.

శ్రీలక్ష్మీహయగ్రీవార్పణ మస్తు.

శ్లో. శ్రీహయగ్రీవకరుణాబలా ద్భాగత్రయాత్మికా
కాశీకృష్ణేన రచితా పూర్ణాఽభూ ద్బాలబోధినీ.



వ్యాకరణవిషయః



సంధిప్రక్రియా

సంస్కృతభాషయందు, అఆదులు అచ్చులనియు, క్ ఖ్ ఆదులు హల్లులనియు, అచ్చులయొక్క, హల్లులయొక్క సమూహము వర్ణసమామ్నాయమనియు వ్యవహరింపఁబడును. పరభాషలయం దెట్లున్నను, ఈభాషయందు 'సంధి' ముఖ్యముగఁ జెప్పఁబడియున్నది. వచనకావ్యములయందు సంధి యత్యవసరము కాకున్నను బద్యకావ్యములయం దావశ్యక మగుటచేతను, దానిని బాటించుటవలన, ఉచ్చారణసౌకర్యాదిసౌకర్యము లనేకము లుండుటచేతను సంధిప్రక్రియనుమాత్రము తెలిసికొనియుండవలెను. కావున నీక్రిందఁ గొంతవఱకు దానిని వివరింపఁబూనితిని. (సంధివిషయక మగువిశేషజ్ఞానము మా "శరద్రాక" వలన సులభ మగును.)

౧. సూ॥ సంధి యనఁగా రెండువర్ణముల కలయిక.

ఉ॥ మమ + అత్ర = మమాత్ర - అయినది.

వివరణము - 'మమ' అనుపదములోని, తుదివర్ణమయిన, అకారమును, "అత్ర" అనుపదములోని, మొదటివర్ణమయిన అకారమును, గలిసి 'ఆ' అయినవి. ఇట్టిసంధిని 'అచ్ సంధి' అందురు. ఈ 'అచ్సంధి' ప్రభేదములను గొన్నింటిని (అయిదింటిని) ఈక్రింద వ్రాయుచున్నాను.

౧. సవర్ణదీర్ఘసంధి; ౨. యణ్సంధి; 3. గుణసంధిః ౪. వృద్ధిసంధి; ౫. అయవాదేశసంధి.

౧. సవర్ణదీర్ఘసంధి

౨. సూ. "అక్కు" కంటె సవర్ణము పరమగుచో దీర్ఘము వచ్చును.

వివ॥ ౧. అ-ఇ-ఉ-ఋ-ఌ - అను వర్ణములు హ్రస్వములుగాని, దీర్ఘములుగాని 'అక్కులు' అనబడును. అనఁగా—అఆ-ఇఈ-ఉఊ-ఋౠ-ఌౡ, వర్ణములు అక్కులు.

వివ॥ ౨. సవర్ణములను చెప్పెదను. అక్కులని వ్రాసి చూపఁబడిన జంటలలోని వర్ణము, లోకదాని కొకటి సవర్ణము లనఁబడును.

తాత్పర్యము॥ 'అ' యనుదానికి, 'ఆ' కారమూ సవర్ణమే, 'అ' కారమూ 'సవర్ణ' మే. 'ఆ' యనుదానికి 'అ' కారమూ 'సవర్ణ' మే, 'ఆ' కారమూ 'సవర్ణ' మే. ఇట్టులనే మిగిలిన జంటలలో నెఱుంగునది. ఇది సవర్ణస్వరూపము. ఇంతట అతఁడు రెండవ సూత్రమువలనఁ దేలిన సారాంశ మేమనఁగా, అకారమునకు అకారము పరమైనను ఆకారము పరమైనను, ఆకారమునకు అకారము పరమైనను ఆకారము పరమైనను, ఆ రెండు వర్ణములునుఁ గలిసి 'ఆ' కారము (దీర్ఘము) గానే వినఁబడును. ఇటులే తక్కిన అక్కులకును సంధి జరుగును.

అ ఆ లకు

ఉదా॥ రామ + అనుజః = రామానుజః

అమిత + ఆనందః = అమితానందః

అంగనా + అధరః = అంగనాధరః

కాంతా + ఆననం = కాంతాననం

ఇఈలకు

దధి + ఇదం = దధీదం. ముని + ఈశ్వరః = మునీశ్వరః.
శచీ + ఇయం = శచీయం. గౌరీ + ఈశ్వరః = గౌరీశ్వరః.

ఉఊలకు

బహు + ఉపకారం = బహూపకారం. మధు + ఊర్జితం = మధూర్జితం.
వధూ + ఉదరం = వధూదరం. చమూ + ఊనం = చమూనం.

ఋౠలకు

పితృ + ఋణం = పితౄణం. ధాతృ + ౠః = ధాతౄః.
తౄ + ఋకారః = తౄకారః. కౄ + ౠ = కౄ.

యణ్సంధిః

౩. సూ. ఇక్కునకు అసవర్ణము పరమగుచో యణ్ణగును.

వివ॥ ఇఈ-ఉఊ-ఋౠ-ఌౡ- ఈ నాల్గుజంటలును, ఇక్కు లనంబడును. య్-వ్-ర్-ల్- ఈ నాల్గువర్ణములును, యణ్ణు లనంబడును. అసవర్ణములం దెల్పెదను.

అఆ-ఇఈ-ఉఊ-ఋౠ-ఌౡ- అను అయిదు జంటలును, అక్కు లనియును, ప్రతిజంటలో నున్న రెండక్షరములును, హ్రస్వములైనను, దీర్ఘములైనను, తమకుం దామె సవర్ణము లనియును, ౨ వ వివరణమువలనం దెలిసెను. అనంగా, అకారమునకు అకారముగాని, ఆకారముగాని; ఆకారమునకు అకారముగాని, ఆకారముగాని సవర్ణములు. తక్కినవి అసవర్ణములు. ఇటులనే ఇకారమునకు

ఇకారముగాని, ఈకారముగాని; ఈకారమునకు ఇకారముగాని, ఈకారముగాని సవర్ణములు. తక్కినవి అసవర్ణములు. అనఁగా, అఆలకు అఆలే సవర్ణములు; ఇఈ మొదలగు తక్కిన ౧౨ వర్ణములును అసవర్ణములు. ఇఈలకు ఇఈలే సవర్ణములు; తక్కిన ౧౨ వర్ణములును అసవర్ణములు. ఇటులనే తక్కినవానికిని జూడఁదగును. ఫలితమేమన 'ఇఈ-ఉఊ-ఋౠ-ఌౡ,'– అను నాల్గు జంటలును ఇక్కు లనియును, 'య్ వ్-ర్ ల్' అను నాల్గు హల్లులును, యణ్ణు లనియును, ఇక్కులకు, అసవర్ణములగు అచ్చులు పరమగుచో యణ్ణు లగు ననియును దెలిసెను.

[ఇక్కులవరుసయు, యణ్ణులవరుసయు నొక్కటైన క్రమాసిక విధముగనే, జ్ఞప్తిలో నుండవలెను.]

యణ్ సంధి కుదాహరణము.

ముని+అంగనా=మున్యంగనా
ముని+ఆశ్రమః=మున్యాశ్రమః
శచీ+అధిపః=శచ్యధిపః
సతీ+ఆలయః=సత్యాలయః

వివరణము॥ ముని+అంగనా=మున్+ఇ+అంగనా=మున్యంగనా. ముని=మున్ + ఇ, + ఆశ్రమః = మున్యాశ్రమః. 'ముని' అను పదములో "మ్-ఉ-న్-ఇ" అను నాల్గువర్ణములున్నవి. వీనిలోఁ జివరవర్ణము ఇకారము. ఈ ఇకారమునకు, 'అంగనా' అనుపదములోని మొదటివర్ణ మగు అకారము పరమయినది. కావున, 'ఇ' పూర్వవర్ణ మయినది. 'అ' పరవర్ణ మయినది. కావున ఈ రెండు వర్ణములను

కలిపి యుచ్చరించవలసి యుండును. 'ఇ + అ' = య్ + అ = య; మున్ యంగనా = మున్యంగనా అను రూపు ఏర్పడినది. పూర్వవర్ణమయిన 'ఇ' కారము, ఇక్కు + పరవర్ణమయిన 'అ' కారము, అసవర్ణమగు అచ్చు కాబట్టి, రెండవ సంధిసూత్ర విధి ననుసరించి, ఇకార మనెడు ఇక్కు మారి, 'య్' కార మనెడు 'యణ్' గా నిల్చినది. కావున ఈసంధి యణ్సంధి అయినది. ఇక్కుల వరుస, యణ్ణుల వరుస ననుసరించి, ఇ-ఈ లకు మారు 'య్'; ఉ-ఊ లకు మారు 'వ్'; ఋ-ౠ లకు మారు 'ర్'; ఌ, ౡ కు మారు 'ల్'.

ఇ-ఈ + అసవర్ణము = య్ + అసవర్ణము

శచీ + అధిపః = శచ్, ఈ + అధిపః = శచ్ య్ + అధిపః

= శచ్ యధిపః = శచ్యధిపః

సతీ + ఉలూయః = సత్, ఈ + ఉలూయః = సత్ య్ + ఉలూయః

= సత్ యూలయః = సత్యూలయః.

ఉ-ఊ + అసవర్ణము = వ్ + అసవర్ణము.

మధు + అరిః = మధ్, ఉ + అరిః = మధ్ వ్ + అరిః

= మధ్ వరిః = మధ్వరిః.

మృదు + ఆలాపః = మృద్, ఉ + ఆలాపః = మృద్, వ్ + ఆలాపః

= మృద్ వాలాపః = మృద్వాలాపః

వధూ + అంఘ్రిః = వధ్, ఊ + అంఘ్రిః = వధ్ వ్ + అంఘ్రిః

= వధ్ వంఘ్రిః = వధ్వంఘ్రిః

వధూ + ఈప్సితం = వధ్, ఊ + ఈప్సితం = వధ్ వ్ + ఈప్సితం

= వధ్ వీప్సితం = వధ్వీప్సితం.

ఋఋా + అసవర్ణము = ర్ + అసవర్ణము.

పితృ + ఉదరం = పిత్, ఋ + ఉదరం = పిత్ ర్ + ఉదరం = పిత్ రుదరం = పిత్రుదరం.

ఌ + అసవర్ణము = ల్ + అసవర్ణము.

గమ్ఌ + ఆదిః = గమ్ ఌ + ఆదిః = గమ్ ల్ + ఆదిః = గమ్ లాదిః = గమ్లాదిః

ఇతి యణ్సంధిః

గుణసంధి

౪. సూ. అ-ఆలకు ఇక్కు పరమగుచో గుణ మగును.

తా॥ 'అ-ఆ' అను రెండువర్ణములలో దేనికైనను, ఇక్కులలో నేది పరమైనను, పూర్వపరవర్ణముల స్థానమున దానికిఁ దగిన 'గుణ'ము వచ్చును.

వివరణము- ఇ ఈ-ఉ ఊ-ఋ ౠ-ఌ ౡ- అను నాల్గును, ఇక్కులు. వీనికి వరుసగా, 'ఏ-ఓ-అర్-అల్' అనునవి గుణము లనఁబడును. పూర్వోక్తసూత్రము ప్రకారము, అకారమునకుఁగాని, ఆకారమునకుఁగాని, ఇకారమో, ఈకారమో, పరమగుచోఁ, పూర్వపరవర్ణములకు బదులు 'ఏ' అనెడు గుణము వచ్చును. అకారమునకుఁగాని, ఆకారమునకుఁగాని, ఉకారమో, ఊకారమో పరమగుచోఁ, పూర్వపరవర్ణములకు బదులు 'ఓ' అనుగుణము వచ్చును. అకారమునకుఁగాని, ఆకారమునకుఁగాని, ఋకారమో, ౠకారమో పరమగుచోఁ, పూర్వపరవర్ణములకు బదులు, 'అర్' అనుగుణము వచ్చును. అకారమునకుఁగాని, ఆకారము

నగుంగాని 'ఋ' కారము పరమగుచో, బూర్వస్వరస్థానము లకు బదులు, 'అర్' అనుగుణము వచ్చును.

ఉదాహరణములు.

అ లేక ఆ + ఇ లేక ఈ = ఏ

(1) తవ + ఇదం = తవేదం. తవ + ఈప్సితం = తవేప్సితం.
రమా + ఇవ = రమేవ. రమా + ఈశః = రమేశః

అ లేక ఆ + ఉ లేక ఊ = ఓ

(2) మమ + ఉదరం = మమోదరం
మమ + ఊర్జితం = మమోర్జితం
గంగా + ఉదకం = గంగోదకం
గంగా + ఊర్మయః = గంగోర్మయః

అ లేక ఆ + ఋ లేక ౠ = అర్

(3) తవ + ఋణం = తవర్ణం. మహా + ఋద్ధిః = మహర్ద్ధిః

అ లేక ఆ + ఌ = అల్

(4) తవ + ఌకారః = తవ ల్ కారః = తవల్కారః

ఇది గుణసంధి.

వృద్ధిసంధి

౫. సూ. ౫. అదిక ఏచ్చు పర మగుచో వృద్ధి యగును.

అ॥ అకారమునకుంగాని, ఆకారమునకుంగాని, ఏచ్చులలో (అనంగా, ఏ–ఓ–ఐ–ఔ అను నాలుగు వర్ణములు) ఏదై నను పరమైనచో, పూర్వపరవర్ణముల స్థానమున దానికి దగిన వృద్ధి వచ్చును.

వివరణము- ఏచ్చు లనఁగా 'ఏ- ఓ- ఐ- ఔ' అను నాలుగు వర్ణములు. వృద్ధి, అనఁగా, 'ఐ- ఔ' అను రెండువర్ణములు. అకారమునకేగాని ఆకారమునకేగాని, 'ఏ' గాని, 'ఐ' గాని పరమగుచోఁ బూర్వపరవర్ణములకు బదులు 'ఐ' అనువృద్ధి వచ్చును. అకారమునకేగాని, ఆకారమునకేగాని, 'ఓ' గాని 'ఔ' గాని పరమగుచోఁ బూర్వపరవర్ణములకు బదులు 'ఔ' అను వృద్ధి వచ్చును.

ఉదాహరణములు:- అ లేక ఆ + ఏ లేక ఐ= ఐ.

(1) భువన + ఏకవీరః = భువనైకవీరః
(2) తవ + ఐశ్వర్యం = తవైశ్వర్యం
(3) సర్వదా + ఏషా = సర్వదైషా
(4) ఏషా + ఐరావతీ = ఏషైరావతీ

అ లేక ఆ + ఓ లేక ఔ = ఔ

(5) తవ + ఓష్ఠః = తవౌష్ఠః
(6) రామ + ఔత్సుక్యం = రామౌత్సుక్యం
(7) గంగా + ఓఘః = గంగౌఘః
(8) కాంతా + ఔత్కంఠ్యం = కాంతౌత్కంఠ్యం

ఇది వృద్ధిసంధి.

అయవాదేశసంధి.

[illegible] సూ. ఏచ్చులకచ్చు పరమగుచో అయవాయావ్ లగు.

వ్యా॥ 'ఏ-ఓ-ఐ-ఔ' అనునాల్గువర్ణములును, ఏచ్చులని ఇదివఱకే తెల్పితిని. వానిలో, 'ఏ' అనెడి ఏచ్చునకు, ఏ అచ్చు పర

మయినను, బూర్వవర్ణమునందున్న ఏకారము 'అయ్' గా మారును

'ఓ' అనే వర్ణమునకు ఏ అచ్చు పరమయినను, బూర్వవర్ణముగు ఓకారము, 'అవ్' గా మారును.

'ఐ' అనే వర్ణమునకు ఏ అచ్చు పరముయినను, బూర్వవర్ణముగు ఐకారము, 'ఆయ్' గా మారును.

'ఔ' అనే వర్ణమునకు ఏ అచ్చు పరముయినను, బూర్వవర్ణముగు ఔకారము 'ఆవ్' గా మారును.

ఉదాహరణము.

ఏ + యే అచ్చు అయినను = అయ్

(1) హరే + ఏ = హ్ + ర్, ఏ + ఏ = హర్, అయ్ + ఏ = హర్, అయే = హరయే.

"ఓ + యే అచ్చు అయినను = అవ్"

(2) గో + అ = గ్, ఓ + అ = గ్, అవ్ + అ = గ్, అవా = గవా.

ఐ + యే అచ్చు అయినను = ఆయ్

(3) నై + అకః = న్, ఐ + అకః = న్, ఆయ్ + అకః = న్ + ఆయకః = నాయకః.

ఔ + యే అచ్చు అయినను = ఆవ్.

(4) నౌ + ఇ = న్, ఔ + ఇ = న్, ఆవ్ + ఇ = న్, ఆవి = నావి.

ఇది అయవాదేశసంధి.

ఇంతవఱకును, సామాన్యరూపమున 'అచ్సంధిని వ్రాసి దీనితో మాపాఠకులకు సంస్కృతభాషయం దవసర కారము జరుగఁగలదు.

సమాసము - విగ్రహము

సమాస మనఁగా, ఒకటికంటె నెక్కువ పదములు గలిసి, ఏకపద సమాసమౌ, వీటి విభాగములుగ నుండక వచ్చే పెద్దపదము.

ఉదా॥ 'దశరథపుత్రః' అని సమాసపదము. దీనిలో 'దశరథ' అనుపదము ఒకటియు 'పుత్రః' అనుపదము ఒకటియు గలిసి, తుదపదమునకు (అనఁగా, పుత్రపదమునకు) మాత్రమే ప్రథమావిభక్తి కనఁబడుచు, మొదటి దశరథపదమునకు షష్ఠీ కనఁబడకుండినది గాన, 'దశరథపుత్రః' అనుపదము సమాసపద మయినది.

దశరథపుత్రః=దశరథుని యొక్క కొడుకు: అని యర్థము. ఈయర్థము చెడకుండ, దశరథస్య పుత్రః, అనియును వ్రాయవచ్చును. కాని యప్పుడు దశరథస్య పుత్రః, అనునవి రెండు విడిపదములైనవి గాని, సమాసపద మనిపించుకొనవు.

'దశరథపుత్రః' అనుసమాసమునకు, 'తత్పురుషసమాసము' అందురు. ఈతత్పురుషసమాసము ఎనిమిది విధములు గలది.

౧. ప్రథమాతత్పురుషము, ౨. ద్వితీయాతత్పురుషము. ౩. తృతీయాతత్పురుషము. ౪. చతుర్థీతత్పురుషము. ౫. పంచమీతత్పురుషము. ౬. షష్ఠీతత్పురుషము. ౭. సప్తమీతత్పురుషము. ౮. నఞ్ తత్పురుషము. ఏడువిభక్తులను ఏడు తత్పురుషములును, 'న' అనుదానికి ఒకతత్పురుషమును మొత్తము ౮ అయినది.

సమాసపదములోని మొదటిపదమునకు, ఏవిభక్తి అర్థము చెప్పబడునో ఆతత్పురుషమని పేరు వచ్చును. ఉ॥ దశరథపుత్రః. ఈ సమాసములోని మొదటిపదము దశరథః దశరథునకు, దశరథుని యొక్క, అని అర్థము చెప్పితిమి గనుక, 'దశరథపుత్రః' అనునది, షష్ఠీతత్పురుష మాయెను. ఇట్లు [illegible] 'కృష్ణాశ్రితః' అను [illegible] మే. కృష్ణుని ఆశ్రయించినవాడు. ఈ దీని అర్థము మొదటి పదముకృష్ణ [illegible] ద్వితీయావిభక్తి అర్థము చెప్పితిమిగనుక, ఇది ద్వితీయాతత్పురుష మాయెను. ఇట్లే తక్కినయేడువిభక్తు [illegible] జూడవలెను. సంబోధనప్రథమాతత్పురుషము లేదు.

ఉ॥ 1 'ధాన్యాగారః' = [illegible] అని యీ సమాసమునకు అర్థము. దీనిలోని మొదటిపదమగు [illegible] పదమునకు ప్రథమావిభక్తి అర్థము చెప్పితిమిగనుక ఇది ప్రథమాతత్పురుషమైనది. [illegible] పదములును ప్రత్యేకవిభక్తులు కలిగియున్నవి గనుక వ్యస్తపదములైనవి

ఉ॥ 2. ద్వితీయాతత్పురుషము పైని వివరింపబడినది.

ఉ॥ 3. 'మాసపూర్వః' = నెలచేత ముందైనవాడు, అని దీని అర్థము. మొదటిపదమునకు తృతీయావిభక్తి అర్థము చెప్పితిమిగాన, ఇది తృతీయాతత్పురుషము

ఉ॥ 4. 'కుండలాష్టాపదం' = కుండలములకొఱకు బంగారము, అని దీని అర్థము. మొదటిపదమునకు చతుర్థీవిభక్తి అర్థము చెప్పితిమిగాన, ఇది చతుర్థీతత్పురుషము.

ఉదా॥ 5. 'చోరభయం' = దొంగవలన భయము. మొదటిపదము పంచమీవిభక్తి అర్థము చెప్పుచున్నది గాన, ఇది పంచమీ తత్పురుషము.

ఉదా॥ 6 షష్ఠీతత్పురుషము పైని నిరూపింపబడినది.

ఉదా॥ 7. 'కావ్యకుశలః' = కావ్యములందు నేర్పరి. మొదటిపదము సప్తమీవిభక్తి అర్థము చెప్పుచున్నది గాన ఇది సప్తమీ తత్పురుషము.

ఉదా॥ 8. 'అబ్రాహ్మణః' = బ్రాహ్మణుడు కానివాడు, అని అర్థము. ఇది, నఞ్ తత్పురుషము. దీనిని విడగొట్టినచో, న+బ్రాహ్మణః అగును. 'అబ్రాహ్మణః' అనుదానిలోని 'అ' అనునది, 'న' యొక్క రూపమే. కనుక ఇది, నఞ్ తత్పురుషము మగుచున్నది.

౨. కర్మధారయసమాసము

రెండుపదములలో నొకటి విశేషణము, ఒకటి విశేష్యము అయినచో, అది కర్మధారయసమాస మనబడును.

ఉదా॥ 'పీతవస్త్రం' = పచ్చనివస్త్రము, అని దీని అర్థము. అందులో మొదటిదగు పీతపదము విశేషణము. వస్త్రపదము విశేష్యము.

విశేష్య మనగా, ప్రతివ్యక్తియొక్క పేరు. కొండ, చిలుక, మనుష్యుడు, వస్త్రము, మొదలగునవి అన్నియు విశేష్యములు. వీనికి నియమముగా ఏదో యొకలింగ ముండును.

ఉదా॥ మహ్యతిః = కొండ; ఇది పుంలింగము. వస్త్రం = బట్ట; ఇది నపుంసకలింగము. కాంతా = ఆఁడుది; ఇది స్త్రీలింగము. ఇటువంటి విశేష్యములు, అనఁగా నామవాచకములన్, నియతలింగ ములగును.

విశేషణ మనఁగా, విశేష్యముయొక్క గుణాదులను దెల్పెడుపదము.

ఉదా॥ పీతవస్త్రం = అనుసమాసములో వస్త్రపదము, విశేష్యము, పీతపదము విశేషణము. వస్త్రము, పచ్చనిది అని, పీతపదము తెలుపును. కావు, పీతపదము విశేషణ మనిపించుకొనును విశేషణపదము. కనువిశేష్య మేలింగముతో నుండునో, ఆలింగమునకు మారుచుండును గాని, నియతముగా ఒక లింగము కలిగియుండదు. పీతవస్త్రం = అనుసమాసములో విశేష్య మైనవస్త్రపదము, నపుంసకలింగముగాన, విశేషణమైన పీతపదముకూడ నపుంసకలింగము.

౩ బహువ్రీహిసమాసము.

వాక్యార్థమునందు లెన్నే రెండుపదములుండి, మొత్తమునకు 'కల' అను అర్థము చెప్పుకొన్నచో బహువ్రీహిసమాస మగును.

ఉదా॥ నీలాంబరః = నల్లనివస్త్రము కలవాఁడు, అని అర్థము. నాభిజన్మా = బొడ్డునందు పుట్టుక కలవాఁడు అని అర్థము. ఈ రెండును బహువ్రీహిసమాసము లనఁబడును - ఈ రెంటి లోను, రెండేసిపదము లుండి, మొత్తమునకు 'కల' అను అర్థము వచ్చినది.

౪. ద్వంద్వసమాసము

రెండుగాని, రెండుకంటె నెక్కువగాని, సమానార్థక పదములుండి, విభాగపదమున సమవిభక్తి అర్థము చెప్పికొనుచో అన్నిపదములకును, ఆవిభక్తి అర్థమే చెప్పుకొన్నచో, ద్వంద్వసమాస మనబడును.

ఉదా॥ రామలక్ష్మణౌ = రాముడును, లక్ష్మణుడును అని అర్థము. విభాగపదము లక్ష్మణపదము. దీనికి, లక్ష్మణుడును, అని ప్రథమావిభక్తి అర్థము చెప్పుకొన్నాము గనుక, మొదటిదగు రామపదమునకును, 'రాముడును' అని ప్రథమావిభక్తి అర్థమునే చెప్పుకొన్నాము. ఇందులో రెండు పదములే యున్నవి గనుక, ఇది 'ద్విపదద్వంద్వము' అనబడును. ఇంతకు మిక్కిలి పదము లున్నచో అది 'బహుపదద్వంద్వము' అనబడును.

ఉదా॥ రామలక్ష్మణభరతశత్రుఘ్నైః = రామునిచేతను, లక్ష్మణునిచేతను, భరతునిచేతను, శత్రుఘ్నునిచేతను, అని అర్థము. తుదిపదమగు శత్రుఘ్నపదము తృతీయావిభక్తిలో నున్నదిగాన దక్కినవాని కన్నిటికిని తృతీయావిభక్తి అర్థమునే చెప్పికొన్నాము. ఇందులో రెంటికంటె నెక్కువ పదము లున్నవిగాన, ఇది బహుపదద్వంద్వ మయ్యెను.

ఇంతవఱకు నీచిన్నగ్రంథమువలన, తత్పురుష-కర్మధారయ-బహువ్రీహి-ద్వంద్వము లనెడు నాల్గుసమాసములస్వరూపము సామాన్యముగ చెప్పితిని. విశేషములు "మాతృభాష" అను మాసపత్రికవలన తెలియును, అవసర వ్యవహారమున కింతమాత్రము చాలును.

ఇతర విగ్రహము

ప్రతిపదమునకు నర్థము విగ్రహము చెప్పినది. 'పదార్థ ప్రతీతి' అను సమాసమునకు విగ్రహము 'పదార్థానాం ప్రతీతిః' అని చెప్పవలయును. ఇట్లే తక్కిన సమాసములకు ఉదాహరణ లగును.

'అర్థధర్మౌ' = అర్థం, ధర్మశ్చ అని చెప్పవలెను.
'కృష్ణశ్రితః' = కృష్ణం, శ్రితః అని చెప్పవలెను.
'మాసపూర్వః' = మాసేన పూర్వః అని చెప్పవలెను.
'కుండలహిరణ్యం' = కుండలాయ హిరణ్యం అని చెప్పవలెను.
'చోరభయం' = చోరాత్, భయం అని చెప్పవలెను.
'రాజపురుషః' = రాజ్ఞః పురుషః అని చెప్పవలెను.
'అన్నప్రాణాః' = అనుపదమునకు న, ప్రాణాః అని విగ్రహము చెప్పవలెను.

తత్పురుషములలో నొకవిశేష మున్నది. 'నఞ్' అనగా, 'న' అనెడుపదము. దీనికి, లేదు లేదు, కాదు, అను అర్థములు విశేషముగా వాడుకలో నున్నవి.

ఉదా॥ సః గృహే న = వీడు ఇంట లేడు. సః యోగ్యః న = వీడు యోగ్యుడు కాడు. మొదటివాక్యములోని 'న' అనుదానికి 'లేదు' అని అర్థము. రెండవవాక్యములోని 'న' అనుదానికి 'కాదు' అని అర్థము. నఞ్ తత్పురుషము లోని మొదటిపదము ఎల్లప్పుడును 'న' అనుపదమే, అని

తెలియఁగలదు. 'అబ్రాహ్మణః' అను సమాసమునందు, 'న' అను పదము 'బ్రాహ్మణః' అను హలాదిపదముతో సమసించినది. 'అనాదరః' అనునదియును నఞ్ తత్పురుషమే. దీని విగ్రహము న, ఆదరః అనునది. ఇందు 'న' అను పదము, 'ఆదరః' అను అజాదిపదముతో సమసించుచున్నది. హలాదిపదమనఁగా హల్లు మొదట గలపదము; అజాదిపదమనఁగా, అచ్చు మొదట గలపదము. బ్రాహ్మణపదములో మొదట బకారమను హల్లు గలదుగాన, బ్రాహ్మణపదము హలాదిపద మగుచున్నది. ఆదరపదములో మొదట అకారమను అచ్చు గలదుగాన, ఆదరపదము అజాదిపద మగుచున్నది. 'న - బ్రాహ్మణః' అనునది విగ్రహము. దీనిని సమాసము చేసినప్పుడు, (న) అనునది (అ) కారముగా మారి 'అబ్రాహ్మణః' అనియగుచున్నది. అట్లే 'న - ఆదరః' అనునది విగ్రహము. దీనిని సమాసము చేసినప్పుడు, 'న' అనునది 'అన్' గా మారి 'అన్ + ఆదరః = అనాదరః' అనియగుచున్నది. దీనింబట్టి న అనునది, హలాదిపదముతో సమసించినప్పుడు, అకారముగాను, అజాదిపదముతో సమసించినప్పుడు, అన్ గాను మారుచుండును, అని తెలిసినది. న-శక్యం = అశక్యం. న-ఈశ్వరః = అనీశ్వరః. ఇదియే నఞ్ సమాసములోని విశేషము.

కర్మధారయమునకు విగ్రహవాక్యము.

'పీతవస్త్రం' అనునది కర్మధారయసమాసము. దీని విగ్రహము, 'పీతం చ తత్ వస్త్రం చ' అనునది.

'పీతవస్త్రాణి' అనునప్పుడు, విశేష్యమగు వస్త్రపదము బహువచనములో నున్నది గాన, దీనివిగ్రహమునందు, 'పీతాని చ తాని వస్త్రాణి చ' అని చెప్పవలెను. ఇట్టి కర్మధారయసమాసములకు విగ్రహవాక్యమును జెప్పెడి విధమును వ్రాయుదును.

సమాసమున, విశేష్యపదము ఏలింగమో తెలియవలె, ఏవచనమో తెలియవలె. పిమ్మట విశేషణపదమునుగూడ, ఆలింగములో, ఆవచనములో, ప్రథమావిభక్తిలో మొదట ఉచ్చరించి, తరువాత చ అనుదానిని ఉచ్చరించవలె. దాని తరువాత తత్ శబ్దమును ఆలింగములోనే ఆవచనములోనే ఆవిభక్తిలోనే ఉచ్చరింపవలె. తరువాత విశేష్యపదమును, తనలింగములో, తనవచనములో, ప్రథమావిభక్తిలోను ఉచ్చరించవలె. తరువాత మరల చ అనుదానిని ఉచ్చరించవలె. అప్పుడు విగ్రహవాక్యమగును. పైయుదాహరణములు రెంటిని గమనింపుడు. (1) పీతం చ తత్ వస్త్రం చ - ఇది విగ్రహము. పీతవస్త్రం - ఇది సమాసము. ఈసమాసమున విశేష్యమగు వస్త్రపదము నపుంసకలింగము, ఏకవచనము గనుక, విగ్రహమున, విశేషణమగు పీతపదమును తత్ అనుపదమును నపుంసకలింగమునను, ఏకవచనమునను జెప్పితిమి. ప్రథమావిభక్తి అన్నిటికిని సమానమే. (2) 'పీతవస్త్రాణి' అనుసమాసపదములో, విశేష్యమగువస్త్రపదము బహువచనమునను, నపుంసకలింగమునను, ఉన్నదిగాన, దానివిశేషణమును, తచ్ఛబ్దమునుగూడ,

బహువచనమునను, నపుంసకలింగమునను చెప్పఁబడును, పీతాని చ తాని వస్త్రాణి చ అని విగ్రహము చేసితిమి.

బహువ్రీహికి విగ్రహవాక్యము.

'నీలాంబరః = నల్లనివస్త్రము కలవాఁడు. ఇది బహువ్రీహిసమాసము. ఇందులో నీలపదము విశేషణము, అంబరపదము విశేష్యము. ఈ అంబరపదము నపుంసకలింగము. కాని ఈరెండు పదములు గూడి బహువ్రీహి సమాసమయి మఱియొక పుంలింగనామమునకు విశేషణమయినది గాన, 'నీలాంబరం' అని యుండక, 'నీలాంబరః' అని పుంలింగములో నిలిచెను. దీనివిగ్రహము నీలం అంబరం-యస్య-సః. నీలం=నల్లని, అంబరం=వస్త్రము, యస్య=ఎవనికిఁ గలదో, సః=వాఁడు, 'నీలాంబరః' అనఁబడును. ఈబహువ్రీహిలో నింకొకవిశేషమును గలదు. 'నీలాంబరః' అనుపదమునకు, నల్లనివస్త్రము కలవాఁడు, అని యిదివఱ కర్థము చెప్పితిమి; కాని, ఆపదమునకే, నల్లని రెండువస్త్రములు కలవాఁడనియును, నల్లనివస్త్రములు రెంటికంటె నెక్కువ కలవాఁడనియునుగూడ, అర్థముఁ జెప్పవచ్చును. ఇట్టి సందర్భములలో, విశేష్యమగు వస్త్రముయొక్క సంఖ్యను విగ్రహవాక్యమునఁ గనఁబఱచవలెను.

ఉ॥ రెండు నల్లనివస్త్రములు గలవాఁడయినచో 'నీలే అంబరే-యస్య-సః' అనియును, రెంటికన్న నెక్కువవస్త్రములు గలవాఁడయినచో 'నీలాని - అంబరాణి- యస్య- సః' అనియునుఁ జెప్పవలెను. నల్లనివస్త్రము కలవారు,

ఒకరుగాని, ఒకరికంటె నెక్కువమందిగాని, స్త్రీలుగాని, నపుంసకములుగాని, అయినపుడు, విగ్రహవాక్యములలో, యచ్ఛబ్ద - తచ్ఛబ్దములను మార్చుచుండవలెను.

ఉ॥ నల్లవస్త్రముగలవారు ఇద్దఱు పురుషులైనపుడు ౧ 'నీలం-అంబరం-యయోః - తౌ' అనియును; ఇద్దఱికంటె నెక్కువమంది అయినపుడు, ౨ 'నీలం - అంబరం - యేషాం - తే' అనియును: నల్లవస్త్రము గలది ఒకస్త్రీ అయినపుడు, 3 'నీలం - అంబరం - యస్యాః - సా' అనియును; అట్టి స్త్రీలు ఇద్దఱయినపుడు, ౪ 'నీలం-అంబరం-యయోః - తే' అనియును; అట్టిస్త్రీలిద్దఱికంటె నెక్కువమంది యయినపుడు ౫ 'నీలం-అంబరం-యాసాం-తాః' అనియును; నల్లవస్త్రము గలది ఒక నపుంసకవస్తు వయినపుడు ౬ 'నీలం - అంబరం-యస్య - తత్' అనియును; అట్టివి రెండువస్తువు లయినపుడు, ౭ 'నీలం - అంబరం - యయోః- తే' అనియును; అట్టివి రెంటికంటె నెక్కువవస్తువు లయినపుడు, ౮ 'నీలం-అంబరం - యేషాం - తాని' అనియును, జెప్పవలయును.

ఇపుడు వ్రాసిన యెనిమిదివిగ్రహవాక్యములకును క్రమముగా సమాసరూపములను వ్రాయుచున్నాను. ౧ = నీలాంబరౌ. ౨ = నీలాంబరాః. 3 = నీలాంబరా. ౪=నీలాంబరే. ౫=నీలాంబరాః. ౬=నీలాంబరం. ౭=నీలాంబరే. ౮ = నీలాంబరాణి — అనియును వచ్చును.

బహువ్రీహులలో, మఱిరెండుభేదముల వ్రాయుదును. ౧ నఞ్ పూర్వపదబహువ్రీహి-అబ్రాహ్మణాః, లేక, అవిద్యమాన బ్రాహ్మణాః (గ్రామః) ౨. సహపూర్వపదబహువ్రీహి—

సపుత్రః, లేక, సహపుత్రః (దశరథః). అర్థము:— ౧. బ్రాహ్మణుఁడు లేని, అనిగాని, బ్రాహ్మణులు లేని, (గ్రామము) అనిగాని. బహువ్రీహిలో రెండుపదము లుండి, ఆ రెండును మొత్తముగా మఱియొక నామవాచకము విశేషణ మగును గాన, 'అబ్రాహ్మణః' లేక, 'అవిద్యమానబ్రాహ్మణః' అనునవి, 'గ్రామః' అను నామవాచకము విశేషణములయి, బ్రాహ్మణుఁడు లేనిది, గ్రామము, అని గ్రామముయొక్క స్వరూపమును దెల్పినవి. దీనివిగ్రహవాక్యమేమన- ౧ న- బ్రాహ్మణః - యస్మిన్ - సః, లేక ౨. న - బ్రాహ్మణాః - యస్మిన్ - సః, దేనియందు, బ్రాహ్మణుఁడు లేఁడో అది అని మొదటి విగ్రహమున కర్థము; దేనియందు బ్రాహ్మణులు లేరో అది, అని రెండవవిగ్రహమున కర్థము. అనఁగా మొత్తము సమాసమునకు బ్రాహ్మణవిహీన మయినది, (అట్టిది) గ్రామము, అని తాత్పర్యము. మొదటిదానిలో 'న' అను దానికి, 'నాస్తి' అనియును, రెండవదానిలో 'న' అనుదానికి 'నసంతి' అనియును అర్థము చెప్పికొనవలె. ఇదే 'నఞ్పూర్వబహువ్రీహి.' ౨ 'సపుత్రః' లేక 'సహపుత్రః' అనువానికి 'పుత్రేణ సహ-వర్తతే' అనివిగ్రహము. అనఁగాఁ గొడుకుతోఁగూడ నుండువాఁడు అని అర్థము. సమాసము సపుత్రః, లేక సహపుత్రః, అనియుండును. ఇద్దఱు కొడుకులతోఁ గూడినవాఁ డన్నపుడును, బహుపుత్రులతోఁ గూడినవాఁ డన్నపుడును 'సపుత్రః' లేక 'సహపుత్రః' అనియే యుండునుగాని, విగ్రహములో మాత్రము భేదము. పుత్రాభ్యాం - సహ - వర్తతే

ఇద్దఱుపుత్రులతోఁగూడినవాఁడు = సపుత్రః, లేక సహపుత్రః. పుత్రైః - సహ - వర్తతే = బహుపుత్రులతోఁ గూడినవాఁడు = సపుత్రః లేక సహపుత్రః. ఈసమాసమునకు, విశేష్య మయినదానిలింగవచనములను బట్టి, సమాసరూపము నిల్చియుండును. ఇంకను, బహువ్రీహి ప్రభేదములు గలవు. ప్రస్తుతమున కివి చాలునని నా యభిప్రాయము. విశేషజ్ఞానము వలయునన్న, మహావ్యాకృతి సంగ్రహమునఁ గనందగును.

ద్వంద్వసమాసవిగ్రహము

విగ్రహము		సమాసము
౧. రామః-చ-లక్ష్మణః-చ	=	రామలక్ష్మణౌ.
౨. రామః-చ-లక్ష్మణః-చ-భరతః-చ	=	రామలక్ష్మణభరతాః.
౩. రామః-చ-లక్ష్మణః-చ-భరతః-చ-శత్రుఘ్నః-చ	=	రామలక్ష్మణభరతశత్రుఘ్నాః
౪. బాలః-చ-వృద్ధః-చ	=	బాలవృద్ధౌ.
౫. బాలౌ-చ-వృద్ధౌ-చ	=	బాలవృద్ధాః.
౬. బాలాః-చ-వృద్ధాః-చ	=	బాలవృద్ధాః.

ఏకశేషమునుగూడ ద్వంద్వప్రభేదమని చెప్పవచ్చును; గాన, దానిస్వరూపమును వ్రాయుదును.

విగ్రహవాక్యములో రెండుపదములుండినను, సమాసపదమున ఒకపదమే నిల్చియున్నచో, దానిని ఏకశేషము అందురు.

ఉ॥ 'మాతాచ పితాచ' ఇది విగ్రహము. తల్లియు, తండ్రియు, అని దీని అర్థము. 'పితరౌ' ఇది సమాసపదము. తలిదండ్రులని దీని అర్థము. స్త్రీ పుంలింగపదములలో పుంలింగపదమే నిలుచును. పున్నపుంసకములలో నపుంసకపదమే నిలుచును. ఇటులనే, 'పుత్రశ్చ - పుత్రీచ' పుత్రౌ = కొడుకు కూతురు అని అర్థము. ఇది ఏకశేషము.

ఇంతవఱకును, సామాన్య సుగమ వ్యాకరణవిషయమును వ్రాసితిని. దీనిని గమనించి మహాపాఠకులు, అచిరకాలములో, సామాన్యవ్యవహారార్హములను, శుద్ధగీర్వాణ వాణీకంఠాభరణములై నన్నుఁ బ్రోత్సహింతురుగాత!

శ్రీ హయగ్రీవార్పణ మస్తు.



సార్థపదానుబంధము

అ

అంతరః=దగ్గఱివాఁడు-లోపలివాఁడు

అంతర్ధానం=చాటు

అంతర్ధి=చాటు

అంతర్ధీయతే=చాటగుచున్నాఁడు

అంతర్ధిభూయం=చాటగుట

అంభః=నీరు

అక్షి=కన్ను

అగ్నిముక్=నిప్పు వెలుఁగువాఁడు

అగ్నిముఖీ=జీడి

అగ్రణీః=నాయకుఁడు

అగ్రభోజనం=ముందు తిని

అట్టతూలకః=పూటకూడు (హోటల్)

అట్టాలకః=కోటవాకిటిమీఁదియిల్లు

అడ్డతి=అడ్డుచున్నాఁడు

అత్యస్యతి=దాటవేయుచున్నాఁడు

అథకిం=సరే, అవును

అధరః=క్రిందివాఁడు

అధిగృహం=ఇంటిమీఁద

అధ్యాస్తే=అధిష్ఠించుచున్నాఁడు

అనాతంచ్య=తోడుకోక, తోడు

అనుగంగం=గంగపొడుగున [వేయక

అన్యః=మఱియొకఁడు

అన్యతమః=చాలమందిలో నొకఁడు

అన్యతరః=ఇద్దరిలో నొకఁడు

అపరః=మఱియొకఁడు

అపసారయతి=తొలఁగించుచున్నాఁడు

అప్సరాః=అప్సరస

అభ్యస్యతి=అభ్యసించుచున్నాఁడు

అయం=వీఁడు, ఈ

అయః=ఇనుము-ఉక్కు

అయే=ఓరా! [జ్ఞప్తితెచ్చుకొనుట]

అరం=బండిఆకు

అర్చిః=వెలుఁగు-కాంతి

అర్జునః=మద్దిచెట్టు

అర్వాక్=తరువాతది

అల్పీయాన్=మఱి చిన్నవాఁడు

అవాక్=దక్షిణదిక్కు

అసృక్=నెత్తురు

అస్తం=కనఁబడకుండ

అస్మాదృక్=మావంటి

అసౌ=వీఁడు-ఈ

ఆ

ఆః=ఓరా-కోపార్థకము

ఆకాశిరామేశ్వరం=కాశి మొదలు రామేశ్వరము వఱకు

ఆతంచతి=తోడుకొనుచున్నది

ఆతంచయతి=తోడుపెట్టుచున్నాఁడు

ఆతంచయితుం=తోడుపెట్టుటకు

ఆతంచితుం=తోడుకొనుటకు

ఆతంచ్య=తోడుకొని, తోడుపెట్టి

ఆత్మా=తాను

ఆపః=నీళ్ళు
ఆపద్=ఆపత్తు
ఆపన్నః=ఆపద పొందినవాఁడు
ఆపీనం=పొదుగు
ఆప్రాతస్స్నాయం=ప్రొద్దుగూకులు
ఆబాలగోపాలం=చిన్న పెద్దలందఱు
ఆమ=సరే, అవును
ఆమం=పచ్చిది
ఆవర్తః=సుడి [హిమాలయమువఱకు
ఆసేతుశీతాచలం=సేతువు మొదలు
ఆస్తే=కూర్చున్నాఁడు, ఉన్నాఁడు

ఇ

ఇయం=ఈమె-ఈ
ఇష్టాన్యాసః=పునాది
ఇష్టికా=ఇటుక

ఈ

ఈదృక్=ఇటువంటి

ఉ

ఉత్తరః=తరువాతివాఁడు, పయివాఁడు
ఉదక్=ఉత్తరదిక్కు
ఉదంచతి=తోడుచున్నాఁడు
ఉద్భవతి=పుట్టుచున్నాఁడు
ఉద్భూయ=పుట్టి
ఉన్నమయతి=ఎత్తుచున్నాఁడు
ఉన్నమయ్య=ఎత్తి
ఉపనిషద్=ఉపనిషత్తు
ఉపదీపం=దీపముదగ్గఱ
ఉపనగరం=పట్టణముదగ్గఱ

ఉపపథం=దారిదగ్గఱ
ఉపహారః=కానుక-ఫలాహారము
ఉపహారీకరోతి=కానుక పెట్టు
చున్నాఁడు
ఉపహారీకృత్య=కానుకగాఁ జేసి
ఉపానత్=చెప్పులజోడు
ఉపాస్తే=ఉపాసన చేయుచున్నాఁడు
ఉపేక్షతే=ఉపేక్షించుచున్నాఁడు
ఉరః=ఱొమ్ము [చున్నాఁడు
ఉల్లిఖతి=గీయుచున్నాఁడు, పొడుచు
ఉల్లేఖః=పోటు, గీఁత,
ఉల్లుంఠతి=ఎత్తిపొడుచుచున్నాఁడు

ఏ

ఏతాదృక్=ఇటువంటి
ఏషః=ఈ, వీఁడు
ఏషా=ఈ, ఈమె

ఐ

ఐషమః=ఈయేఁడు, ఈసంవత్సరము

ఓ

ఓజః=ప్రతాపము

క

కంకసీ=ఆకాకరచెట్టు
కంజాకః=తపుడు
కంటకారికా=వాకుడు
కండతే=ఏల్చుచున్నాఁడు-పొట్టు
[తీయుచున్నాఁ
కందుకః=బంతి
కంధరా=మెడ

కంబుకా=పెన్నేరుచెట్టు
కక్షః=వంక
కకుభ్=దిక్కు
కక్షేధరం=చంకనెత్తుకొని
కచ్చరం=మురికిగుడ్డ
కర్చూరః=కర్చూరము
కడ్డతి=గట్టిపడుచున్నాడు
కతకః=ఇండుపగింజ-చిల్లగింజ
కతమః? = చాలమందిలో నెవడు
కతరః ? = ఇద్దరిలో నెవడు
కనీనికా=కంటిబొద్దు
కనీయాన్=ఇద్దరిలో చిన్నవాడు
కపిశీర్షకం=కోటబురుజు
క్రయికః=అమ్మేవాడు
కరంకః=తాంబూలపుపెట్టె
కరపత్రం=ఱంపము
కరీషః=ఎరువుపిడక
కర్తరీ=కత్తెర
కర్మ=పని
కర్మారః=కమ్మరవాడు
కలమః=కలము, లేఖిని
కళపెళాయతే=కళపెళ్ళాడుచున్నది
కలహాయతే=పోట్లాడుచున్నాడు
కలింజః=తెరచాప
కల్కః=కలికము
కల్కనం=కలికము వేయుట
కశా=కొరడా
క్వథతి=మరుగుచున్నది, కాగుచున్నది
క్వథయతి=కాచుచున్నాడు

కాంస్యం=కంచు
క్ష్వేడతి=చిమ్ముచున్నాడు, విసరు
[చున్నాడు
కీదృక్=ఎటువంటిది
కుటరః=కరికంబము
కుటీయతి=గుడిసెలోనున్నట్లున్నాడు
కులాలః=కుమ్మరివాడు
కుల్మాషః=అలచందలు
కుషిత్వా=పిండి
కుష్ణన్=పిండుచు
కుష్ణాతి=పిండుచున్నాడు
క్రుధ్=కోపము
క్షుధ్=ఆకలి
కుసుమం=పూవు
క్షుధ్యతి=ఆకలిగొనుచున్నాడు
క్షురతి=గీచుచున్నాడు
క్రుధ్యతి=కోపపడుచున్నాడు
కూపయంత్రం=దోను
కూడతి=పేరుకొనుచున్నది, ఘనీభ
[వించుచున్నది
కూర్చికా=జున్ను
క్రకచః=ఱంపము
కృకం=ముచ్చిలిగుంటపై బుడిపె
కృకాటికా=ముచ్చిలిగుంట
క్షేపీయాన్=మిక్కిలిత్వరితమయినది
కేలా=మోచేతిపోటు
కోలం=తెప్ప
కోశాతకీ=బీర
క్షోదీయాన్=క్షుద్రమైనది

ఖ

ఖర్జూరీ=కర్జూరపు
ఖర్బూజం=కర్బూజపండు
ఖలం=కళ్ళము
ఖారీ=పుట్టి
ఖురః=గిట్ట

గ

గరీయాన్=గొప్పది
గ్రథ్నన్=కూర్చుచు
గ్రథ్నాతి=కూర్చుచున్నాఁడు
గ్రామణీః=గ్రామాధికారి
గీః=వాక్కు
గ్రీవా=మెడ
గృహస్థః=గృహస్థుఁడు
గోఫణా=వడిసెల

ఘ

ఘట్టః=ఘట్టము, కట్ట
ఘురతి=గుఱకపెట్టుచున్నాఁడు
ఘృతకోశాతకీ=నేతిబీర

చ

చక్షుః=కన్ను
చంక్రమతే=గెంతుచున్నాఁడు
చంక్రమ్య=గెంతి
చతుష్కీ=కోనేరు
చంద్రమాః=చందమామ
చిక్కణం=చిక్కనైన
చికిత్సతి=కుదుర్చుచున్నాఁడు
చిత్రకారః=చిత్తరువువ్రాయువాఁడు
చికురః=వెంట్రుక [చున్నాఁ
చాలయతి=పిలుచుచున్నాఁడు, జుట్టు
చేతః=మనస్సు

ఛ

ఛాగలః=జాలి

జ

జటా(టు)లః=జుట్టుకుచ్చు
జానన్=తెలిసికొనుచు
జానాతి=తెలిసికొనుచున్నాఁడు
జ్యాయాన్=గొప్పది, గొప్పవాఁడు
జిజ్ఞాసతే=తెలియఁదలఁచుచున్నాఁడు
జోషం=ఊరక

త

తక్షతి=చెక్కుచున్నాఁడు
తత్రభవాన్=పూజ్యుఁడు
తపః=తపస్సు
తమః=చీఁకటి
తాడఘః=సమ్మెట, సుత్తె
తాదృక్=అటువంటి
త్వాదృక్=నీవంటి
తికీటః=తిరి [చున్నాఁ
తిరోభవతి=కనఁబడకుండఁబోవు
త్విట్=కాంతి
తేజః=తేజస్సు
తక్షః=వడ్రంగి

ద

దక్షిణః=కుడిదైనది
దధి=పెరుగు

దవీయాన్=దూరపుది
ద్రఢీయాన్=దృఢమైనది
ద్వ్యహమాత్రకం=రెణ్ణాళ్లు గడచి
దారు=కొయ్య
ద్రాఘీయాన్=పొడుగుది
ద్వారః=ద్వారము
ద్విట్=శత్రువు
దీర్ఘయతి=పొడుగించుచున్నాఁడు
దీర్ఘాయతే=పొడుగవు-చున్నాఁడు
దీర్ఘీకరోతి=పొడుగించుచున్నాఁడు

ధ

ధనుః=విల్లు
ధుక్షతే=రాజవేయుచున్నాఁడు
ధూః=బరువు

న

నభః=ఆకాశము
న్యంచతి=బోర్లగిలుచున్నది
న్యంచయతి=బోర్లించుచున్నాఁడు
న్యంచయితుం=బోర్లించుటకు
న్యంచితుం=బోర్లగిలుటకు
న్యంచ్య=బోర్లపడి-బోర్లించి
నాతికృశం=అంతసన్నముకాని
నాతిదీర్ఘం=అంతపొడుగుకాని
నాతిస్థూలం=అంతలావుకాని
నాతిహ్రస్వం=అంతపొట్టికాని
నామ=అనఁగా, పేరు
న్యాయవాదీ=వకీలు
నిక్షిపతి=దాచుచున్నాఁడు
నిశ్=రాత్రి
నితరాం=మిక్కిలి
నింబః=వేపచెట్టు
నిష్కంఠలః=సెగడు
నిర్మాతి=నిర్మించుచున్నాఁడు
నిర్మాతుం=నిర్మించుటకు
నిర్మాయ=నిర్మించి
నిర్యాతయతి=పగతీర్చుకొనుచున్నాఁడు
నిష్కలా=ముట్టుడిగిన ఆడది
నేదీయాన్=దగ్గఱది

ప

పంక్తిః=వరుస
పండితాయతే=పండితుఁడగు
పంథాః=దారి [మచున్నాఁడు
పంపరా=పంపరపనస
పదకః=పదకము
పయః=పాలు, నీరు
పరః=పరాయివాఁడు
పరారి=నిరుడు
పరిడయతే=పల్టీకొట్టుచున్నాఁడు
పరిడయితుం=పల్టీకొట్టుటకు
పరిడీనం=పల్టీ
పరిడీయ=పల్టీకొట్టి
పరిమార్జతి=తుడుచుచున్నాఁడు
పరిమార్ష్టుం=తుడుచుటకు
పరిమృజ్య=తుడిచి
పరుత్=మొంపటేఁడు
పర్శుః=వెన్నెముక
పరోక్షం=తెలియకుండ

పల్వలకః=చిన్న మడుగు
పళితకః=మెల్లకంటివాఁడు
ప్రసేవకః=బాలీసు
ప్రతానాత్=విస్తారముగా
ప్రతివాదీ=ప్రతివాది
ప్రథీయాన్=గొప్పవిశాలమైనది
ప్రసూతాం=లంగా
పాపీయాన్=పాపాత్ముఁడు
పాళికా=దుద్దు
పార్శ్వకః=గారడివాఁడు
ప్రాక్=తూర్పు
ప్రాయశః=బహుశః
ప్రాసాదీయతి=మేడలో నున్న
[ట్లున్నాఁడు
పిండఖర్జూరీ=ముద్దఖర్జూరము-
ఖర్జూరపుపండు
పిండయతి=ముద్ద చేయుచున్నాఁడు
పిండీకరోతి= ,, ,,
పిండీకృత్వా=ముద్ద చేసి
పిల్లాకః=పక్షిపిల్ల
పీయూషం=అమృతము
పుత్తళీ=గచ్చుబొమ్మ
పునన్=పవిత్రము చేయుచు
పునాతి=పవిత్రము చేయుచున్నాఁడు
పుమాన్=పురుషుఁడు
పురహరవాః=పురహరవక్ష్యకప్రవర్తి
ప్లుట్=కాల్చువాఁడు
పూగః=పురము
పూతికా=పునుగుపిల్లి
పూర్వకః=తూర్పువాఁడు
పూలకః=మోపు-మూట
పెళపెళాయతే=పెళపెళలాడుచున్న
పోణికా=తెడ్డు
పోస్త్రిలకః=సమ్మెట
ఫేనాయతే=నురుగులుగ్రక్కుచున్నది
పేశలకః=నున్నితమయిన
ఫేనిలకః=కుంకుడుచెట్టు

బ

బర్బరకః=తుమ్మచెట్టు
బర్బూరకః=తుమ్మచెట్టు
బలీయాన్=బలవంతుఁడు
బంహీయాన్=గొప్పవాఁడు
బ్రహ్మా=బ్రహ్మదేవుఁడు
బ్రహ్మచారీ=బ్రహ్మచారి
బాష్పాయతే=కన్నీరు వేయుచున్నది

భ

భగవాన్=భగవంతుఁడు
భర్జతే=వేఁగించుచున్నాఁడు
భవాన్=నీవు
భవాదృక్=నీవంటి, మీవంటి
భ్రాట్=ప్రకాశించువాఁడు
భిషక్=వైద్యుఁడు
భూయః=మరల, చాల
భూయాన్=చాల
భూః=కనుబొమ్మ
భృట్=వేఁగించువాఁడు
భోక్ష్యణః=బొక్కెన

మ

మంజూ=మనోహరము
మంటకః=పూరీ
మండం=మీఁగడ
మండలం=గుండ్రనిది, రాష్ట్రము, జిల్లా
మండూకః=కప్ప
మంథాః=కవ్వము
మజ్జా=చేవ-క్రొవ్వు
మజ్జికా=మజ్జిగ
మడ్డుః=తుడుము
మణికాచః=వెంపలిచెట్టు
మనః=మనస్సు
మనాక్=కొంచెము
మరిచం=మిరియము
మర్జికా=మజ్జిగ [టకు
మర్దనం=మర్దించుటకు, పొడిచేయుం
మర్మః=మర్మస్థానము
మశిః=సిరా
మశిమణిః=సిరాబుడ్డి
మసీ=మసి
మహత్త్వం=గొప్పతనము
మహానాగః=పొన్నచెట్టు
మహామారీ=ప్లేగు-బొబ్బలరోగము
మహిమా=మహిమ
మహిషః=దున్న
మహిషీ=గేదె-రాజభార్య
మహీయాన్=గొప్పవాఁడు
మ్రదీయాన్=మెత్తని
మాడిః, మాసీ=మీస
మాదృక్=నావంటి
మార్జయతి=తుడుచుచున్నాఁడు
మాలకః=దిబ్బ
మాలికా=మేడ
మాలాతృణం=కామంచిగడ్డి
మాహాత్మ్యం=గొప్పతనము
మింఠః=మిండఁడు
మితంపచః=లుబ్ధుఁడు
మిదచ్ఛకః=కంసాలిదిమ్మ
మిరంజీకః=మిరాసీ
మిశ్రయతి=కలుపుచున్నాఁడు
ముట్=దొంగ
ముద్రాపత్రం=స్టాంపు
ముమూర్షతి=చావసిద్ధముగానున్నాఁడు
ముష్టింపచః=లుబ్ధుఁడు
ముసుండః=ఇనుపకట్లల-టీకఱ్ఱ
మూలకం=ముల్లంగి
మృదిత్వా=మర్దించి
మృద్నన్=మర్దించుచు
మృద్నాతి=మర్దించుచున్నాఁడు

య

యతిః=సన్న్యాసి
యవనికా=తెర
యవీయాన్=చిన్నవాఁడు
యాదృక్=ఎటువంటి
యుగపత్=ఒక్కమాఱుగా
యూత్=చీ
యుష్మాదృక్=మీవంటి

ర

రజః=ధూళి-పరాగము
రాజధానీ=రాజధాని
రాజా=రాజు
రాట్=రాజు
రుట్=రోషము
రేతః=రేతస్సు
రోచిః=కాంతి
రోమంథాయతే=నెమరు వేయుచున్నది
రోమకం=చౌటిఉప్పు
రోహితః=కొండగొఱ్ఱె

ల

లక్ష్మీః=లక్ష్మి
లఘీయాన్=చులకనిది
లలాటం=నొసలు
లలాటికా=పాపటబొట్టు
లవణయతి=ఉప్పులో వేయుచున్నాఁడు
లిట్=రుచి చూచువాఁడు
లిశన్=అంటికొనుచు
లిశాతి=అంటికొనుచున్నది
లునన్=కోయుచు
లునాతి=కోయుచున్నాఁడు
లేఖాలయః=పోస్టాఫీసు

వ

వంకతే=వంకపెట్టుచున్నాఁడు
వంకః=వంక, బొంకు
వంగతి=వంగుచున్నాఁడు
వంధ్యా=గొడ్రాలు
వపకః=కూటు
వది=కృష్ణపక్షము
వధతి=వధించుచున్న
వపుః=శరీరము
వయః=వయస్సు
వర్చః=వర్చస్సు
వర్షీయాన్=ఏండ్లుగడచినవాఁడు
వలతే=వలచుచున్నాఁడు
వల్కయతి=పలుకుచున్నాఁడు
వాః=నీరు
వాక్=వాక్కు
వాదీ=వాది
వానప్రస్థః=వానప్రస్థుఁడు
వాపయతి=అర వేయుచున్నాఁడు
వాలః=తోఁక
వాలపాశ్యా=తిరుగుడుపువ్వు
వాస్యా=బాడితె
వ్యామః=బార
విజిలః=జిడ్డుగలది
విట్=మనుష్యుఁడు
వితుణ్ణః=చెంచలి
విద్వాన్=పండితుఁడు
విధవా=విధవది-ముండ
విధురః=పెండ్లము లేనివాఁడు
విపద్=ఆపత్తు
విపన్నః=ఆపదలో నున్నవాఁడు
విపాశయతి=ఉచ్చు వదల్చుచున్నాఁడు
విశదీకరోతి=స్పష్టపరచుచున్నాఁడు
విశ్వః=సమస్తము

విస్మితః=[illegible]
విస్మాపితః=[illegible]
విస్మయమ్=ఆశ్చర్యము [illegible]
విస్మాపయతే=ఆశ్చర్యపెట్టుచున్నాడు
విస్మాపన్య=ఆశ్చర్యపెట్టి
విస్మిత్య=ఆశ్చర్యపడి
[illegible]
వీథ్=త్రోవ
[illegible]
[illegible]
వృద్ధిః=వృద్ధి-వర్ధ్ధి
[illegible]
వేధాః=బ్రహ్మ
వేష్టతి=[illegible]చున్నాడు
వైదగ్ధ్యం=[illegible]
వైణవికః=వేణువు వాయించువాడు
వైణికః=వీణ వాయించువాడు
వైశసకరం=[illegible]
[illegible]
[illegible]=భయపెట్టుచున్నాడు

శ

[illegible]
[illegible]
శబ్దాపయతి=పల్కరించుచున్నాడు
శబ్దాయతే=మ్రోగుచున్నది
శర్కరా=చక్కెర, గులకరాయి
[illegible]=అలయుచున్నాడు
శ్వా=కుక్క
[illegible]
శిరః=తల
[illegible]
[illegible]
[illegible]
[illegible]=మిగులుచున్నది
[illegible]
[illegible]
[illegible]
శేషయతి=మిగల్చుచున్నాడు
శ్రేయః=మేలు
[illegible]

ష

[illegible]

స

సక్థి=తొడ
సదః=సదస్సు
[illegible]
సంపత్=సంపద
సంపన్నః=సంపద కలవాడు
సమశీతోష్ణః=అంతచల్లన వేడిమిన కాని
సమ్రాట్=సార్వభౌముడు
సరః=సరస్సు
సవయాః=స్నేహితుడు
సంవస్త్రయతి=బట్ట కప్పుచున్నాడు
సంవస్త్ర్య=బట్ట కప్పి
స్థవీయాన్=గొప్పది
[illegible]=[illegible]చున్నాడు

స్వకీయము = [illegible]
స్వస్తికారః = బ్రహ్మత్రి
స్వోదయం = స్వోదయముగా
సాచి = అడ్డముగా
సాంప్రతం = ఇప్పుడు - మంచిది
సాస్నా = గంగడోలు
స్థానే = మంచిది - యుక్తము
స్మిత్వా = చిఱునవ్వునవ్వి
స్త్రీ = ఆడది
సుత్రిగాం = సుత్రి
సుధీః = మంచి బుద్ధిగలవాఁడు
సునోళిః = పిండము మున్నెఁడు
సుష్ఠు = బాగుగా, భేష్ !
సేనాపతిః = సేనానాయకుఁడు
స్థిరాణి = స్థిరమయిన
స్ఫారాణి = విస్తృతమయిన
సాదినః = వచ్చినవాఁడు

హ

హనుమాన్ = హనుమంతుఁడు
హరితం = పచ్చది
హ్రదః = మడుగు
హారః = హారము
హంసః = [illegible]
హేమఘంటీ = బంగారు గంటి



ప్రత్యేకానుబంధము

ఇందలి అకారాంతశబ్దములు వృక్షవాచకము లగుచేని పుంలింగము లనియును, ఫలపుష్పవాచకము లగుచేని నపుంసకలింగములనియును, మఱి దీర్ఘాంతము లన్నియును స్త్రీలింగములనియుఁ బ్రాయికముగ గ్రహింపఁదగియున్నను వ్యవహారసౌకర్యమునకై ఆ ఛాయాపభ్రంశములయందు వృక్షపుష్పఫలాదిశబ్దములఁ జేర్చి వ్యవహరింపఁదగును. ఉదా:—

అగస్త్య వృక్షః (పుం) = అవిసెచెట్టు — అగస్త్య ఫలం = అవిసెపండు
,, పుష్పం (న) = అవిసెపువ్వు — ,, బీజం = అవిసెగింజ
,, శలాటుః (పుం) = అవిసెకాయ — ,, పల్లవః = అవిసెచిగురు

తీఁగె (లతా)సంస్కృతమున నెల్లప్పుడు తీఁగెలగు స్త్రీలింగశబ్దము 'లతా' శబ్దమును చేర్చి వ్యవహరింపఁదగును.

ఉదా:-అలాబులతా (స్త్రీ)=సొరతీఁగ; కారవేల్లలతా (స్త్రీ)=కాకరతీఁగ;
కోశాతకీలతా (స్త్రీ)=బీరతీఁగ; జాతీలతా (స్త్రీ)=జాజితీఁగ.

అంకోలకః=ఊడుగుచెట్టు
అగస్త్యః=అగిసె-అవిసె
అమ్లాత=ఉబ్బి
అపామార్గః=ఉత్తరేణు
అరుణ=గజనిమ్మ
అలక్త=మణుగుత్రిపుత
అలాబు=సొర
అశ్వత్థః=రావి
అశోకః=అశోకచెట్టు
ఆరగ్వధ=ఇరుకొండ
ఆర్ద్రిక=అల్లము
ఉదుంబరః=మేడి
ఉత్పలం-ఉత్పాదకీ=నుంపలిచ్చలి
ఉర్వారుక=దోస
ఏడగజ=తగిరిసె
కదళీ=అరటి
కపిత్థః=వెలగ
కర్కారుకీ=మాలుదోస
కలంబీ=తీఁగెబచ్చలి
కళింగక=పుచ్చ
కర్ణికారః=కొండగోఁగు-తెల్ల
కాకమాచీ=కామంచి
కామాక్షీ=కామంచి
కారవేల్లః=కాకరచెట్టు

కుందః=మొల్ల
కుమారీ=కలబంద
కుస్తుంబరీ=కొత్తిమిరి
కుస్తుంబరు=ధనియాలు
కూష్మాండః-కూశ్మాండః=గుమ్మడి
కోశాతకీ=బీర
కైడర్య=కరివేపు
ఖర్జూరః=ఖర్జూరపుచెట్టు
గంధఫలీ=సంపెఁగ
గరీ=గడుగ్గాయ
గాంగేరుక=బుడుసు
గోళీ=పొట్లి
ఘంటారవా=గిలకచెట్టు
ఘృతకోశాతకీ=నేతిబీర
చంపక=సంపఁగి
చించా=చింత
చింతాపత్రం=చింతాకు
చించాపల్లవం=చింతచిగురు
చూత=మామిడి
జంబీర=నిమ్మ
జంబు-జంబూ=నేరేడు
జాతీ=జాజి
జీవంతీ=మనుబాల
ఝుపసీ=చేతరాసి

[illegible]
[illegible]
[illegible]
[illegible]
ధాత్రీ=ఉసిరిక
పటుత్రి=చుక్కకూర
పాంథిగాళి=బొద్దు పావలి
నారంగ=నారింజ-నారదబ్బ
పర్వామంజరీ=వెంపలి
వరాహక=చిట్టిప
ప్లక్షకి=జువ్వి
పునర్నవా=గలిజేరు
పటోలీ=పొట్ల
పాఠా=బొద్ది
బదరీ=రేగు
బహుబీజ=జామ
బృహతీ=ములక
బింబం=దొండ
భవ్యా=లేంగలిపత్త్రి
భాస్వా=దొగ్గలి
భూలికూష్మాండ=బూడిదగుమ్మడి
మహాశింబీ=పెద్దచిక్కుడు
మాతులుంగ=మాదీఫలము
ముండీ=బోడసరము
మూషకకర్ణి=ఎలుకచెవి
మేథీ=మెంతి
మేఘనాద=చిల్లీ
యూథికా=అడవిమొల్ల

[illegible]
[illegible]
[illegible]
వజ్రివల్లీ=[illegible]
వటక=మర్రి
[illegible]
వాస్తుకం=చక్రవర్తికూర
వార్తాక=[illegible]
వ్యాఘ్రీ=వాకుడు
[illegible]
[illegible]
[illegible]
శమీ=జమ్మి
[illegible]
శాకట=టేకు
శారిబా=సుగంధిపాల
శాల్మలీ=బూరుగు
శిగ్రు=మునగ
శ్రీహస్తి=గురుగు
శుంఠీ=సొంటి
సుకుమారీ=విరజాజి
సాల=ఏపి-మద్ది-చెట్టు
హంజికా=గంటుభారంగి
క్షుర=గొబ్బి
క్షిపరికం=పొడపింది
క్షీరవల్లి=నేలగుమ్మడి
క్షుద్రఫలా=బుడమ
క్షురక=గొలిమిడి

మేము విక్రయించు గ్రంథములు



1.	బాలబోధిని (ప్రథమభాగము) ...	ప్రతి 1 కి	0- 8-0
2.	డిటో (ద్వితీయభాగము) ...	...	1- 0-0
3.	శ్రీరామాష్టకాదికము ...	...	0- 1-0
4.	క్రియాదర్శము (ప్రథమభాగము) ...	...	1- 8-0
5.	వాల్మీకి జీవితమ్ (సంస్కృతగద్యకావ్యమ్)	...	1- 4-0
6.	శ్రీలక్ష్మీనృసింహ కరావలంబనస్తోత్రము (ఆంధ్రీకృతము)		0- 3-0
7.	దశమీవేధనిర్ణయము ...	...	0- 4-0
8.	శ్రీరంగనాయక శతకము - సంస్కృతము	...	0- 3-0
9.	వీరమతి (ప్రథమభాగము) పద్యాత్మక మగునవల		1- 8-0
10.	కావ్యనిషణి (1 భాగము) ...	...	0-10-0
11.	(భవభూతికృత) ఉత్తరరామచరితమ్ - ప్ర. భాగ. (ప్రతిపదాంధ్రార్థతాత్పర్యసహితమ్)		1-12-0
12.	(కాళిదాసకృత) అభిజ్ఞాన శాకుంతలమ్ - ప్ర.భా. డిటో		1-12-0

ప్రకృతము విక్రయమునకు సిద్ధములేని గ్రంథములు

1. గోష్ఠీవనమాహాత్మ్యము
2. బందరు శతావధానము
3. ఆంధ్రసంస్కృతనిఘంటుః
4. శరదాత్రికా } సంస్కృతవ్యాకరణములు
5. వ్యాకృతిసంగ్రహః } సంస్కృతవ్యాకరణములు
6. అవధానయాత్ర
7. వచనరామాయణమ్ (సంస్కృతగద్యకావ్యమ్)
8. ఆఖ్యాతచంద్రికా (క్రియానిఘంటుః)

అవధాని శిరోమణి,

కాశీ కృష్ణాచార్యులు

అగ్రహారము — గుంటూరు.